




తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

రాజమహేంద్రవరం fb.com/vaartha

Published from Rajahmundry, Vijayawada, Hyderabad, Visakhapatnam, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

14-9-2024 శనివారం సంపుటి: 30 సంచిక: 227 పేజీలు: 12 వెల: 6.50



రాష్ట్రపతి, ప్రధాని జోక్యానికి వైద్యుల లేఖ 5లో

టిడిపిలో చేరిన జగ్గయ్యపేట మునిసిపల్ చైర్మన్ 6లో


## ఢిల్లీ లిక్కర్ కేసు

# కేజ్రీవాల్‌కు బెయిలు



### సిఎం ఆఫీసుకు వెళ్లొద్దు.. ఫైళ్లపై సంతకాలు చేయొద్దని షరతు విధించిన సుప్రీం కోర్టు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 13:** మద్యం పాలసీ కేసుకు సంబంధించి ఢిల్లీముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు భారీ ఊరట లభించింది. ఈ కుంభకోణానికి సంబంధించి సిబిఐ కేసులో సుప్రీంకోర్టు ఆయనకు బెయిల్ మంజూరుచేసింది. సుమారు ఆరునెలల తర్వాత కేజ్రీవాల్ ఇపుడు తీహార్‌జైలునుంచి బయటకు వచ్చారు. మద్యం విధానానికిసంబంధించి సిబిఐ కేసులో తన అరెస్టును సవాల్‌చేయడంతోపాటు బెయిల్‌కోసం అభ్యర్థిస్తూ కేజ్రీవాల్ రెండు వేర్వేరు పిటిషన్లు దాఖలుచేసారు. వీటిపై ఇటీవల విచారణ జరిపిన అత్యున్నత న్యాయస్థానం తీర్పును రిజర్వుచేసింది.

శుక్రవారం ఆయనకు షరతులతోకూడిన బెయిల్ మంజూరుచేస్తూ తీర్పు వెలువరించింది. రూ.10 లక్షల పూచీకత్తు, ఇద్దరు షూరిటీలతో ఈ బెయిల్‌మంజూరయింది. కేసుగురించి బహిరంగ వ్యాఖ్యలుచేయవద్దని, ముఖ్యమంత్రి కార్యాలయానికి వెళ్లవద్దని అధికారిక ఫైళ్లపై సంతకాలు చేయవద్దని స్పష్టంచేసింది. కేజ్రీవాల్ అరెస్టుకు సంబంధించి ధర్మాసనం కీలక వ్యాఖ్యలుచేసింది. సుదీర్ఘంగా నిర్బంధించడం అంటే వ్యక్తి హక్కులను హరించినట్లే. ఈ కేసులో అరెస్టు సరైనదే అయినప్పటికీ చేసిన సమయం మాత్రం సక్రమంగాలేదని, ఇడి కేసులో బెయిల్ వచ్చిన వెంటనే సిబిఐ అరెస్టు చేయడం సమం >>2

# నష్టం అంచనా 17కు పూర్తి



### వరద ముంపు ప్రాంతాల పరిస్థితి అతిజాగ్రత్తగా పరిశీలన

### ప్రతిబాధితునికి ప్రభుత్వసాయం అందుతుంది

### నీట మునిగిన రెండు లక్షలు పైగా ఇళ్లు

### కేంద్రానికి అందిన ప్రాథమిక నివేదిక: సిఎం చంద్రబాబు

**విజయవాడ సెప్టెంబరు 13 ప్రభాతవార్త ప్రతినిధి:** భారీ వర్షాలు వరదల కారణంగా తీవ్రంగా నష్టపోయిన ప్రజలను ఆదుకునేందుకు ప్రభుత్వం సిద్దం అవుతోంది. ఇప్పటికే మొదలైన నష్టం వివరాల సేకరణ ప్రక్రియపై సీఎం చంద్రబాబు రివ్యూ చేశారు. సచివాలయంలో మంత్రులు , అధికారులతో సమీక్ష చేసిన ముఖ్యమంత్రి ప్రతి బాధితుడికి ప్రభుత్వం సాయం అందేలా చూడాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఎన్యుమరేషన్ పక్కాగా జరగాలని నష్టపోయిన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సాయం చేరాలని అన్నారు. సహాయ చర్యలపై ప్రజలు సంతృప్తితో ఉన్నారని పరిహారం విషయంలో శాస్త్రీయంగా ఆలోచన చేసి జాబితా రూపొందించాలని సీఎం అన్నారు. నష్టం అంచనాలు పూర్తి చేస్తే 17వ తేదీ బాధితులకు సాయం అందిద్దామని సీఎం పేర్కొన్నారు. ఎన్యుమరేషన్ జరుపుతున్న విధానాన్ని, వివరాలను ముఖ్యమంత్రికి అధికారులు వివరించారు ఇల్లు పూర్తిగా మునిగి ఆస్తినష్టం జరిగిన వారితో పాటు మొదటి ఫ్లోర్‌లో ఉన్నవారికి సైతం సాయం ప్రకటించాలని ప్రభుత్వం యోచిస్తోంది. వరద కారణంగా ఇంట్లో వస్తువులు అన్ని పాడై పోయి మొదటి అంతస్తువారికి ఒక మొత్తం రెండో ఫ్లోర్ నుంచి ఆ పైన ఉన్నవాళ్లకి కొంత మొత్తం ఇవ్వాలని ప్రభుత్వం ఆలోచన చేస్తోంది. అలాగే దెబ్బతిన్న ద్విచక్రవాహనాలకు కూడా పరిహారం ఇచ్చే ఆలోచన చేస్తున్నారు. పూర్తిగా ఇల్లు దెబ్బతిన్న వారికి ప్రభుత్వ నిబంధనల ప్రకారం కొత్త ఇల్లు నిర్మించి ఇవ్వనున్నారు. ఎన్యుమరేషన్ ప్రక్రియ పూర్తి అయిన తరువాత ఆర్థిక సాయంపై ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకోనుంది. వరదల కారణంగా రూ.213456 ఇళ్లు నీటమునిగినట్లు ప్రభుత్వం అంచనా వేస్తోంది. ఇందులో వరకు 84505 ఇళ్లలో నష్టం అంచనా లెక్కలు పూర్తి అయ్యాయి. వేలాది ద్విచక్ర వాహనాలు కార్లు ఆటోలు డ్యామేజ్ అయ్యాయి. 214698 హెక్టార్లలో పంటలు దెబ్బతిన్నాయి. వీటికి కూడా పరిహారం అందిచనున్నారు. ఎన్యుమరేషన్ లో రీ వెరిఫికేషన్ జరిపి ప్రతి బాధితుడికి జరిగిన నష్టాన్ని సేకరిస్తున్నామని అధికారులు సీఎం చంద్రబాబుకు ఈ సమావేశంలో వివరించారు. ఏపీలో భారీ వర్షాలు,వరదల కారణంగా రూ. 6,882 కోట్ల నష్టం వాటిల్లినట్లు ప్రభుత్వం ప్రాథమిక నివేదికను సిద్దంచేసింది. ఈ మేరకు ప్రాథమిక నివేదికను రాష్ట్రప్రభుత్వం కేంద్రానికి పంపించినట్లు సీఎం చంద్రబాబు తెలిపారు. ఆర్ అండ్ బీకి రూ. 2,164.5కోట్లు,నీటివనరులశాఖకు రూ.1568.5 కోట్లు, పురపాలకశాఖకు రూ.1,160 కోట్లు, రెవిన్యూ శాఖకు రూ.750 కోట్లు,విద్యుత్ శాఖకు రూ.481 కోట్లు, వ్యవసాయ శాఖకు రూ.201 కోట్లు,పంచాయితీ రోడ్లకు రూ.167.5 కోట్లు, మత్స్య శాఖకు రూ. 157.86కోట్లు,గ్రామీణ నీటి సరఫరాకురూ.75.5కోట్లు, ఉద్యానశాఖకు 39.9 కోట్లు, పశుసంవర్ధక శాఖకు రూ.11.5 కోట్లు, అగ్నిమాపకశాఖకు రూ.2 కోట్లు నష్టం వాటిల్లిందన్నారు.ఈ అంశాలన్ని కేంద్ర బృందానికి వివరించామన్నారు. కచ్చితంగా కేంద్రం నుంచి మన అంచనాలకు అనుగుణంగా నిధులు వచ్చే విధంగా సమన్వయం చేసుకోవాలన్నారు.

**ధ్వంసమైన రోడ్ల మరమ్మతులపై దృష్టి పెట్టండి:** వర్షాలు వరదలతో ధ్వంసమైన రోడ్లమరమ్మతులపై దృష్టి సారించాలని ఆదేశించారు. >>2

## 18న కేబినెట్ భేటీ

**విజయవాడ,సెప్టెంబరు13,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ మంత్రి మండలి సమావేశం ఈ నెల 18వ తేదిన జరుగుతుంది.సీఎం చంద్రబాబు అధ్యక్షతన వెలగపూడి సచివాలయంలో ఉదయం 11గంటలకు మంత్రి మండలి సమావేశం జరుగుతుంది.మంత్రి మండలి సమావేశం దృష్ట్యా అన్ని ప్రభుత్వ రంగం శాఖల నుంచి ఆయా ప్రతిపాదనలను పంపించాలని ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్ ఆదేశించారు. వీటన్నింటిని ఈ నెల 15వ తేది లోపుగా పంపాలని ఆదేశించారు.

## మంత్రి కొల్లు రవీంద్రకు హైకోర్టులో ఊరట



**విజయవాడ, సెప్టెంబరు13,ప్రభాత వార్త ప్రతినిధి:** ఏపీ హైకోర్టులో అబ్కారీ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర భారీ ఊరట లభించింది. ఈయన పాస్‌పోర్టు ప్రక్రియను వెంటనే పరిష్కరించాలని ఆదేశించింది. ఇందుకు సంబంధించి రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం ఆదేశించింది.ఆ మేరకు >>2

## విజయవాడ రైల్వేస్టేషన్‌కు ఎన్ఎస్‌జీ-1 హోదా



**విజయవాడ సెప్టెంబరు 13 ప్రభాతవార్త ప్రతినిధి:** బెజవాడ రైల్వేస్టేషన్ కు మరో ఘనత దక్కింది. వార్షికాదాయం రూ.500 కోట్లు అధిగమించి ఎన్ఎస్‌జీ-1 హోదాను సొంతం చేసుకుంది. కీలకమైన అమరావతి రాజధాని పరిధిలోని ఈ >>2

## బంగాళాఖాతంలో మరో అల్పపీడనం

**విజయవాడ సెప్టెంబరు 13 ప్రభాతవార్త ప్రతినిధి:** రాబోయే 24 గంటల్లో బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశంఉందని వాతావరణశాఖ వెల్లడిం >>2

## ఘోర ప్రమాదం

### చిత్తూరుజిల్లా మొగలిఘాట్ రోడ్డులో దుర్ఘటన

### ఏడుగురి మృతి, మరో ఏడుగురి పరిస్థితి విషమం

### 33 మందికి తీవ్రగాయాలు




శుక్రవారం మొగలి ఘాట్‌లో ఆర్టీసీ బస్సును ఢీకొన్న ఇనుప కమ్మీల లోడ్ లారీ

# రెండు లారీలు, బస్సు ఢీ

**చిత్తూరు, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త:** చిత్తూరు జిల్లాలో శుక్రవారం మధ్యాహ్నం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. చిత్తూరు-బెంగళూరు జాతీయ రహదారిలో బంగారుపాళ్యం మండలం మొగలి ఘాట్ రోడ్డులో రెండు లారీలు, ఒక బస్సు ఢీకొనడంతో 7మంది దుర్మరణం చెందారు. మరో ఏడు మంది పరిస్థితి విషమంగా వుండటంతో వారిని చిత్తూరు, పలమనేరు ప్రభుత్వ ఆసుపత్రులకు తరలించి వైద్యసేవలు అందిస్తున్నారు. ఈ ఘటనలో మరో 33 మందికి గాయాలు అయ్యాయి. వీరిని సైతం చికిత్సనిమిత్తం చిత్తూరు, పలమనేరు ప్రభుత్వ ఆసుపత్రులకు తరలించి వైద్య సేవలు అందిస్తున్నారు. బెంగళూరు నుండి చిత్తూరు వైపుకు భారీ ఇనుప కమ్మీల లోడ్డుతో వస్తున్న లారీ అదుపు తప్పి తిరుపతి నుండి బెంగళూరు వైపుకు ప్రయాణీకులతో వెళ్తున్న ఆర్టీసీ బస్సును ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. భారీ ఇనుప కమ్మీల లోడ్డుతో లారీ ఆర్టీసీ బస్సును ఢీకొనడంతో ఆర్టీసీ బస్సు తన వెనుకవైపు గ్రానైట్ లోడ్డుతో శ్రీకాకుళం నుండి పలమనేరుకు వస్తున్న మరో లారీని ఢీకొంది. ఒకేసారి రెండు లారీలు, ఒక ఆర్టీసీ బస్సు మొగలి ఘాట్‌లో ఢీకొనడంతో అక్కడ ఒక్కసారిగా పరిస్థితి అదుపు తప్పింది. ఇనుప కమ్మీల లారీ లోడ్డు ఆర్టీసీ బస్సుపై దూసుకు వెళ్ళడంతో ఆర్టీసీ బస్సులో ప్రయాణీస్తున్న కొంతమంది ప్రయాణీకులు రోడ్డుపై పడ్డారు. రోడ్డుపై పడ్డ ప్రయాణీకులపై లారీలో వున్న ఇనుప కమ్మీలు ప్రయాణీకులపై పడటంతో ఇనుప కమ్మీల మధ్య కొంతమంది ప్రయాణీకులు చిక్కుకొని నలిగి మృతిచెందారు. ఈ ప్రమాదంలో మృతి చెందిన వారు ఆర్టీసీ బస్సులో ప్రయాణీస్తున్న ప్రయాణీకులే అత్యధికులని భావిస్తున్నారు. మొగలి ఘాట్‌లో ఘోర రోడ్డు ప్రమాదం జరిగిన వెంటనే కలెక్టర్ సుమిత్‌కుమార్, ఎస్పీ మణికంఠ చందోలు హుటాహుటిన సంఘటనా స్థలంచేరుకున్నారు.కలెక్టర్, ఎస్పీ >>2

### జత్వానీ కేసులో బయల్పడిన

# పోలీసు కుట్ర

### డిజిపి నుండి ప్రభుత్వానికి రిపోర్టు?



### జత్వానీపై ఇబ్రహీంపట్నం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదివ్వడానికి ముందే విమాన టికెట్ బుకింగ్

### అడ్డంగా దొరికిన ఐపిఎస్‌లు?

**విజయవాడ క్రైం,సెప్టెంబరు 13,ప్రభాతవార్త:** సినీ నటి కాదండరి జత్వానీ కేసులో ఆమెను అక్రమంగా అరెస్ట్ చేసిన ఘటనలో పోలీసుల కుట్ర బయటపడింది. దాంతో ఆ ముగ్గురు ఐపిఎస్‌లు అడ్డంగా దొరికారనే విమర్శలు వినవస్తున్నాయి. ఈ మేరకు డిజిపి ప్రభుత్వానికి రిపోర్టు పంపినట్లు సమాచారం.

**ఎఫ్ఐఆర్‌కు ముందే విమాన టిక్కెట్ల బుకింగ్?:** నటి కాదంబరి జత్వాని వ్యవహారంలో జత్వానీపై ఎఫ్ఐఆర్‌ను నమోదు చేయక ముందే ముంబయికి పోలీసులు విమాన టిక్కెట్లు బుక్ చేసుకొని అడ్డంగా దొరికారు. కేసులో ఫిర్యాది అయిన వైసిపి నేత కుక్కల విద్యాసాగర్ ఫిర్యాదు మేరకే ముంబయి నటి కాదంబరి జత్వానీని పోలీసులు అరెస్ట్ చేసిన విషయం విదితమే. అయితే కుక్కల విద్యాసాగర్ ఫిబ్రదరి 2న ఫిర్యాదు చేయగా, డిసిపి రమణమూర్తి,విశాల్‌గున్ని తదితరులతో కూడిన బృదం అదే రోజు 11.30కు ముంబయి బయలుదేరింది. అయితే ఇందులో ఆశ్చర్యపోయే విషయమేమిటంటే ఈ విమాన ప్రయాణ టిక్కెట్లు ఫిబ్రవరి 1న బుక్ చేసినట్లు తెలియవచ్చింది. అంటే పోలీసులు జత్వానీపై కేసు నమోదు చేయడానికి ముందు రోజే పోలీసులు ముంబయికి టిక్కెట్లు బుక్ ఎందుకు చేశారనేది మిలియన్ డాలర్ల ప్రశ్న.దీనిని బట్టి ఇందులో కుట్ర జరిగిందనే విషయం తేటతెల్లమవుతోంది.దీనికి సంబంధించిన నివేదికను డిజిపి ద్వారకా తిరుమలరావు ప్రభుత్వానికి పంపినట్లు సమాచారం. కాదంబరి జత్వానీ ముంబయికి చెందిన బడా పారిశ్రామికవేత్తపై లైంగికదాడి కేసు >>2

# మరో 2 'వందేభారత్'లు

### 16న ప్రారంభించనున్న ప్రధాని మోడీ



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు13:** తెలుగు ప్రజలకు ప్రధానమంత్రి నరేంద్రమోడీ వినాయక నవరాత్రులకు కానుకను అందించనున్నారు. ప్రజల రవాణా సౌకర్యాలను మెరుగుపరిచే ఉద్దేశంతో రైలు కనెక్టివిటీని మరింత పెంచేందుకు తీసుకొచ్చిన వందేభారత్ రైళ్ల పరంపరలో భాగంగా మరో రెండు రైళ్లను తెలుగు రాష్ట్రాలకు కేటాయిస్తూ నిర్ణయం తీసుకున్నారని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి వెల్లడించారు. ఇప్పటికే 4 వందే భారత్ రైళ్లు సికింద్రాబాద్ రైల్వేస్టేషనన నుంచి సేవలందిస్తుండగా... తాజాగా 5వ వందేభారత్ రైలును కూడా ప్రధానమంత్రి కేటాయించారు.ఈ రైలు సికింద్రాబాద్, >>2

# అమరావతిలో ప్రపంచ బ్యాంకు బృందం

**విజయవాడ సెప్టెంబరు 13 ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రపంచ బ్యాంకు సభ్యుల బృందం రాజధాని అమరావతిలో శుక్రవారం పర్యటించింది. తుళ్లూరులోని టిడ్కో గృహాలు, ఎమ్మెల్యే , ఎమ్మెల్సీ అఖిలభారత సర్వీసు ఉద్యోగులు, విభాగాధిపతులు, మంత్రుల నివాస సముదాయాల నిర్మాణాలు, హైకోర్టు సచివాలయం, సీడ్‌యాక్సెస్ రహదారిని పరిశీలించింది. మందడంలో నూతనంగా ప్రారంభించిన సీఆర్డీఏ కార్యాలయాన్ని బృంద సభ్యులు సందర్శించారు .రాజధానిలో భూ సమీకరణ విధానం సీఆర్డీఏ ద్వారా రైతులకు ఇచ్చే వార్షిక కౌలు, రాజధానిలో భూమి లేని పేదలకు ఇచ్చే పింఛన్లు,రైతుల రిటర్న్‌బుల్ ప్లాట్ల గురించి తెలుసుకున్నారు. మందడంలో డ్వాక్రా మహిళలతో మాట్లాడారు. రాజధాని నిర్మాణానికి వస్తున్న కార్మికుల ఇబ్బందులు, నిర్మాణాలపై అభిప్రాయాలను ప్రపంచ బ్యాంకు బృందం తెలుసుకుంది. ప్రస్తుత ప్రభుత్వ విధానాలు తమకు సంతృప్తినిస్తున్నాయని రాజధాని రైతులు, రైతు కూలీల సభ్యులకు తెలియజేశారు. ప్రపంచ >>2




శుక్రవారం అధికారులతో సమావేశమైన ప్రపంచబ్యాంకు బృందం

### ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే

# ఏలేరు వరద

### వరద బాధిత ప్రాంతాలలో పర్యటించిన మాజీ సిఎం జగన్



శుక్రవారం పిఠాపురం నియోజకవర్గంలో పర్యటిస్తున్న మాజీ సిఎం జగన్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త:** ఏలేరు వరద రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లే సంభవించిందని మాజీ సీఎం జగన్ మోహన్‌రెడ్డి ఆరోపించారు. శుక్రవారం పిఠాపురం నియోజకవర్గంలోని యు.కొత్తపల్లి మండలంలో ఏలేరు వరద ప్రభావ గ్రామాలైన పాత ఇసుకపల్లి, నాగులాపల్లి, రమణక్కపేటలో పర్యటించారు. తొలుత పిఠాపురంలో హెలిపేడ్ వద్ద దిగి రోడ్డు మార్గం ద్వారా ఆయా గ్రామాల్లో పర్యటించారు. ఈ పర్యటనలో అడుగడుగునా మాజీ సీఎం జగన్మోహన్‌రెడ్డికి పిఠాపురం నియోజకవర్గ ప్రజలు నీరాజనం పట్టారు. పర్యటనలో అడుగడుగునా వరద బాధితులను పరామర్శించి సమస్యలను అడిగి తెలుసుకు >>2

# టిటిడి పాలకమండలి ఇంకెప్పుడు?



### స్పెసిఫైడ్ అథారిటీతోనే బ్రహ్మోత్సవాల నిర్వహణ!

### చైర్మన్, సభ్యుల ఎంపికలో ఒత్తిడులే జాప్యానికి కారణం!

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** ప్రపంచప్రఖ్యాతి గాంచిన హిందూ ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం పాలన వ్యవహారాలు పర్యవేక్షణకు నియామకం కావాల్సిన ధర్మకర్తలమండలి జాప్యమవుతుండటంతో, ప్రస్తుతానికి ఐఎఎస్ అధికారుల పాలనతో స్పెసిఫైడ్ అథారిటీ కమిటీనే శరణ్యమనే వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. రాష్ట్ర రెవెన్యూదేవాదాయశాఖ ప్రిన్సిపల్ ప్రధాన కార్యదర్శి, టిటిడి ఇఒ,అదనపు ఇఒలతో ఈ స్పెసిఫైడ్ అథారిటీ ఏర్పాటుచేసి మరో ఇరవైరోజుల్లో జరగాల్సిన దేవదేవుని సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తారనే చర్చ టిటిడి వర్గాల్లో జోరుగా సాగుతోంది. రాష్ట్రంలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితుల్లో నూతన ధర్మకర్తలమండలి (టిటిడిబోర్డు)ఏర్పాటుకు మరింత సమయంపట్టే సూచనలున్నాయని, అందుకే దేవుని ఉత్సవాలను ఐఎఎస్ అధికారులతోనే జరిపించి ఆ తరువాత బోర్డు ఏర్పాటు కావచ్చనేది ప్రభుత్వ పెద్దల ఆలోచనగా ఉన్నట్లు తెలుస్తోంది. గతంలో 2014లోనూ విభజన ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశంపార్టీ అధికారం చేపట్టి ముఖ్యమంత్రిగా ఆ ఏడాది మేనెలలో చంద్రబాబు నాయుడు ప్రమాణస్వీకారం చేశారు. అప్పట్లో కూడా నాలుగునెలల వరకు టిటిడిబోర్డు ఏర్పాటు కాలేదు. 2014 ఆగస్టు 26న అప్పటి రెవెన్యూ దేవాదాయశాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి జగదీశ్ చంద్రశర్మ ఛైర్మన్‌గా, టిటిడి ఇఒ ఐవైఆర్ కృష్ణారావు కన్వీనర్‌గా 6వ స్పెసిఫైడ్ అథారిటీ ఏర్పాటైంది. తదనంతరం తిరుపతికి చెందిన చదలవాడ కృష్ణమూర్తిని ఛైర్మన్‌గా నియమించిన విషయం విదితమే. 2021 జూన్‌నెలలో అప్పటి టిటిడి ధర్మకర్తలమండలి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి పదవీకాలం ముగియడంతో తిరిగి అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి మళ్ళీ స్పెసిఫైడ్ అథారిటీని నియమించారు. ఆ ఏడాది టిటిడి ఇఒ డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి ఛైర్మన్‌గా, అదనపు ఇఒ ఏవి ధర్మారెడ్డిని కన్వీనర్‌గా నియమించి పాలన సాగించారు. మళ్ళీ రెండు నెలలకు తిరిగి వైవి సుబ్బారెడ్డిని ఛైర్మన్‌గా నియమించిన విషయం విదితమే. ఇప్పటికే 1999లో ఒక సారి, 2010లో, 2014లో, 2021లో ఇలా ఇప్పటికే ఏడు దఫాలు స్పెసిఫైడ్ అథారిటీ ఏర్పాటైంది. 2024 మేలో జరిగిన ఎన్నికల్లో రాష్ట్రంలో ఎన్‌డిఎ కూటమి తెలుగుదేశం ప్రభుత్వం తిరిగి అధికారం చేపట్టింది. ముఖ్యమంత్రిగా నారాచంద్రబాబునాయుడు మళ్ళీ ప్రమాణస్వీకారం చేసి నాలుగునెలలు కావస్తున్నా పూర్తిస్థాయిలో టిటిడి బోర్డు ఏర్పాటుపై జాప్యం జరుగుతూనే ఉంది. ఇదిగోఅదిగో బోర్డు అంటూ పలువురు ఆశావహులు ఎంతో ఉత్సాహం కనబరిచారు. టిటిడి ఛైర్మన్‌గా పలువురి పేర్లు పెద్దగా చర్చజరిగాయి. మాజీమంత్రి అశోక్‌గజపతిరాజు, ,ఉండి ఎమ్మెల్యే రఘురామకృష్ణమరాజు, విజయవాడ, విశాఖపట్నంకు చెందిన ప్రజాప్రతినిధులు పేర్లు, ఇంకో సినీ నిర్మాత, దర్శకుడు, ఓ టివి ఛానెల్ ఎండి పేరు పుకార్లు హోరెత్తాయి. ఇక సభ్యులుగా పలువురు పారిశ్రామికవేత్తలు, ప్రజాప్రతినిధులు, మాజీఎమ్మెల్యేలు పేర్లు కూడా వినిపించాయి. అయితే అలాంటిదేమీలేదని, టిటిడి బోర్డు ఛైర్మన్, సభ్యులపదవుల కోసం పెద్ద ఎత్తున ముఖ్యమంత్రి చంద్రబాబు, జనసేనాని >>2



శుక్రవారం సంఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ సుమిత్‌కుమార్, ఎస్పీ మణికంఠ చందోలు

# రెండు లారీలు, బస్సు ఢీ

>> సంఘటనా స్థలంలో సహాయక చర్యలను ప్రత్యక్షంగా పర్యవేక్షించారు. రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారిని చికిత్స నిమిత్తం చిత్తూరు, పలమనేరు, బంగారుపాళ్యం ప్రభుత్వ ఆసుపత్రులకు 108 వాహనాల ద్వారా తరలించారు. ఈ ప్రమాదంలో గాయపడిన వారిలో ఏడు మందికి పైగా పరిస్థితి విషమంగా వుండటంతో వారిని చిత్తూరు, పలమనేరు ప్రభుత్వ ఆసుపత్రుల్లో అత్యవసర విభాగాల్లో చేర్పించి చికిత్స అందిస్తున్నారు. అలాగే ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను కలెక్టర్ సుమిత్‌కుమార్, ఎస్పీ మణికంఠ చదోలు, జాయింట్ కలెక్టర్ విద్యాధరిలు పరామర్శించి వారికి మెరుగైన వైద్యసేవలు అందించాలని వైద్యాధికారులను ఆదేశించారు.

**మృతి చెందిన కుటుంబాలకు రూ.5 లక్షలు ఎక్స్‌గ్రేషియా:** మొగిలి ఘాట్‌లో శుక్రవారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఒకొక్కరి కుటుంబానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు 5 లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియా ప్రకటించినట్లు కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు.

**రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్‌రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి**
చిత్తూరు జిల్లా మొగలి ఘాట్‌లో శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంపై రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో గాయపడి ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యం చేసుకుంటున్న వారికి మెరుగైన వైద్య సేవలు అందించడానికి చర్యలు తీసుకోవాలని మంత్రి రాంప్రసాద్‌రెడ్డి వైద్యాధికారులను ఆదేశించారు. ఈ ఘటనలో మృతి చెందిన వారి కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని మంత్రి రాంప్రసాద్‌రెడ్డి తెలిపారు.

**క్షతగాత్రులను పరామర్శించిన ఎమ్మెల్యేలు:** రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన చిత్తూరు, పలమనేరు ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పలమనేరు ఎమ్మెల్యే అమరనాధరెడ్డి, పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీమోహన్‌లు పరామర్శించారు. మొగలి ఘాట్‌లో భారీ రోడ్డు ప్రమాదం జరిగిందని తెలిసిన వెంటనే ఎమ్మెల్యేలు అమరనాధరెడ్డి, డాక్టర్ మురళీమోహన్‌లు సంఘటనా స్థలం చేరుకుని పరిస్థితులను పరిశీలించారు. ప్రమాదం ఎలా జరిగిందని అడిగి తెలుసుకున్నారు. అక్కడి నుండి ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతున్న వారిని పలమనేరు ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్ళి పరామర్శించారు. గాయపడిన వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యాధికారులను ఎమ్మెల్యేలు కోరారు.

**చిత్తూరు ఎమ్మెల్యే దిగ్భ్రాంతి**
మొగలి ఘాట్‌లో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంపై చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌నాయుడు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబ సభ్యులకు ఆయన సంతాపం తెలిపారు. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన వివిధ ప్రభుత్వ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యాధికారులను ఆయన కోరారు.

# జత్వానీ కేసులో బయల్పడిన పోలీసు కుట్ర

>> పెట్టిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో సదరు పారిశ్రామిక వేత్త పేరు ఎక్కడా బయటకు రాకుండా జత్వానీపై ఒక తప్పుడు కేసును సృష్టించి దానిని ఆధారంగా ఆమెను అరెస్ట్ చేసి సదరు పారిశ్రామికవేత్తపై పెట్టిన కేసును ఉపసంహరించుకొనేలా చేయాలని 'ముఖ్య'నేత నుండి వచ్చిన ఆదేశాల మేరకు అప్పటి ఇంటలిజెన్స్ చీఫ్ సీతారామాంజనేయులు రంగంలోకి దిగి,విజయవాడ సిపి క్రాంతి రాణాటాటాతో చర్చించి,ఆ చర్చల మేరకే విజయవాడ కమీషనరేట్ పరిధిలోని ఒక పోలీస్ స్టేషన్‌లో కాదంబరి జత్వానీపై కేసు నమోదు చేసి,దాని ఆధారంగా ఆమెను అరెస్ట్ చేసి సదరు పారిశ్రామికవేత్తపై పెట్టిన కేసును ఉపసంహరించుకునేలా చేయాలనే కుట్రలో భాగంగా కథ నడిచిందనే విషయం తేటతెల్లమవుతోంది. దీనిలో భాగంగానే కుక్కల విద్యాసాగర్ ఫిబ్రవరి 2న జత్వానీపై తప్పుడు ఒప్పంద పత్రాన్ని సృష్టించి ఇతరులకు విక్రయించినట్లుగా తప్పుడు ఫిర్యాదును నమోదు చేసి తనను అరెస్ట్ చేశారని జత్వాని ఆరోపిస్తున్న ఆరోపణలకు బలం చేకూరుతోంది.జత్వానీ అరెస్ట్ వ్యవహారాన్ని పర్యవేక్షించేందుకు అప్పటి విజయవాడ సిపి క్రాంతి రాణాటాటా తనకు అనుకూలురైన అధికారులను వినియోగించారని, ముంబయి నుండి జత్వానీని,ఆమె తల్లిదండ్రులను విజయవాడకు తీసుకురావడం,రిమాండుకు పంపడాన్ని ఇద్దరు ఐపిఎస్ అధికారులు నేరుగా పర్యవేక్షించారనే వదంతులు వినవస్తున్నాయి. ఇందులో వైకాపాకు చెందిన ఒక న్యాయవాది కీలకంగా వ్యవహరించినట్లు సమాచారం. ఈ వ్యవహారంలో అధికంగా ఆరోపణలు ఇంటలిజెన్స్ ఛీఫ్ సీతారామాంజనేయులు పైనే వినవస్తున్నాయి. జత్వానీపై ఏం కేసు పెట్టాలి,ఎలా అరెస్ట్ చేయాలి మొత్తం కథ అంతటికీ స్క్రీన్‌ప్లే ఆయనే అనే గుసగుసలు వినవస్తున్నాయి. దీంతో ఆయనతో పాటు ఈ కేసులో ఇన్‌వాల్వ్ అయిన మరో ఇద్దరు ఐపిఎస్‌లు,ఇతర పోలీసు అధికారులందరిపైనా తీవ్రంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం బావిస్తోంది. దీంతో ఈ వ్యవహారంలో ముఖ్య కుట్రదారులైన కొంత మంది పోలీసు అధికారులు తమకు తిప్పలు తప్పవని బావించి అప్రూవర్‌లుగా మారి, ఈ కేసులో ప్రస్తుతం దర్యాప్తు అధికారిగా వ్యవహరిస్తున్న ఎసిపి స్రవంతిరాయ్ ముందు సదరు ఘటనకు సంబంధించి మొత్తం వ్యవహారాన్ని పూసగుచ్చినట్లు వివరించారని తెలియవచ్చింది. జత్వానిపై కేసు విషయంలో సెర్చ్ వారెంట్, ట్రాన్సిట్ వారెంట్,ముంబయిలో స్థానిక పోలీసులతోనే మధ్యవర్తుల పంచనామా,తదితర అంశాలన్నీ పక్కాగానే చేసారని సమాచారం. అయితే ఒప్పంద పత్రం లోని అంశాలు,దానిపై సాక్షాలు పెట్టిన వారు వైసిపికి అనుకూలురవడంతోను,వారు ప్రస్తుతం వాస్తవాలను వెల్లడించడంతో అసలు కుట్రకోణం బయల్పడినట్లు సమాచారం.జత్వానీ ఆరోపించినట్లుగా ఆమె నుండి స్వాధీనం చేసుకున్న ఎలక్ట్రానిక్ పరికరాలను ఆమెకు ఇవ్వలేదు సరికదా వాటి లోంచి కొన్ని ఆధారాలను పోలీసులు అప్పట్లోనే ధ్వంసం చేసారని తెలియడంతో వాటిని పోలీసులు తాజాగా ఫోరెన్సిగ్ ప్రయోగశాలకు పంపినట్లు సమాచారం.

**విద్యాసాగర్‌కు బిగుసుకుంటున్న ఉచ్చు?:** తప్పుడు కేసులో జత్వానీ,ఆమె తల్లిదండ్రులను వేధించడమే కాక,జత్వానీని జైలుపాలు చేసిన ఉదంతంలో ఐపిఎస్‌లు సీతారామాంజనేయులు, క్రాంతిరాణా టాటా,విశాల్‌గున్నిలే కీలక వ్యక్తులను జత్వానీ ఎసిపి స్రవంతిరాయ్ దృష్టికి తీసుకువచ్చారు. వైసిపి నేత కుక్కల విద్యాసాగర్ తనపై తప్పుడు కేసుపెట్టారని, అతనిపై కూడ చట్ట ప్రకారం కేసు పెట్టి చర్యలు తీసుకోవాలని ఆమె పోలీసు ఉన్నతాధికారులకు విన్నవించారు. ఈ నేపథ్యంలో ఆమె ఫిర్యాదు ఆధారంగా కుక్కల విద్యాసాగర్‌పై విజయవాడలో కేసు నమోదవనున్నట్లు సమాచారం.ఈ కేసులో విద్యా సాగర్‌కు ఉచ్చు బిగుసుకోనున్నట్లు తెలియవచ్చింది.



శుక్రవారం న్యూఢిల్లీలో సీతారాం ఏచూరి భౌతికకాయానికి నివాళిని అర్పిస్తున్న సిఎం చంద్రబాబు

# ఏచూరికి చంద్రబాబు నివాళులు

**విజయవాడ,సెప్టెంబరు13,ప్రభాతవార్తప్రతినిధి:** నిర్దిష్టత,నిబద్ధతతో తుది దాకా సైద్ధాంతికంగా ప్రజాసమస్యల పరిష్కారం కోసం శ్రమించిన కమ్యూనిస్టు యోధ సీతారామ్ ఏచూరి అని ఏపీ సీఎం చంద్రబాబు శ్లాఘించారు.తనతో సామాజిక,ప్రజా ఉద్యమాలకు సీతారాం ఏచూరి స్ఫూర్తి దాయకుడన్నారు. సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి పార్థివ దేహానికి ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నివాళులర్పించారు.ఏచూరి కుటుంబ సభ్యులను ఆయన ఓదార్చారు.ఏచూరి విద్యార్థి ఉద్యమ నాయకునిగా ,ఉత్తమ పార్లమెంటేరియన్‌గా, సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శిగా పేద ప్రజల పక్షాన చేసిన పోరాటం మరువలేనిదన్నారు.విజయవాడ విమానాశ్రయం నుంచి ప్రత్యేక విమానంలో ఢిల్లీ వెళ్ళి చంద్రబాబు అక్కడి నుంచి నేరుగా ఏచూరి నివాసానికి వెళ్ళి ఆయన భౌతికకాయానికి నివాళులర్పించారు. ఏచూరి సేవలే అజరామరమని కొనియాడారు. కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు.ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు తదితరులు ఏచూరికి నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

# కేజ్రివాల్‌కు బెయిలు

>> జసం కాదని కోర్టు వ్యాఖ్యానించింది. ప్రతి వ్యక్తికి బెయిల్ అనేది నిబంధన జైలుమినహాయింపుగా ఉండాలనిమరోసారి వెల్లడించింది. సిబిఐ పంజరంలోచిలుక కాదని నిరూపించుకోవాలని వ్యాఖ్యలుచేసింది. మద్యం పాలసీకి సంబంధించిన మనీలాండరింగ్‌కేసులో ఈ ఏడాది మార్చి 21న ఇడి అధికారులు కేజ్రివాల్‌ను అరెస్టుచేసిన సంగతి తెలిసిందే. అనంతరం లోక్‌సభ ఎన్నికల ప్రచారం నిమిత్తం సుప్రీంకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరుచేయగా జైలునుంచి విడుదలయ్యారు. ఆ గడువు ముగియడంతో జూన్‌రెండవ తేదీ మళ్లీ లొంగిపోయారు. కాగా ఈకేసులో జూన్ 20న రౌస్‌అవెన్యూకోర్టు ఢిల్లీ సిఎంకు సాధారణ బెయిల్ మంజూరుచేసింది. కానీ దీనిపై ఇడి అభ్యంతరం వ్యక్తంచేయడంతో మరుసటిరోజే ఢిల్లీ హైకోర్టు బెయిల్ ఉత్తర్వులను తాత్కాలికంగా నిలిపివేసింది. అనంతరం జూన్ 25న బెయిల్‌పై స్టే విధిస్తూ ఉన్నత న్యాయస్థానం ఆదేశాలిచ్చింది. దీనిపై ఆయన సుప్రీంకోర్టును ఆశ్రయించడంతో జులైలో ఆయనకు మధ్యంతర బెయిల్ ఇచ్చింది. అయితే ఈడీకేసులో రౌస్ అవెన్యూకోర్టునుంచి బెయిల్ వచ్చిన వెంటనే సిబిఐ ఆయనను అరెస్టుచేసింది. దీనితో ఈడీ కేసులో ఊరట లభించిప్పటికీ ఆయన సిబిఐ జ్యుడిషియల్‌కస్టడీలోభాగంగా తీహార్‌జైలులో ఉండాల్సి వచ్చింది.

**నాకు నైతికస్థైర్యం 100 రెట్లుపెరిగింది: కేజ్రీవాల్**
తీహార్‌జైలునుంచి విడుదలయినవెంటనే ఢిల్లీ సీఎం కేజ్రివాల్ మాట్లాడుతూ తనలో నైతికస్థైర్యం వందరెట్లు పెరిగిందని అన్నారు. భగవంతుడు చూపిన మార్గంలోనే నడుస్తూ దేశసేవచేస్తూనే ఉంటానని, దేశాన్ని విభజించేందుకుప్రయత్నించే శక్తులపై పోరాటం కొనసాగిస్తానని తెలిపారు.

# హైకోర్టులో ఊరట

>> మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. క్రిమినల్ కేసులు పెం డింగ్‌లో ఉన్నాయన్న కారణంగా తన పాస్ పోర్టు పునరుద్దరించకపోవడం సరికాదని కొల్లు రవీంద్ర హైకోర్టును ఆశ్రయించారు. ఈ నెల 24 నుంచి 26 వరకు అమెరికాలో జరుగనున్న మైన్ ఎక్స్‌పో కార్యక్రమంలో తాను పాల్గొన వలసి ఉందని మంత్రి తరపున న్యాయవాది ఎంవీ రమణకుమారి హైకోర్టు దృష్టికి తీసుకుని వెళ్ళారు.క్రిమినల్ కేసులు పెండింగ్‌లో ఉన్నాయనే కారణంతో పాస్‌పోర్టును తిరస్కరించొద్దని సుప్రీం, హైకోర్టులు పలు సందర్భాల్లో తీర్పులు ఇచ్చాయని ఆయన రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం దృష్టిలో ఉంచారు.

# విజయవాడ రైల్వేస్టేషన్‌కు ఎన్ఎస్‌జీ-1 హోదా

>> రైల్వేస్టేషన్‌లో దేశంలోని టాప్ 28 స్టేషన్లలో ఎలైట్ గ్రూప్‌లో చేరింది. దక్షిణ మధ్య రైల్వే పరిధిలో సికింద్రాబాద్ తరువాత ఈ హోదా సాధించిన రెండో స్టేషన్‌గా నిలిచింది. 2017-18 లో ప్రవేశపెట్టిన కొత్త విధానం ద్వారా రూ.500 కోట్ల కంటే ఎక్కువ వార్షికాదాయం లేదా 2 కోట్ల మంది ప్రయాణికులు రాకపోకలు సాగిస్తున్న స్టేషన్‌కు ఎన్ఎస్‌జీ -1 హోదా ఇవ్వడం తప్పనిసరి. అప్పట్లో ఎన్ఎస్‌జీ -1 హోదా కొద్దిలో చేజారింది. ఐదేళ్ల తరువాత తాజా సమీక్షలో విజయవాడ రైల్వేస్టేషన్ రూ.528 కోట్ల ఆదాయం నమోదు చేసింది.

# బంగాళాఖాతంలో మరో అల్పపీడనం

>>చింది. అది క్రమంగా రెండు రోజుల్లో వాయు గుండంగా బలపడుతుందని తెలిపింది. దీని ప్రభావంతో పశ్చిమబెంగాల్ ఒడిశా, చత్తీస్‌గడ్, బిహార్ రాష్ట్రాల్లో విస్తారంగా వర్షాలు కురుస్తాయని ఆంధ్రప్రదేశ్ దీని ప్రభావం స్వల్పంగానే ఉంటుందని నిపుణులు అంచనా వేస్తున్నారు.

మరోవైపు రాబోయే మూడు రోజుల్లో రాష్ట్రంలో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిసూ అవకాశముందని అమరావతి వాతావరణ శాఖ తెలిపింది.

ఈ నెల 20 నుంచి అక్టోబరు మొదటి వారం వరకు కోస్తా జిల్లాల్లో విస్తారంగా వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ నిపుణులు చెబుతున్నారు.

# మరో 2 'వందేభారత్'లు

>> నాగ్‌పూర్ మధ్య పరుగులు పెట్టనుంది. అదే సమయంలో విశాఖపట్నం,దుర్గ్(చత్తీస్‌గఢ్) మధ్య మరో వందేభారత్ రైలు సేవలందించనుంది. ఈ రెండు రైళ్లను ఈనెల 16న ప్రధాన మంత్రి అహ్మదాబాద్ నుంచి వర్చువల్‌గా ప్రారంభించనున్నారు. ఆ రోజు ప్రధానమంత్రి దేశ వ్యాప్తంగా 10 వందే భారత్ రైళ్లను ప్రారంభిస్తారు. సామాన్యులు వందే భారత్ రైళ్లపై మక్కువ చూపుతుం డటం, 2024-25 ఆర్థిక సంవత్సరంలో 100శాతం కంటే ఎక్కువ అక్యుపెన్సీ ఉండటం కారణంగా... కేంద్ర ప్రభుత్వం ఈ రైళ్లతో వీలైనన్ని ప్రాంతాలను అనుసంధానించేందుకు కృషి చేస్తోంది. ఆంధ్రప్రదేశ్ ప్రజల కోసం విశాఖపట్నం నుంచి చత్తీస్‌గడ్‌లోని దుర్గ్ ప్రాంతానికి వెళ్లనున్న వందే భారత్ ఎక్స్‌ప్రెస్, రాయ్‌పూర్, మహా సముంద్, ఖరియార్ రోడ్, కాంతబంజి, తిత్లాగఢ్, కేసింగా, రాయగడ,విజయనగరం మీదుగా విశాఖపట్నం చేరుకోనుంది.

# అమరావతిలో ప్రపంచ బ్యాంకు బృందం

>> బ్యాంకు బృంద సభ్యులు హర్షవర్ధన్ మ్యాథ్యూస్, వర్మ, ఎన్‌వీఎస్ రావు, సీఆర్డీఏ ఎడిషనల్ కమిషనర్ ప్రవీణ్ చంద్, మాజీ సెర్ప్ సీఈవో కృష్ణమోహన్ సీఆర్డీఏ సామాజిక అభివృద్ధి అధికారి బుర్రా శ్రీనివాసరావు ,వెలుగు ఏపీఎం చినవీరయ్య పాల్గొన్నారు.

# నష్టం అంచనా 17కు పూర్తి

>> ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శుక్ర వారం ఆర్ అండ్ బీ శాఖపై సమీక్ష నిర్వహించారు. మొత్తం ఎన్ని కిలో మీటర్ల మేర రోడ్లు దెబ్బతిన్నాయనే విషయంపై ఆరా తీశారు. అయితే రాష్ట్రవ్యాప్తంగా 4 వేల కిలో మీటర్లకు పైగా రోడ్లు దెబ్బ తిన్నాయన్న సీఎందృష్టికి తీసుకెళ్లారు అధికారులు. దీంతో ప్రాధాన్యాతల వారీగా దెబ్బతిన్న రోడ్లకు రిపేర్లు చేయాలన్న చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు. వరద బాధితుల సాయంలో భాగంగా బ్యాంకర్లు, ఇన్స్యూరెన్స్ ఏజెన్సీల ప్రతినిధులతో సీఎం చంద్రబాబు మాట్లాడారు.బాధితులకు అవసరమైన రుణ సాయం అందించాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా వరదలు మిగిల్చిన నష్టంపై దృష్టిసారిస్తూనే విజయవాడలో సహాయక చర్యలు. మరోవైపు జరిగిన నష్టాన్ని పూడ్చే పనిలో పడిపోయింది ప్రభుత్వం. వేలాది వాహనాలు దెబ్బతిన్న నేపథ్యంలో బీమా ఏజెన్సీలతో ప్రత్యేకంగా సమావేశాలు నిర్వహిస్తుంది.

# ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే ఏలేరు వరద

>> న్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏలేరు రిజ ర్వాయర్‌కి ఇచ్చే ఇన్‌ఫ్లోన్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బ్యాలెన్స్ చేయలేద న్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి మానవతా విలువలు ఉంటే ఒక ప్రత్యేక అధికారిని నియమించి ఉం డాలి కాదంటూ ప్రశ్నించారు. వర్షాలు వస్తాయని రాష్ట్ర ప్రభుత్వానికి సమాచారం ఉన్నా ఎందుకు పట్టించుకోలేదంటూ నిలదీశారు. విజయవాడలో వరదలలో వహించిన నిర్లక్ష్యమే ఏలేరు వరదలో కూడా కనిపించిందన్నారు. మనల్ని ఎన్నుకున్న ప్రజలకు ఏం చేశామని వారు ప్రశ్నించుకోవాలన్నారు.నియోజకవర్గ ఎమ్మెల్యే హాలిడేకు వచ్చినట్లు వచ్చి వెళితే వరద బాధితులు తమ గోడు ఎవరికి విన్నవించుకోవాలో తెలపాల న్నారు. పంటలు నష్టపోయిన రైతులకు పూర్తి స్థాయిలో నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట వైఎస్సార్‌సిపి పిఠాపురం నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ ఎంపి వంగా గీత, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# టిటిడి పాలకమండలి ఇంకెప్పుడు?

>>పవన్‌కల్యాణ్,బిజెపి నేత పురందేశ్వరిపై ఒత్తిళ్ళు అధిక మవ్వడంతో బోర్డు ఏర్పాటులో జాప్యం జరుగు తోందనే ప్రచారం మొదలైంది. ప్రభుత్వం ఏర్పా టైన నాలుగునెలల కాలంలో రాష్ట్ర అభివృద్ధి, పరిశ్రమలు తీసుకురావడం, ఆర్థికంగా పెట్టుబడు లుపై దృష్టి సారించారు. ఇదే సమయంలో విజయవాడలో తుఫాన్ ప్రభావంతో భారీ వరదలు ముంచెత్తాయి. జనాన్ని అతలాకుతలం చేసి ఏకంగా పదిరోజులు ముఖ్యమంత్రి విజయవాడలోనే ఉండిపోయారు. ఇవన్నీ కూడా ఇప్పుడు టిటిడి బోర్డు ఏర్పాటుకు అంత ప్రాధాన్యత చూపలేదనేది చర్చ. అక్టోబర్ 4వతేదీ నుండి తిరుమలేశుని బ్రహ్మోత్సవాలు జరగనున్న నేప థ్యంలో ఇప్పటికిప్పుడు టిటిడి బోర్డు నియామకం కంటే స్పెసిఫైడ్ అథారిటీ ఏర్పాటుచేసి నిర్వ హించాలని ప్రభుత్వ పెద్దలు ఆలోచనగా తెలుస్తోంది.

**కొత్త బోర్డు ఏర్పాటు మరింత జాప్యమే!:** తిరుమల తిరుపతిదేవస్థానం నూతన ధర్మకర్తలమండలి ఏర్పాటు మరింత ఆలస్యం కావచ్చనే సంకేతాలు లేకపోలేదు. గతంలోనూ చంద్రబాబు సర్కార్‌లో టిటిడి బోర్డు ఏర్పాటు నాలుగునెలల తరువాత చేశారు. ఇప్పుడూ అదే తంతుకొనసాగుతుందని ఎన్‌డిఎ కూటమి పార్టీల నేతలు చర్చించుకుంటున్నారు. రాష్ట్రంలో 2024లో కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తరువాత అంతేవేగంగా టిటిడి నూతన బోర్డు ఏర్పాటవుతుందని, తమకంటే తమకే ఛైర్మన్ పదవి అని పలువురు ఆశావహులు భావించారు. కానీ అలా ఆశించిన వారి అంచనాలు తలకిందులయ్యాయి. ఇప్పటికీ నామినేటెడ్ పదవుల పందేరంపై, పలు ఛైర్మన్లు, కార్పొరేషన్లు, అభివృద్ధి కమిటీలకు పదవులు పందేరంలో సమన్వయం లేకపోతోందని దీని వల్లే టిటిడి బోర్డు ఏర్పాటు కూడా ఆలస్య మవుతోందనేది పలువురు టిడిపి సీనియర్ నేతల అభిప్రాయం. కాగా మరోసారి టిటిడి పాలన వ్యహారాల పర్యవేక్షణకు 8వ స్పెసిఫైడ్ అథారిటీ కమిటీ ఏర్పాటు తప్పదని వినిపి స్తోంది. ఇప్పట్లో బోర్డు ఏర్పాటుకు సమయం లేనందునే స్పష్టం కానుంది. టిటిడి ఛైర్మన్ పదవికి ఒకమంచి అభ్యర్థిని ఎంపికతోబాటు సభ్యుల విషయంలో ఆంధ్రప్రదేశ్‌లోనే టిడిపికి చెందిన మాజీ ఎమ్మెల్యేలు, మాజీ ఎంపిలు తోబాటు ఇప్పటికే మంత్రి పదవులు దక్కని పలువురు నేతలు క్యూకట్టారు. ఇక తెలంగాణ, కర్నాటక, తమిళనాడు,మహారాష్ట్ర ప్రాంతాలకు చెందిన పారిశ్రామికవేత్తలు, రాజకీయనేతల కోటాలో ఎవరికీ పదవి ఇవ్వాలనే స్పష్టతలేదనేది సమాచారం. ఈ నేపధ్యంలో టిటిడి బోర్డులో పదవుల కోసం చంద్రబాబుపై ఒత్తిళ్ళు అధిక మవడంతోనే స్పెసిఫైడ్ అథారిటీ ఏర్పాటుతో మరో నెల,రెండునెలల వరకు కొంత తలనొప్పి ఉండదని భావిస్తున్నట్లు తెలుస్తోంది. అధికార యంత్రాంగం ద్వారా టిటిడి పాలన సవ్యంగానే సాగుతోందనే వాదన కూడా లేకపోలేదు. ఈ సమయంలో రాజకీయనేతల ప్రమేయం ఉంటే కొన్ని అభివృద్ధిపనులు సాగవనేదికూడా ఓ వైపు వాదనలు,

## THE GOVERNMENT OF BODOLAND
Results of 13/09/2024
M.R.P. ₹.2/-

**FUTURE SERIES Dr No:11**
1st Prize Rs.100000/- 050083
2nd Prize Rs.7000/- 70539
3rd Prize Rs.3500/-
06125 10685 16045 44771 50882
58107 59940 67309 86240 93548
4th Prize Rs.200/-
2148 3081 3624 4143 4629
6242 7771 8576 8582 8909
5th Prize Rs.100/-
0354 0504 0934 4083 4089
4987 7664 7876 8993 9037
6th Prize Rs.50/-
0082 1843 3838 5119 7034 8563
0118 1924 4037 5492 7112 8602
0160 2071 4173 5502 7142 8736
0202 2077 4298 5563 7175 8912
0240 2211 4338 5582 7178 8920
0335 2419 4345 5827 7231 8949
0367 2435 4366 5901 7330 8969
0394 2531 4394 5947 7344 9338
0461 2568 4405 6021 7430 9440
0586 2633 4472 6182 7847 9452
0632 2733 4645 6273 7943 9599
0695 3007 4749 6462 7970 9718
0947 3153 4765 6513 8059 9721
1091 3236 4808 6554 8213 9893
1387 3428 4856 6561 8311 9996
1593 3577 4939 6750 8312
1623 3635 5010 6779 8398

**SINGAM SERIES Dr No:11**
1st Prize Rs.100000/- 343294
2nd Prize Rs.7000/- 84878
3rd Prize Rs.3500/-
17289 21298 30745 32837 42490
47134 50037 52645 55825 75589
4th Prize Rs.200/-
0225 0671 1063 2314 3711
5942 6007 7078 7442 8822
5th Prize Rs.100/-
3250 3730 5116 5367 6506
7326 7545 7792 8252 9476
6th Prize Rs.50/-
0163 1885 3228 4940 7234 8851
0217 1895 3369 5111 7416 9000
0366 1951 3371 5362 7492 9041
0384 2129 3593 5366 7502 9048
0503 2133 3617 5583 7876 9095
0604 2177 3698 5592 7950 9150
0848 2366 3795 5789 8000 9259
0888 2408 3856 6070 8001 9311
0918 2472 3946 6080 8048 9348
1005 2654 4095 6084 8053 9400
1102 2736 4223 6367 8089 9572
1271 2749 4251 6428 8148 9750
1294 2838 4314 6445 8206 9826
1524 2955 4403 6588 8307 9893
1703 3100 4550 6706 8338 9991
1839 3155 4777 6910 8397
1846 3196 4903 6962 8722

**KUIL SERIES Dr No:11**
1st Prize Rs.100000/- 278002
2nd Prize Rs.7000/- 60077
3rd Prize Rs.3500/-
13988 16560 20483 62328 66603
76391 85354 87642 90854 92856
4th Prize Rs.200/-
1741 2110 2540 3103 3365
3571 3989 5012 6826 9466
5th Prize Rs.100/-
0175 1234 1255 2249 2313
4350 4832 7230 8774 9856
6th Prize Rs.50/-
0055 2024 3387 5221 6750 8494
0212 2216 3752 5365 6812 8628
0242 2233 3998 5392 6961 8682
0263 2314 4097 5518 7026 9133
0317 2404 4147 5581 7034 9155
0514 2426 4304 5878 7110 9294
0714 2476 4325 6047 7275 9422
0905 2477 4326 6138 7296 9549
0984 2541 4391 6158 7398 9586
1016 2560 4515 6169 7425 9688
1031 2649 4518 6258 7702 9708
1051 2894 4595 6322 7817 9923
1130 2936 4670 6375 7935 9928
1386 2960 4680 6501 8013 9949
1399 3028 4774 6547 8075 9998
1405 3196 5115 6565 8353
1705 3299 5204 6644 8447

**ROSA SERIES Dr No:11**
1st Prize Rs.100000/- 324548
2nd Prize Rs.7000/- 59410
3rd Prize Rs.3500/-
01065 02016 15675 28606 34740
36220 48078 53222 64563 71718
4th Prize Rs.200/-
0176 1449 4512 6557 6684
7393 7575 7665 8099 9357
5th Prize Rs.100/-
2250 3004 3763 4727 5074
6874 7398 8217 8873 9821
6th Prize Rs.50/-
0250 2700 3580 5084 6878 8666
0474 2739 3677 5175 6900 8719
0497 2892 3695 5251 6948 8755
0594 2919 3712 5450 7005 8772
1031 2984 4042 5481 7063 8815
1094 3136 4145 5517 7294 8818
1118 3179 4199 5634 7676 8879
1279 3281 4266 5987 7702 8967
1568 3290 4619 6076 7754 9021
1593 3291 4705 6447 7843 9241
1762 3302 4722 6513 7952 9246
1836 3323 4819 6567 8069 9290
1870 3368 4873 6571 8162 9332
1888 3442 4889 6784 8169 9732
2400 3451 4972 6811 8226 9738
2531 3516 4978 6816 8312
2633 3555 4991 6849 8659

**DEAR SERIES Dr No:11**
1st Prize Rs.100000/- 797413
2nd Prize Rs.7000/- 09114
3rd Prize Rs.3500/-
21977 26823 31673 34656 48920
54805 70362 76121 87375 96647
4th Prize Rs.200/-
1081 1148 4499 7073 7580
8625 9121 9311 9679 9871
5th Prize Rs.100/-
0821 2642 3182 3216 3815
4436 4988 8227 9028 9885
6th Prize Rs.50/-
0223 2596 4344 5453 7288 8829
0343 2747 4347 5461 7330 8838
0624 2760 4444 5583 7383 8914
0650 2883 4463 5942 7415 8950
0681 2891 4477 6037 7437 8978
0848 2979 4554 6083 7592 9015
1163 2986 4591 6127 7636 9093
1300 3081 4625 6211 7843 9158
1477 3414 4737 6308 7892 9213
1559 3454 4754 6327 8043 9228
1577 3543 4792 6368 8050 9239
1625 3544 4827 6455 8114 9691
1792 3745 4890 6735 8175 9761
2143 3835 5132 6884 8195 9840
2367 3927 5173 7110 8540 9957
2437 4126 5364 7135 8678
2474 4276 5375 7163 8824

**THANGAM SERIES Dr No:11**
1st Prize Rs.100000/- 472207
2nd Prize Rs.7000/- 06293
3rd Prize Rs.3500/-
10652 36859 42853 44540 55745
60474 64379 69636 84635 97281
4th Prize Rs.200/-
2121 2231 3596 4476 4597
4759 4804 5553 6396 6397
5th Prize Rs.100/-
0086 0458 0601 0717 3312
7772 8299 8456 9398 9867
6th Prize Rs.50/-
0034 1557 2649 4833 6608 8074
0156 1602 2656 4846 6617 8149
0252 1634 2874 4861 6747 8500
0351 1728 2884 4941 6756 8570
0378 2125 3114 5007 6801 8571
0411 2130 3287 5026 6893 8776
0476 2137 3458 5249 6952 8792
0553 2145 3623 5620 6965 8982
0570 2210 3815 5639 7000 9042
0691 2219 3874 5640 7010 9242
0727 2228 3960 5747 7331 9538
0771 2269 3987 5875 7514 9658
1139 2276 4018 6068 7601 9723
1145 2297 4156 6088 7747 9814
1192 2414 4427 6113 7765 9839
1271 2538 4520 6238 7843
1555 2621 4529 6394 7871

## THE GOVERNMENT OF BODOLAND
Results of 13/09/2024
M.R.P. ₹.2/-

**ABBLE SERIES Dr No:11**
1st Prize Rs.100000/- 689635
2nd Prize Rs.7000/- 24718
3rd Prize Rs.3500/-
03057 26305 31762 35066 49169
56550 60248 61045 61561 97163
4th Prize Rs.200/-
0732 1081 1196 2610 2923
2949 5138 9229 9586 9861
5th Prize Rs.100/-
1477 2766 2881 4197 6872
8290 8560 8803 9086 9769
6th Prize Rs.50/-
0184 1847 3372 5004 6312 8303
0237 1862 3379 5060 6356 8308
0318 1878 3440 5204 6459 8390
0437 1965 3562 5228 6532 8580
0748 2025 3677 5248 6635 8776
0765 2068 3710 5261 6968 9017
0815 2163 3730 5295 7115 9059
1023 2354 3795 5331 7251 9085
1040 2356 3873 5527 7297 9152
1105 2363 3944 5556 7307 9209
1120 2447 3957 5568 7313 9273
1281 2527 4035 5716 7345 9401
1376 2629 4159 5772 7548 9414
1425 2721 4658 5788 7568 9533
1576 2850 4879 5830 8034 9654
1759 3082 4941 5910 8151
1780 3102 4994 6044 8265

**NALLANERAM SERIES Dr No:11**
1st Prize Rs.100000/- 572177
2nd Prize Rs.7000/- 65246
3rd Prize Rs.3500/-
26802 27924 38926 55996 65608
73503 76903 78597 87352 98504
4th Prize Rs.200/-
0105 1369 2363 3392 4147
5348 5371 6099 6230 7921
5th Prize Rs.100/-
0301 0555 2675 2679 3067
3362 3716 6208 7762 7766
6th Prize Rs.50/-
0075 2051 3753 5571 7258 8820
0493 2093 3763 5603 7391 8860
0521 2156 3786 5620 7401 8922
0580 2203 3787 5770 7439 9141
0672 2293 4079 5855 7518 9225
0944 2712 4246 5906 7563 9307
1023 2807 4273 6041 7586 9324
1083 2898 4295 6207 7643 9437
1135 2915 4456 6299 7764 9618
1151 2974 4504 6398 7916 9634
1258 3038 4652 6711 7918 9638
1333 3348 4789 6818 8408 9703
1373 3353 4966 6876 8431 9948
1403 3395 5074 6891 8438 9959
1587 3416 5140 7036 8487 9967
1639 3537 5161 7186 8513
1673 3738 5521 7203 8815

**KUMARAN SERIES Dr No:11**
1st Prize Rs.100000/- 579853
2nd Prize Rs.7000/- 52920
3rd Prize Rs.3500/-
00981 13229 36555 40446 54162
56403 80258 85902 86093 98534
4th Prize Rs.200/-
1140 1998 3466 6163 6647
6870 7180 8267 9280 9754
5th Prize Rs.100/-
0230 4851 6510 6707 7425
7545 7593 7894 8021 9910
6th Prize Rs.50/-
0001 1118 3171 5211 6376 8429
0010 1273 3313 5250 6395 8496
0084 1318 3358 5267 6411 8576
0113 1339 3533 5300 6612 9011
0178 1371 3563 5428 6752 9057
0310 1561 3620 5584 6843 9176
0352 1621 3711 5731 6865 9320
0375 1883 3876 5778 6954 9415
0485 2161 4304 5859 7205 9434
0761 2311 4311 5867 7244 9446
0768 2642 4503 5909 7302 9473
0783 2707 4660 5911 7771 9514
0872 2722 4707 5916 7869 9755
0929 2728 4716 6078 7970 9791
0940 2783 5078 6219 8287 9946
1060 3051 5147 6256 8318
1101 3086 5164 6287 8409

**VISHNU SERIES Dr No:11**
1st Prize Rs.100000/- 246699
2nd Prize Rs.7000/- 11181
3rd Prize Rs.3500/-
07380 15402 35554 39302 39375
46093 53308 62462 74722 89185
4th Prize Rs.200/-
0223 1882 2925 3030 3716
4258 5312 6809 9456 9897
5th Prize Rs.100/-
0107 0823 3130 3590 3815
3969 5237 6797 7057 8410
6th Prize Rs.50/-
0269 2275 4365 5461 6815 8517
0640 2357 4555 5496 6843 8528
0674 2383 4580 5693 6935 8534
0761 2428 4582 5721 6999 8555
0780 2562 4610 5856 7124 8657
0797 2744 4638 5963 7699 8888
0959 2771 4649 5981 7758 8915
1000 2815 4676 6024 7789 9183
1369 3176 4719 6146 7931 9210
1402 3516 4739 6201 7935 9228
1569 3530 4752 6251 7980 9357
1699 3577 4762 6283 8172 9392
1741 3753 4895 6382 8245 9656
1840 3812 4982 6456 8247 9928
2198 3947 5020 6646 8266 9952
2202 3948 5023 6735 8346
2238 4359 5214 6779 8412

**SWARNALAXMI SERIES Dr No:11**
1st Prize Rs.100000/- 971703
2nd Prize Rs.7000/- 93841
3rd Prize Rs.3500/-
14250 14581 25559 36514 47698
58536 69233 69827 71175 82521
4th Prize Rs.200/-
0943 1200 2027 2083 2471
4461 5037 6334 8908 9978
5th Prize Rs.100/-
0438 2216 4587 5190 5199
5269 5361 5452 6687 7730
6th Prize Rs.50/-
0005 1108 2504 3915 5730 8783
0150 1195 2597 3928 6172 8875
0160 1206 2862 3943 6213 8894
0314 1418 2949 3965 6225 8989
0373 1456 3023 4037 6724 9030
0430 1607 3074 4039 7224 9152
0460 1623 3090 4277 7260 9264
0511 1672 3110 4374 7432 9288
0523 1685 3245 4384 7564 9304
0524 1912 3453 4846 7684 9386
0659 1959 3457 4949 7982 9496
0844 1976 3609 5099 7989 9747
0851 2001 3637 5169 8072 9873
0911 2158 3652 5314 8153 9880
0970 2210 3691 5461 8246 9964
1022 2319 3811 5489 8473
1053 2320 3843 5617 8586

**LION SERIES Dr No:11**
1st Prize Rs.100000/- 513189
2nd Prize Rs.7000/- 46872
3rd Prize Rs.3500/-
13816 24923 35654 46319 57373
68304 79276 81251 92213 92527
4th Prize Rs.200/-
4575 4577 4908 5242 5523
6575 7152 7199 7518 8251
5th Prize Rs.100/-
2873 4386 4490 4569 5183
5426 6880 8155 8446 9380
6th Prize Rs.50/-
0086 2682 4072 5969 7566 8760
0225 2771 4076 5970 7701 8819
0278 2932 4206 5979 7794 8891
1026 2953 4209 6045 7833 8976
1276 2968 4596 6184 7920 9001
1314 2981 4705 6323 7932 9206
1397 3085 4753 6360 7981 9312
1586 3088 4865 6387 7999 9364
1704 3355 5029 6452 8070 9368
1710 3448 5235 6625 8097 9597
1775 3621 5462 6743 8197 9706
1930 3794 5491 6841 8345 9759
2011 3818 5622 7114 8567 9783
2046 3835 5660 7240 8584 9872
2237 3929 5782 7269 8618 9942
2251 3941 5810 7432 8688
2532 3974 5850 7457 8744

## వారం - వర్జ్యం

తేది : 14-09-2024, శనివారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
భాద్రపదమాసం, దక్షిణాయనం,
వర్షఋతువు, శుక్లపక్షం,
ఏకాదశి రా. 8.41
ఉత్తరాషాఢ రా. 8.32
వర్జ్యం : తె. 5.14-6.46, రా. 12.14-1.44
దు.ఉ. 6.03-7.40
శుభసమయం : ఉ7.40-8.25,
సా. 4.40-5.20
రాహుకాలం - ఉ. 9.00-10.30

## వార్తాఫలం

**మేషం:** కొత్త మిత్రుల పరిచయాలు పెరుగుతాయి. దూరప్రయాణాలు లాభసాటిగా సాగుతాయి.

**వృషభం:** బంధువుల నుండి ఆసక్తికరమైన విషయాలు తెలుసుకుంటారు. సేవాకార్యక్రమాలలో పాల్గొంటారు.

**మిథునం:** ఆస్తివివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి. ఆరోగ్యంపట్ల జాగ్రత్త అవసరం.

**కర్కాటకం :** వృత్తి-వ్యాపారాలు అభివృద్ధిచెందుతాయి. నూతన వస్తు, వస్త్రాలుకొనుగోలు చేస్తారు.

**సింహం:** ఆర్థిక పరిస్థితి సంతృప్తికరంగా వుండును. రుణాలు తీరి ఊరటచెందుతారు.

**కన్య :** ఆరోగ్య సమస్యలు ఎదురై చికాకులు పెడతాయి. శ్రమకు తగిన ఫలితం అందుతుంది.

**తుల :** పాత మిత్రుల నుండి అరుదైన ఆహ్వానాలు అందుకుంటారు. స్థలాలు కొనుగోలుచేస్తారు.

**వృశ్చికం:** మాటల చాతుర్యంతో ఎదుటివారిని ఆకట్టుకుంటారు. బంధువులను కలుస్తారు.

**ధనుస్సు:** కుటుంబ సభ్యులను కలిసి ఆనందంగా గడుపుతారు. క్రయ విక్రయాలలో లాభాలు పొందుతారు.

**మకరం:** సంతానం నూతన విద్యలపై ఆసక్తి చూపుతారు. విందు, వినోదాలు, శుభకార్యాలలో పాల్గొంటారు.

**కుంభం:** కళా, రాజకీయ రంగాలలోని వారికి కొంత అనుకూలంగా వుండును. సంఘంలో ఆదరణ పొందుతారు.

**మీనం :**సంతానం నుండి ధనలాభం పొందుతారు. పనులు విజయవంతంగా పూర్తిచేస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## రాజుపాలెంలో సీఎం చంద్రబాబు ఆదేశాలతో
# సహాయక చర్యలు



**కిర్లంపూడి/గండేపల్లి సెప్టెంబర్ 13 (ప్రభాతవార్త):** కిర్లంపూడి మండలం రాజుపాలెంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరిశీలించిన ప్రాంతాన్ని ఇళ్ళను జిల్లా కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఆదేశాలతో పెద్దాపురం ఆర్డీవో, హౌసింగ్ జిల్లా పిడి తదితరులు గ్రామంలో పర్యటించి సహాయక చర్యలు ప్రారంభించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రాంతంలో పర్యటించడం జరిగిందని కలెక్టర్ ఆదేశాలతో ఈరోజు అధికారులు అందరం వరద ప్రాంతానికి దెబ్బతిన్న ఇళ్లను పరిశీలించి ఎంత మేరకు ఇల్లు డామేజ్ అయ్యాయో నివేదిక తయారు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలోజిల్లా హౌసింగ్ పిడి సత్యనారాయణ పెద్దాపురం ఆర్ డివో సీతారామరావు ఈఈ గుప్తా డి ఈ వి శ్రీనువాస్ తాశీలాదార్ చిరంజీవి సూపర్డెంట్ సతీష్ హౌసింగ్ ఏఈ భవాని రాజుపాలెం గ్రామ టిడిపి నాయకులు గంధం ఈశ్వరరావు మాజీ ఎమ్ పి టి సి గొడె దొరబాబు భూపాలపట్నం గ్రామ సర్పంచ్ వీరంరెడ్డి కాశీబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఏలేరు వరద ప్రభుత్వానిదే నిర్లక్ష్యం

### వరద బాధిత ప్రాంతాలను పర్యటించిన మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి





**యు.కొత్తపల్లి, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త :** ఏలేరు వరద రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే సంభవించిందని మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి ఆరోపించారు. శుక్రవారం పిఠాపురం నియోజకవర్గం లోని యు.కొత్తపల్లి మండలంలో ఏలేరు వరద ప్రభావ గ్రామాలైన పాత ఇసుకపల్లి, నాగులాపల్లి, రమణక్కపేటలో పర్యటించారు. తొలిత పిఠాపురంలో హెలీపేడ్ వద్ద దిగి రోడ్డు మార్గం ద్వారా ఆయా గ్రామాల్లో పర్యటించారు. ఈ పర్యటనలో అడుగడుగునా మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డికి పిఠాపురం నియోజకవర్గ ప్రజలు నీరాజనం పట్టారు. పర్యటనలో అడుగడుగునా వరద బాధితులను పరామర్శించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగామాట్లాడుతూ ఏలేరు రిజర్వాయర్ కి వచ్చే ఇన్ ఫ్లోన్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బ్యాలెన్స్ చేయలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి మానవతా విలువలు ఉంటే ఒక ప్రత్యేక అధికారిని నియమించి ఉండాలి కాదంటూ ప్రశ్నించారు. వర్షాలు వస్తాయని రాష్ట్ర ప్రభుత్వానికి సమాచారం ఉన్నా ఎందుకు పట్టించుకోలేదంటూ నిలదీశారు. విజయవాడలో వరదలలో వహించిన నిర్లక్ష్యమే ఏలేరు వరదలో కూడా కనిపించింది. మనల్ని ఎన్నుకున్న ప్రజలకు ఏం చేశామని వారు ప్రశ్నించుకోవాలి. నియోజకవర్గ ఎమ్మెల్యే హాలిడేకు వచ్చినట్లు వచ్చి వెళితే వరద బాధితులు తమ గోడు ఎవరికి విన్నవించుకోవాలో తెలపాలన్నారు. పంటల నష్టపోయిన రైతులకు పూర్తి స్థాయిలో నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట వైయస్సార్సీపి పిఠాపురం నియోజకవర్గ ఇన్చార్జ్, మాజీ ఎంపీ వంగా గీత, పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో ఉన్నారు.



# పారిశుధ్యం.. పరమ చెత్త

- సర్పవరంలో అటకెక్కిన నిర్వహణ
- వైరల్ ఫీవర్లతో బాధపడుతున్నా పట్టించుకోని వైనం
- పంచాయతీలో ఆధిపత్యం కోసం రాజకీయ పార్టీలు కుమ్ములాట
- ప్రజలకు అందుబాటులో లేని పంచాయతీ కార్యదర్శి



**కాకినాడ రూరల్,సెప్టెంబర్ 13:(ప్రభాతవార్త)** ఎక్కడ చూసినా చెత్త, మురికి నీరు రోడ్లపైనే, దీంతో దోమలు పెరిగి విష జ్వరాలు పెరిగిపోతున్న పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. కనీసం బ్లీచింగ్ కూడా కొట్టలేని దుస్తితిలో గ్రామ పంచాయితి నిర్వహణ ఉందని గ్రామ ప్రజల గగ్గోలు పెడుతున్నారు. విష జ్వరాలతో బాద పడుతున్న కనీసం పారిశుధ్యం నిర్వహణ మెరుగు పర్చటం లేదని వాపోతున్నారు. పదుల సంఖ్యలో డెంగీ, మలేరియా కేసులు ప్రబలుతున్నా కనీసం పంచాయితి అధికారులు పట్టించుకోవడం లేదన్న విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. కాకినాడ రూరల్ మండలం సర్పవరం గ్రామంలో ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా పారిశుధ్యం లేక దోమలు బారిన పడి డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ రోగాల బారిన పడి ప్రజలు హాస్పిటల్ పాలు అవుతున్నారు. అధికార పార్టీ నాయకులు కేవలం పంచాయతీలో ఆధిపత్యం కోసం, తమ హవా కొనసాగాలని వెంపర్లాడుతున్నారు. ప్రజలు సమస్యలను పంచాయతీ కార్యదర్శి గాలికి వదిలేసారు. శానిటరీ సిబ్బంది బ్లీచింగ్ పౌడర్ అడుగుగా పంచాయతీ కార్యదర్శి లేదని చెప్పడం చాలా దారుణం. జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ పంచాయతీలను ప్రక్షాళన చేయాలని ప్రత్యేక నిధులు కేటాయించడం జరిగింది. పంచాయతీ ఆదాయాలకు గండి కొట్టి తమ జేబులను నింపుకుంటున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. సానిటరీ మేస్త్రి రామరాజుకు పంచాయతీ కార్యదర్శి కి సమన్వయ లోపం గ్రామ ప్రజలకు శాపంగా మారింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామంలో శానిటేషన్ పై శ్రద్ధ చూపాలని ప్రజలు కోరుతున్నారు.





# ఫీల్డ్ అసిస్టెంట్ రెండు కోట్ల అవినీతి పై దర్యాప్తు జరిగే వరకు ఉద్యమిస్తాం... నేమాం గ్రామస్తులు



**కాకినాడ రూరల్, సెప్టెంబర్ 15(ప్రభాతవార్త):** గత ప్రభుత్వం అధికారం చేపట్టిన 2019 నుండి 2024 వరకు గ్రామంలో ఎన్నార్జిఎస్ పనుల్లో సుమారు రెండు కోట్ల రూపాయలు అవకతవకలకు పాల్పడిన ఫీల్డ్ అసిస్టెంట్ గుత్తుల గోపి పై పూర్తిస్థాయిలో దర్యాప్తు నిర్వహించి శాఖ పరమైన చర్యలు తీసుకుని అతని నుండి అవినీతికి పాల్పడ్డ సొమ్మును రికవరీ చేయాలని నేమాం గ్రామం గుత్తుల వారి పాలెం కు చెందిన గ్రామస్తులు ఉద్యమం చేస్తామని ఆందోళన నిర్వహించారు. ఈ మేరకు శుక్రవారం గ్రామంలో ఆందోళన చేపట్టారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2019 నుండి 2024 వరకు గ్రామంలో జరిగిన ఎన్ఆర్జిఎస్ పనుల్లో అనేక అవకతవకలు జరిగాయని అందులో ముఖ్యంగా మస్టర్ల విషయంలో పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడ్డారని గ్రామంలో పనుల్లో పాల్గొనకుండా ఇతర గ్రామాల్లో వలస వెళ్లిన వారికి, వివిధ పనులు చేసిన వారికి గ్రామంలో ఉపాధి హామీ పని చేసినట్లుగా పెద్ద ఎత్తున మస్టర్లు వేసి ఫీల్డ్ అసిస్టెంట్ అత్యంత అవినీతికి పాల్పడ్డాడని వీటన్నిటిని తాము ఆధారాలతో సహా జిల్లా ప్రాజెక్ట్ అధికారి వారికి ఫిర్యాదు చేశామని అయితే తూతూ మంత్ర విచారణ జరిపించారనీ ఆవేదన వ్యక్తం చేశారు.గ్రామానికి చెందిన సుమారు 84 మంది కి వంద రోజులు మస్టర్లు వేశారని వాస్తవానికి వీళ్ళు ఎవరు ఉపాధి హామీ పనుల్లో పాల్గొనలేదని కొంతమంది హైదరాబాదు లాంటి ప్రాంతాలకు వలస వెళ్లిన వారు ఉండగా మరికొంతమంది కాకినాడ పరిసర ప్రాంతాల్లో వివిధ ఫ్యాక్టరీల్లో విధులు నిర్వహిస్తున్నారని వారందరికీ గ్రామంలో పనులు చేసినట్లుగా మస్టర్లు వేసి దాదాపు రెండు కోట్ల రూపాయలు మేరకు ఫీల్డ్ అసిస్టెంట్ గోపి, మెట్ల,అవినీతికి పాల్పడ్డారని వీరిపై దర్యాప్తు చేసి గ్రామస్తులకు న్యాయం చేయాలని జిల్లా అధికారులకు ఫిర్యాదు చేశామని,దీనిపై జిల్లా ప్రాజెక్టు అధికారి వారు ఒక విచారణ అధికారిని గ్రామానికి పంపారని అయితే సదరు అధికారి మేము ముద్దాయిగా పేర్కొంటున్న ఫీల్డ్ అసిస్టెంట్ గోపి కు అనుకూలంగా మాట్లాడి విచారణ నిర్వహించారని తామంతా వివిధ ఆధారాలతో ఫిర్యాదు చేస్తే తమ ఫిర్యాదును తక్కువగా చేసి మాట్లాడడమే కాకుండా తూతూ మంత్రంగా విచారణ జరిపి వెళ్లిపోయారని అయితే దీనిపై తాము పోరాటం చేస్తామని జిల్లా కలెక్టర్ కు,అదేవిధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కి సైతం ఫిర్యాదు చేస్తామని తెలిపారు. గ్రామంలో అవినీతికి పాల్పడి సంపాదించిన డబ్బులతో ఫీల్డ్ అసిస్టెంట్ మూడు ఎకరాల భూమి కొనుగోలు చేశాడని దానిని సైతం తాము నిరూపిస్తామని అంతేకాకుండా వివిధ పనులు చేసే వారికి గ్రామంలో ఉపాధి హామీ పనుల్లో మస్తరులు వేసి నిజమైన కూలీలకు మస్తరులు వేయకుండా తామును ఇబ్బంది పెట్టాడని గత ప్రభుత్వంలో ఏదైనా ఫిర్యాదు చేద్దామంటే ప్రభుత్వం అవినీతి అధికారులకు అండగా ఉండేదని అయితే నేడు ప్రభుత్వం మారిందని అయినా గతకాలపు పాలనే నేటికీ కొనసాగుతుందని అధికారులు గతకాలకు పాలకులకు అణువుగా ఉన్నారని అయితే తాము ఖచ్చితమైన ఆధారాలతో ఫిర్యాదు చేశామని ఫిర్యాదు పై జిల్లా అధికారులు పారదర్శకతతో విచారణ చేయాలని తాము కోరుకుంటున్నామని కాకినాడ జిల్లాకు చెందిన అధికారి కాకుండా ఇతర జిల్లాల నుండి విచారణ అధికారిని నియమించాలని అంతేకాకుండా విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ శాఖ వారు మా ఫిర్యాదు పై దర్యాప్తు నిర్వహించి అవినీతికి పాల్పడ్డ వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని తాము కోరుకుంటున్నామని అధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని లేని పక్షంలో ఖచ్చితంగా పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని జిల్లా ప్రాజెక్టు అధికారి కార్యాలయం వద్ద ధర్నా అవసరమైతే నిరాహార దీక్ష సైతం చేస్తామని వారు తెలిపారు.

## సీతారాం ఏచూరి మృతి పట్ల కామన సంతాపం...



**కోనసీమ బ్యూరో, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త** సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి దివంగత సీతారామ్ ఏచూరి మృతి పట్ల ఏ ఐ సీసీ సభ్యులు కామన ప్రభాకరరావు సంతాపం వ్యక్తం చేశారు. సీతారామ్ పూర్వీకులు మండపేట మండలంలోని కేశవరం గ్రామానికి చెందిన వారని తెలిపారు. వారికి ఇప్పటికీ కేశవరం గ్రామంలో సొంత ఇల్లు, ఆస్తులు ఉన్నాయన్నారు. ఈ ప్రాంత వ్యక్తి దేశ స్థాయిలో ఒక జాతీయ పార్టీకి అనేక సంవత్సరాలు దేశ రాజకీయాలలో పాల్గొనడం ఈ ప్రాంత ప్రజలు గర్వించదగ్గ విషయమని కొనియాడారు. తాను అనేక సార్లు ఢిల్లీలో కలసిన సందర్భాల్లో ఈ ప్రాంత అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకోవాలని చర్చించేవారని అన్నారు. తాను ఎన్నోసార్లు మండపేటలో సత్కారం చేస్తాననీ కోరినప్పటికీ సున్నితంగా తిరస్కరించే వారని కామనతో ఆయనకున్న అనుబంధాన్ని గుర్తు చేశారు. కాకినాడ వచ్చినప్పుడు తన ఇంటికి వస్తానని చెప్పేవారన్నారు. ఆయన ఎల్లప్పుడూ అణగారిన వర్గాలకు మేలు చేయాలన్న ఆలోచనతో పాటు పడేవారని అన్నారు. ఆయన లేనిలోటు వామపక్ష పార్టీలకు, ఇండియా కూటమికి తీరనిదని కామన తీవ్ర ఆవేదన చెందారు. ఈ దేశానికి కూడా వారు లేని లోటు తీరనిదని పేర్కొన్నారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు.

## జిల్లా లో మెడికల్ పింఛన్లు పొందుతున్న 668 మందిలో
# 281 మంది మెడికల్ పింఛన్లు పొందడానికి అనర్హులు

**అర్హత లేనప్పటికీ అర్హత ఉన్నట్లు ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేసిన అధికారులపై విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకుంటాం:జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్‌కుమార్**



**కోనసీమ బ్యూరో, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త**

జిల్లాలో మెడికల్ పింఛన్లు పొందుతున్న వారిలో అనర్హులు అధికంగా ఉన్నట్లు క్షేత్రస్థాయి పరిశీలనలో తేలిందని జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. మంచానికి లేదా వీల్ చైర్కే పరిమితమైన వారు, వారి బాగోగులు చూసుకునే వ్యక్తులు జీవనం గడపడానికి రాష్ట్ర ప్రభుత్వం మెడికల్ పింఛన్ల కింద ప్రతి నెల 15 వేల రూపాయలు అందిస్తుందన్నారు. కొంతమంది వ్యక్తులు మెడికల్ బోర్డుల ద్వారా మంచానికే పరిమితమైనట్లు తప్పుడు దృవపత్రాలు పొంది అర్హత లేకపోయినా మెడికల్ పింఛన్లు పొందుతున్నట్లు ఫిర్యాదులు అందడంతో క్షేత్రస్థాయిలో పరిశీలించడానికి ఐదు వైద్యాధికారుల బృందాలను నియమించి గత నెల రోజుల నుంచి లబ్ధిదారుల ఇంటికి వెళ్లి వెరిఫికేషన్ చేశారన్నారు. ఒక్కో వైద్యాధికారుల బృందంలో ఒక ఆర్థోపెడిషియన్, మెడికల్ ఆఫీసర్, జనరల్ సర్జన్ ఉన్నారన్నారు. ఈ వైద్యాధికారుల బృందాలు జిల్లా లో మెడికల్ పింఛన్లు పొందుతున్న 668 మంది ఇంటికి వెళ్లి మెడికల్ పింఛన్లు పొందుతున్న వ్యక్తులు అర్హులా కాదా అని పరిశీలించి నివేదిక సమర్పించారన్నారు. మెడికల్ పింఛన్లు పొందుతున్న 668 మందిలో 374 మంది 15 వేల రూపాయల మెడికల్ పెన్షన్లు పొందడానికి అర్హులని తేలిందన్నారు. 255 మంది మెడికల్ పింఛన్లు పొందడానికి అనర్హులని కాని.. దివ్యాంగ పింఛన్లు 6 వేల రూపాయలు పొందడానికి అర్హులన్నారు. 26 మంది మాత్రం ఎటువంటి పెన్షన్లు పొందడానికి అర్హులు కాదని డాక్టర్ల బృందం నివేదించింది అన్నారు. వైకల్యం కలిగి దివ్యాంగ పింఛన్లు పొందడానికి అర్హులై ఉండి మెడికల్ పింఛన్లు పొందడానికి అర్హత లేని 255 మందికి దివ్యాంగ పెన్షన్ల కింద 6 వేల రూపాయలు పింఛన్లు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని సెర్ప్ కు నివేదించామన్నారు. ఎటువంటి పించను పొందడానికి అర్హత లేని 26 మందికి జిల్లాస్థాయిలోనే పింఛన్లు నిలిపివేయడానికి చర్యలు తీసుకుంటామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగ పింఛన్లను 3000 నుంచి 6000 రూపాయలకు .. మెడికల్ పింఛన్లను ఐదువేల నుంచి 15 వేల రూపాయలకు పెంచిందన్నారు. తప్పుడు ధ్రువీకరణ పత్రాలు సమర్పించి అధిక మొత్తంలో అర్హత లేకపోయినా పింఛన్లు పొందు తున్న కారణంగా జిల్లాలో ప్రతి నెల సుమారు గా 30 లక్షల రూపాయలు అదనంగా రాష్ట్ర ప్రభుత్వంపై భారం పడుతుందన్నారు.

అర్హత లేకపోయినా అర్హత ఉన్నట్లు సర్టిఫికెట్లు మంజూరు చేసిన రాజోలు, అమలాపురం, రాజమండ్రి కాకినాడ పరిధిలోని మెడికల్ బోర్డులలోని అధికారులపై విచారణ జరుపుతామన్నారు. డిఎంహెచ్ఓ, డి సి హెచ్ ఎస్, ఏరియా హాస్పిటల్ల సూపరిండెంట్ల తో కమిటీ ఏర్పాటు చేసి తప్పుడు ధృవీకరణ పత్రాలు మంజూరు చేసిన వైద్యాధికారులపై విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ తెలిపారు.

**SUMMONS FOR SETTLEMENT OF ISSUES**
**(Order V Rule 1,3,5 & 20 of CPC)**
**IN THE HONOURABLE COURT OF PRL. DISTRICT JUDGE AT SIDDIPET**
**O.S.NO.8/2024**

Between:
**R.A.S. Ravisankar & 71 others** ...Plaintiffs
And
**Vepa Lakshmi & 27 others** ...Defendants

To
**1. Yeleswarapu Venkata Satya Laxmi Bhavani,** W/O. Surya Shankaram, Aged about: 57 yrs, Occupation: Housewife, Resident of: 68-8-16/J, Ashok Nagar, Church Street, Kakinada 533003 **(Def.No.12)**
**2. PNS Alimelu Managa Tayaru,** W/O. P. Chandra Sekhar, Aged about: 60 yrs, Occupation: Housewife, Resident of: 1-8-2, Uma Devi Apartments, Sriram Nagar, Kakinada 533003 **(Def.No.16)**
**3. Vempati VS Brahmayya Sastry,** S/O. V.Krishna Brahmam, Aged about: 67 yrs, Occupation: Retired Servant, Resident of: 5-3-60, 2nd Floor, Erramilli Apartments, Main Road, Amalapuram 533201 **(Def.No.20)**

Whereas the Plaintiffs has instituted the above suit for partition of suit Schedule property which is coming up for hearing on 16/10/2024 at 10-30 A.M., and your appearance in this court either in person or through your counsel for answering all material questions relating to the above suit is essential on **16/10/2024 at 10-30 A.M.,** and you have to file your written statement in the suit within 30 days from the date of this publication, and in case of your failure to do so the above suit will be heard and determined in your absence.
This notice is published as per the orders of the Hon'ble court of Prl. District Judge, Siddipet dated 8/8/2024 in I.A.No.535/24 in O.S.No.8/2024.

**M.L. Narasimham**
**Counsel for Petitioners / Plaintiffs**
**Cell: 9885611455**
**Siddipet**
**12/9/2024**

**NOTICE TO SHOW CAUSE (GENERAL FORM)**
**(Under Order V Rule 20 CPC)**
**IN THE HONOURABLE COURT OF PRL. DISTRICT JUDGE AT SIDDIPET**
**I.A.No.339/2024**
**In**
**O.S.NO.8/2024**

To
**1. Yeleswarapu Venkata Satya Laxmi Bhavani,** W/O. Surya Shankaram, Aged about: 57 yrs, Occupation: Housewife, Resident of: 68-8-16/J, Ashok Nagar, Church Street, Kakinada 533003 **(Res.No.12)**
**2. PNS Alimelu Managa Tayaru,** W/O. P. Chandra Sekhar, Aged about: 60 yrs, Occupation: Housewife, Resident of: 1-8-2, Uma Devi Apartments, Sriram Nagar, Kakinada 533003 **(Res.No.16)**
**4. Vempati VS Brahmayya Sastry,** S/O. V. Krishna Brahmam, Aged about: 67 yrs, Occupation: Retired Servant, Resident of: 5-3-60, 2nd Floor, Erramilli Apartments, Main Road, Amalapuram 533201 **(Res.No.20)**

Whereas the Petitioners / Plaintiffs has filed the above Petition seeking injunction from alienation of the Petition schedule property, and the same is coming up for hearing on 16/10/2024 at 10-30 A.M., and your appearance in this court either in person or through your counsel for answering all material questions relating to the above petition is essential on **16/10/2024 at 10-30 A.M.,** and you have to file your counter in the petition , and in case of your failure to do so the above petition will be heard and determined in your absence.
This notice is published as per the orders of the Hon'ble court of Prl. District Judge, Siddipet dated 8/8/2024 in I.A.No.622/24 in I.A.No.339/2024 in O.S.No.8/2024.

**M.L. Narasimham**
**Counsel for Petitioners / Plaintiffs**
**Cell: 9885611455**
**Siddipet**
**12/9/2024**

వార్త

మనల్ని గాయపరిచినవారితో మనల్ని పోల్చుకోకపోవడమే సరైన ప్రతీకారం.

-జేన్ పోర్టర్

# స్థానిక సంస్థలను నిర్వీర్యం చేయొద్దు

జాతిపిత మహాత్ముడు కలలు కన్న గ్రామ స్వరాజ్యం సాధించే దిశలో అడుగులు వేసేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నామని పాలక పెద్దలు ఏనాటి నుంచో చెప్తున్నా ఆచరణలోకి వచ్చేసరికి అవి మాటలుగానే మిగిలిపోతున్నాయి. స్వాతంత్ర్యం వచ్చి ఎనిమిది దశాబ్దాలు కావస్తున్నా నేటికీ గ్రామీణ వ్యవస్థ అస్తవ్యస్తంగానే ఉంది. కనీసం రాజ్యాంగం కల్పించిన అధికారాలు కూడా స్థానిక సంస్థల ప్రతినిధులకు అప్పగించేందుకు పాలక పెద్దలు ఇష్టపడడం లేదు. వాస్తవంగా గ్రామస్వరాజ్యం గురించి స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఎందరో నాయకులు ఇవే మాటలు చెప్తూనే ఉన్నారు. గ్రామాల పటిష్టతే తమ ధ్యేయమని పదేపదే ప్రకటనలు గుప్పిస్తుంటారు. కానీ క్షేత్రస్థాయిలో చూస్తే గ్రామసర్పంచులకు ఒక వ్యూహం ప్రకారం ప్రాధాన్యత తగ్గిస్తూ వచ్చారు. ఒక్కమాటలో చెప్పాలంటే అధికారం లేని ఉత్సవ విగ్రహాలుగా మార్చారు. చివరకు స్వతంత్రంగా చీపురుకట్ట కూడా కొనలేని దురదృష్టపు పరిస్థితులు తెచ్చిపెట్టారు. ఒకనాడు సర్పంచులకు ఉన్న ప్రాధాన్యత నేడు కానరావడం లేదనేది కాదనలేని వాస్తవం. ఇందుకు కారణం వారూవీరు అనే దానికంటే ఎవరు అధికారంలో ఉన్నా పంచాయతీరాజ్ వ్యవస్థను నిర్వీర్యం చేశారని చెప్పకతప్పదు. గ్రామస్థాయిలో ఎన్నో కమిటీలు పెట్టి సర్పంచులను పక్కన పెట్టారు.వారి ప్రమేయం లేకుండానే వారికి తెలియకుండా ఎన్నో కార్యక్రమాలు గ్రామాల్లో జరిగే పరిస్థితులు తీసుకువచ్చారు. ఒక రకంగా చెప్పాలంటే సర్పంచులకు సమాంతరంగా పదవులు సృష్టించారు. మరీ ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లో అయితే గత ప్రభుత్వం వలంటీర్ వ్యవస్థను ప్రవేశపెట్టి సర్పంచులను ఉత్సవ విగ్రహాలుగా మార్చారు. ఇలాంటి చర్యలతో ఉన్న ప్రాధాన్యత లేకుండా పోయింది. ఈ వాస్తవ పరిస్థితులు తెలియని యువకులెందరో నేతల వాగ్దానాలతో ఏదో సాధించాలని సమాజానికి ఏదో చేయాలని ఉత్సాహంతో గత ఎన్నికల్లో పోటీ చేసి, ఎన్నో ప్రయాసలకు ఓర్చి తెలంగాణలో సర్పంచులయ్యారు. గ్రామాభివృద్ధికి తాము చేసిన వాగ్దానాలను తీర్చేందుకు నడుం కట్టారు. ఈ చట్టాల వలయంలో, కొందరు రాజకీయ నేతల వ్యూహాలలో తాము ఏమీ చేయలేమనే విషయం అర్థమయ్యేటప్పటికి చాలాకాలం పట్టింది. అయితే గ్రామ ప్రజలు తాము చేసిన వాగ్దానాలు పూర్తి చేసేందుకు తలతాకట్టుపెట్టి అప్పోసొప్పో చేసి కొందరు సర్పంచులు తమ గ్రామాల్లో పనులు పూర్తి చేశారు. అయితే ఎంతకూ ఆ బిల్లు రాకపోవడం, ఆఫీసు చుట్టూ తిరిగి తిరిగి, ఇంకొకపక్క అప్పులు, వడ్డీలు పెరిగి గ్రామ ప్రజల ముందు తలవంచుకోలేక తెలంగాణలోనే డజన్ మందికిపైగా సర్పంచులు ఆత్మహత్యలు చేసుకున్నారు. మరెందరో సర్పంచులు పడుతున్న వేదన అంతా ఇంతా కాదు. ఈ యేడాది జనవరి 31వ తేదీతో తెలంగాణలో సర్పంచుల పదవీకాలం గడువు పూర్తయింది. ఫిబ్రవరి ఒకటి నుంచి వారు మాజీలు అయిపోయారు. వారి స్థానం లో అధికారులను నియమించారు. రికార్డులన్నీ స్వాధీనం చేసుకున్నారు. బిల్లులు వస్తాయోరావో తెలియదు. వస్తే ఎప్పుడు వస్తాయో చెప్పేవారు లేరు. అలాంటి వారిపరిస్థితి అగమ్యగోచరంగా ఉంది. ఈ బిల్లుల కోసం ఆఫీసుల చుట్టూ తిరగలేక పడిగాపులు కాయలేక వారుపడుతున్న వేదన వర్ణనాతీతంగా ఉన్నది. ఒకనాడు పంచాయతీరాజ్ వ్యవస్థలో సర్పంచులు అంటే ఎంతో గౌరవ మర్యాదలు ఉండేవి. భారతదేశంలో స్థానిక సంస్థలకు రెండువేల సంవత్సరాలకుపైగా చరిత్రఉంది. చంద్రగుప్తుడి కంటే ముందే గ్రామాలు, గ్రామవ్యవస్థ ఉన్నట్లు ఆధారాలున్నా యి. అప్పట్లో గ్రామసభల నిర్ణయాలే కీలకం.వాటి నిర్ణయాలకు ఆనాటి రాజరిక వ్యవస్థ ఎంతో ప్రాముఖ్యత ఇచ్చేది. ప్రాచీనకాలం నుండి గ్రామవ్యవస్థ ఏదో ఒక రూపంలో మనదేశంలో కొనసాగుతూనే ఉన్నది. 1882 లో బ్రిటిష్ ప్రభుత్వ ప్రతినిధి లార్డ్‌రిప్పన్ స్థానిక సంస్థలకు ప్రతిపత్తి కల్పించారు. మహాత్ముడు ప్రవచిం చిన గ్రామస్వరాజ్యం లక్ష్యంలో స్థానికసంస్థల పటిష్టత అన్నది ఒక ముఖ్యాంశం. భారత రాజ్యాంగంలో కూడా స్థానిక సంస్థలకు అవసరమైన అధికారాలు ఇవ్వడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాల్సి ఉందిగా స్పష్టంగా సూచించారు. 1952 నుంచి ఎన్నో కమిటీలు, మరెన్నో అధ్యయనాలు, మార్పులు, చేర్పులు జరిగినా సర్పంచులకు రాజ్యాంగం కల్పించిన అధికారాలు ఇవ్వడానికి మాత్రం పాలక పెద్దలకు మనసు ఒప్పడం లేదు. రాను రాను పంచాయతీరాజ్ వ్యవస్థను నామమాత్రంగా చేసేందుకు ప్రయత్నాలు జరుగుతూనే ఉన్నాయి. ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రజలతో ఎన్నికైన సర్పంచులను సస్పెండ్ చేసే అధికారం అధికా రులకు కట్టబెట్టిన దురదృష్టపు పరిస్థితులు దాపురించాయి. పంచాయతీరాజ్ వ్యవస్థలో ఎన్నో మార్పులు చేర్పులు చేసుకుంటున్నా, ఎన్నో ప్రభుత్వాలు మారినా అధికార వికేంద్రీకరణలో మాత్రం ఆది నుంచి అధికారంలో ఉన్న పెద్దలు మోకాలడ్డుతూనే ఉన్నారు. ఇందుకు తమ అధికారాలకు,ఇబ్బంది కలుగుతుందనే వ్యూహంతోనే అధికార వికేంద్రీకరణకు, స్థానిక సంస్థలకు అధికారాలు ఇవ్వడానికి అడ్డుపడుతున్నారనే ఆరోపణలతో జరుగుతున్న సంఘటనలు బలం చేకూరుస్తున్నాయి. ఇప్పటికైనా ప్రజాస్వామ్యం ప్రజాస్వామ్యం అంటూ పదేపదే వల్లించే నేతలు పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించకుండా వాయిదాలు వేసుకుంటూ ప్రత్యేక అధికారులతో కాలం గడపడం ఏ కోణంలో చూసినా సమంజసంకాదు.



నిరంతరం నిన్ను ఎవరో కనిపెట్టి చూస్తున్నారన్న స్పృహతో నీవు ప్రవర్తించు.

ఎమర్సన్



నేరస్తులను శిక్షించుటే ప్రధానం కాదు. నేరం చేయడానికి ఏ పరిస్థితులు పురికొల్పుతున్నాయో వాటిని తొలగించడం ముఖ్యం.

ఆల్బర్ట్‌కామూ

# పటిష్టమైన పరిరక్షణే పరిష్కారం

**ఎన్ని ఆక్రమణలు తొలగించినా పూర్వస్థితి, నీటి నిల్వసామర్థ్యంతీసుకురావడం సాధ్యమయ్యే పనికాదు. ఉన్న కుంటలు చెరువులను మరింత లోతు తవ్వించి నీటి నిల్వ సామర్థ్యం పెంచే అవకాశాలను పరిశీలించాలి. వీటన్నింటికంటే ప్రధానంగా ఈ చిన్న నీటి వనరుల్లో ఏ పరిస్థితుల్లోను మురికి నీరు కలవకుండా కట్టు దిట్టమైన చర్యలు చేపట్టాలి.సాధ్యమైన చోట్ల గోదావరి,కృష్ణా నదుల నీళ్లతో నింపే ప్రయత్నం చేయాలి. అవకాశంలేని ప్రాంతాల్లో వర్షపు నీటిని వడిసి పట్టి ఈ కుంటల్లోకి మళ్లిం చాలి. బోరుబావుల్లో నీటిమట్టం పెరిగి ఇవి ఊట చెరువులుగా ఎంతగానో పనిచేస్తాయి. అంతేకాదు వేలాది కోట్ల రూపాయలతో చేపట్టతలపెట్టిన 'మూసీ' సుందరీకరణకు కూడా ఇది ఎంతో ప్రయోజనకరంగా ఉంటుంది.**

ఇంతకాలం పాలకుల నిర్లక్ష్యానికి, కొందరి అధికారుల అలక్ష్యం, అవినీతికి గురైన చిన్ననీటి వనరులను కాపాడేందుకు తెలంగాణ ప్రభుత్వం నడుం కట్టింది.ఎవరి సలహానో మరెవరి ప్రేరణో ఏమో, కారణాలేమిటో కానీ ఆక్రమణలకు గురైన చిన్ననీటి వనరుల చెర విడిపించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కంకణం కట్టుకొన్నారు. గతంలో ఏ ముఖ్యమంత్రి చేయని సాహసం చేస్తున్నారు. ఒక రకంగా చెప్పాలంటే ఆయన పులిమీద స్వారీచేస్తున్నట్లే. ఆటంకాలు, అడ్డంకులు వత్తిడిలు తట్టుకొని లక్ష్యాన్ని సాధించగలిగితే చరిత్రలో నిలిచిపోతారు. ఏమాత్రం వెనకడుగు వేసినా,పక్కదారి పట్టినా ఆయన రాజకీయ,జీవితంలో ఇది ఒక మచ్చలాగా మిగిలిపోడమే కాదు, ఎన్నో అపవాదులు, ఆరోపణలు ఎదుర్కోవాల్సి వస్తుంది. ఇప్పటికే హైదరాబాదు తోపాటు పరిసరప్రాంతాల్లోని కుంటలు, చెరువుల ఎఫ్‌టిఎల్, బఫర్ జోన్ల ఆక్రమించుకొని నిర్మించుకొన్న పెద్దపెద్ద భవనాలను సైతం కూల్చివేశారు. ఈ ఆక్రమణలు ఇప్పటికిప్పుడు మొదలుకాలేదు. ఒకనాడు దేశంలో చెరువుల సంఖ్యలను వాటికింద సాగవుతున్న విస్తీర్ణంలోనూ ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి రాష్ట్రం ఎంతో ముందుండేది. కానీ క్రమేపీ వీటి పరిరక్షణపై రాష్ట్ర పాలకులకు శ్రద్ధ తగ్గిపోయింది. చివరకు దేశంలో చెరువుల పునరుద్ధరణకు ఆనాటి కేంద్రప్రభుత్వం ప్రత్యేక పథకం రూపొందించి అమలు చేసినా అప్పుడున్న రాష్ట్ర పాలకులు దాన్ని అంతగా ఉపయోగించుకోలేకపోయారు.ఈ విషయంలో సాక్ష్యాత్తు ఆనాటి కేంద్ర మంత్రిత్వశాఖ తీవ్ర అసంతృప్తి వ్యక్తంచేసింది. ఒకదశలో చిన్న నీటి వనరులను మరమ్మత్తు చేయడంలో ఆంధ్రప్రదేశ్‌కు ఉన్న ఇబ్బందులేమిటో తెలుసుకోవాలని ఆదేశించిందంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. చెరువులపై అధ్యయనం కోసం కేంద్ర స్థాయీ సంఘం రెండు తెలుగు రాష్ట్రాల్లో పర్యటించి అనేక విషయాలను కేంద్రం దృష్టికి తీసుకువెళ్లింది.ఉమ్మడి రాష్ట్రంలో ఒకనాడు డెబ్బైఐదువేల ఏడువందల అరవైఒక్క చెరువులు, చిన్ననీటి వనరుల ద్వారా 16.4లక్షల హెక్టార్ల సాగుకు నీరు అందేదని, కానీ ప్రస్తుతం ఎన్ని చిన్ననీటి వనరులున్నాయో, వాటికింద ఏమేరకు సాగవుతుందో ప్రభుత్వం వద్ద నిర్దిష్టమైన రికార్డులు లేవని స్పష్టంచేసింది. ఈ చెరువుల మరమ్మత్తుకు కేంద్రం ఇచ్చిన నిధులను కూడా రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా ఉపయోగించలేకపోయిందని స్థాయీ సంఘం తన నివేదికలో వెల్లడించింది. ఉమ్మడి రాష్ట్రానికి ప్రపంచబ్యాంకు రుణం ఇరవైఐదు శాతం, కేంద్ర నిధులు కలిపి వెయ్యినలభైనాలుగువేల కోట్ల రూపాయలతో మూడు వేల చెరువుల పునరుద్ధరణకు కార్యక్రమాన్ని 2007-08లో ప్రారంభించినా 2014 ఆరంభం నాటికి లక్ష్యంలో నాలుగోవంతు కూడా మరమ్మత్తులకు నోచుకోలేదు. అంతేకాదు వ్యవసాయ వ్యర్థాలు, రసాయనిక మురుగునీరు, పారిశ్రామిక వ్యర్థాలతో చాలా ప్రాంతాల్లో చెరువులు నిరుపయోగంగా మారిపోయాయని ఆనాడే ఆ నివేదికలో వెల్లడించారు. చివరకు భూగర్భజలాలు కూడా కలుషితమవుతున్నాయనిస్థాయీ సంఘం ఆందోళన వ్యక్తంచేసింది. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఎవరు అధికారంలో ఉన్నా చిన్ననీటి వనరుల విషయంలో శ్రద్ధతీసుకోలేదని చెప్పొచ్చు. కొత్తవి నిర్మించక

**దామెర్ల సాయిబాబ**

పోతేపోయారు. ఉన్నవాటిని కూడా కాపాడుకోలేకపోయారు. కొన్ని మరమ్మత్తులకు నోచుకోలేక వరదనీటికి పడిన గండ్లు పూడ్చేవారు లేక, మరికొన్ని సాగు కోసమో, ఇండ్ల పట్టాల కోసమో ఆక్రమణకు గురై వేలాది చిన్ననీటి వనరులు అదృశ్యమైపోయాయి. ఆంధ్రప్రదేశ్ చరిత్ర ఒక్కసారి పరిశీలిస్తే చిన్ననీటి వనరులకు మన పెద్దలు ఎంతో ప్రాధాన్యత ఇచ్చారు. కాకతీయులు కానీ, ఆ తర్వాత వచ్చిన విజయనగరాధీశుడు శ్రీకృష్ణదేవరాయుల కాలం నుంచి సాగునీటికి ముఖ్యంగా చిన్ననీటి వనరులకు ఎంతోప్రాధాన్యత ఇచ్చేవారు. వాననీటిని వృధాగా పోనీకుండా భౌగోళిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ఒక క్రమపద్ధతి ద్వారా నీటిపారుదల

## ఒక్క మాట

వ్యవస్థను ఏర్పాటు చేశారు. వాగులు,వంకలకు అడ్డుకట్టవేసి నీటిని మళ్లించి చిన్నచిన్న కుంటలు ఏర్పాటు చేయడం అవి నిండితే అలుగు ద్వారా మరో కుంటలోకి నీటిని మళ్లించడం ఇలాగా వరుసగా కుంటలు, చెరువులు,గొలుసుకట్టుగా ఏర్పాటు చేశారు. వర్షాలవల్ల వస్తున్న నీటిని అంచనా వేసి చిన్నా పెద్ద చెరువులు నిర్మించారు. వరంగల్ జిల్లాలోని రామప్ప, పాకాల, ఖమ్మం జిల్లాలోని పాలేరు, అలాగే ప్రకాశం జిల్లాలోని కంభం తదితర చెరువులెన్నో నేటికీ అందుకు సజీవ సాక్ష్యాలుగా కన్పిస్తున్నాయి. ఇలా రాజుల కాలంలోనూ, ఆ తర్వాత వచ్చిన బ్రిటిష్ కాలంలోనూ ఆయా ప్రాంతాల అవసరాలను, భూములనుబట్టి వర్షాలను బట్టి వేలాది చిన్న నీటి వనరులను ఏర్పాటుచేశారు. అవి తెగిపోయి గండ్లుపడినా ఎప్పటికప్పుడు మరమ్మత్తులు చేయిస్తూపూడికలు తీయిస్తూ అందులోనూ ఆ చెరువులకింద ఉన్న ఆయకట్టు రైతులను భాగస్వాములను చేస్తూ నీటివనరులను కాపాడుకునేవారు. ప్రధానంగా 1980 తర్వాత వీటికి క్షీణదశ ప్రారంభమైందని చెప్పొచ్చు. జనాకర్షణ పథకాలపై ఉన్న శ్రద్ధశాశ్వత ప్రయోజనాలు ఇచ్చి ప్రజల ఆర్థిక పరిస్థితులలో సమగ్రమైన మార్పులను తీసుకు రాగలిగిన చిన్ననీటి వనరులపై ఆసక్తి, అవగాహన పాలకులకు లేకపోవడం దురదృష్టకరం. ప్రస్తుతం రెండు రాష్ట్రాల్లో ఎన్ని చిన్ననీటి వనరులున్నాయో స్పష్టమైన లెక్కలు లేవు. కొన్ని చోట్ల గండ్లుపడి దశాబ్దాల తరబడి మరమ్మత్తు చేసే వారులేక మిగిలిపోయాయి. చాలా చోట్ల రికార్డుల్లో ఉన్న కుంటలు, చిన్నచిన్న చెరువులు క్షేత్రస్థాయిలో కన్పించడం లేదు. ఇలా చిన్ననీటి వనరులు అదృశ్యం కావడానికి ప్రభుత్వ విధానాలు కూడా ఒక కారణంగా చెప్పొచ్చు. కుంటలు, చెరువులు, లోతట్టులో నీరులేని కాలంలో సాగు చేసేందుకు అనుమతి ఇవ్వడం ప్రారంభించినప్పటి నుంచిఈచిన్న నీటివనరుల పరిస్థితి ఆందోళనకరంగా తయారైంది. వేసవి కాలంలో వీటిలో నీరు లేనప్పుడు లోతట్టు భూములు, నిరుపేదల సాగుకు అనుమతి ఇవ్వడం ద్వారా వారికి జీవనో పాధి, ఇటు ఉత్పత్తి పెరుగుతాయని ఆలోచనలకు అనుగుణంగా శిఖం భూములకు ఏక్‌సాల్ పట్టాలు ఇచ్చినట్లు అధి కారవర్గాలు సమర్థించుకున్నా భూగర్భజలాల విషయంలో అనూహ్యంగా నష్టపోవాల్సి వచ్చింది. పేదల పేరుతో ఎంద రో పెద్దలు కూడా ఈ కుంటలను ఆక్రమించుకున్నారు.సాగు చేసుకోవడం కోసం వర్షపు నీరు నిలబడకుండా కుంట కట్టలను తెంచివేయడం, మరమ్మత్తులు జరగకుండా అడ్డుకోవడం క్రమేపీ కుంటల స్థానంలో సాగుభూములు ఏర్పడ్డాయి. దీంతోపాటు లోతట్టు పరివాహక ప్రాంతమంతా సాగు చేయడంతో భూమివదులై మట్టి పూడికరూపంలో కుంటల్లోకి చేరుకొని అవి పూడిపోయే ప్రమాదంలో పడ్డాయి. గతంలో క్యాచ్‌మెంట్ ఏరియాలోని భూములను దున్ననీయకపోవడం తోపాటు మట్టికొట్టుకు రాకుండా చెట్లను పెంచేవారు. ఇలా ఎన్నో జాగ్రత్తలు తీసుకునేవారు. ఇప్పుడు చిన్ననీటి వనరులకే కాదు భారీ ప్రాజెక్టులకు కూడా ఈ పూడిక ఒక పెద్దసమస్యగా తయారవుతున్నది.తెలంగాణ ప్రజల కలల పంట శ్రీరాంసాగర్ ప్రాజెక్టు కూడా 40 టిఎంసిల వరకు పూడిక నిండిపోయి దాని నీటి నిల్వసామర్థ్యం 120నుండి 80 టి ఎంసీలకు తగ్గిపోయింది. తెలంగాణ రాష్ట్రంలో 1956 లెక్కల ప్రకారం చిన్ననీటి వనరుల కింద దాదాపు పదకొండు లక్షల ఎకరాలకుపైగా భూమి సాగు అవుతుండగా, 1998 నాటికి నాలుగోవంతుకు తగ్గిపోయింది. నగరాల్లో, పట్టణాల్లోని కుంటల కింద ఉన్న ఆయకట్టు భూముల స్థానంలో పెద్ద పెద్ద కాలనీలు వచ్చాయి. సాగునీరు అవసరం లేకుండాపోవడంతో ఆ కుంటలు మురికి నీరు కూపాలుగా రూపాంతరం చెందుతాయి. భూముల విలువలు కోట్లరూపాయలలోకి చేరుకొన్నాయి.తెలంగాణా ముఖ్యమంత్రి తీసుకొంటున్న ఈ చర్యలు అధికశాతం ప్రజలు మద్దతు పలుకుతున్నారు. కానీ ఈ పదవులు మనుషులు శాశ్వతంకాదు. ప్రభుత్వాలు మారినప్పుడో, నేతలు మారినప్పుడో ప్రాధాన్యతలు, విధానాలు మారిపోతాయి. అందుకే ఈ చిన్ననీటి వనరులను కాపాడేందుకు శాశ్వత ప్రణాళికలు, చట్టం రూపొందించాలి. క్షేత్రస్థాయిలో ఈ చిన్న నీటివనరులు ఆక్రమణలకు గురికాకుండా పటిష్టమైన గోడలు,కంచె నిర్మించాలి. ఎన్ని ఆక్రమణలు తొలగించినా పూర్వస్థితి, నీటి నిల్వసామర్థ్యం తీసుకురావడం సాధ్యమయ్యే పనికాదు. ఉన్న కుంటలు చెరువులను మరింత లోతు తవ్వించి నీటి నిల్వ సామర్థ్యం పెంచే అవకాశాలను పరిశీలించాలి. వీటన్నింటికంటే ప్రధానంగా ఈ చిన్న నీటి వనరుల్లో ఏ పరిస్థితుల్లోను మురికి నీరు కలవకుండా కట్టు దిట్టమైన చర్యలు చేపట్టాలి.సాధ్యమైన చోట్ల గోదావరి,కృష్ణా నదుల నీళ్లతో నింపే ప్రయత్నం చేయాలి. అవకాశంలేని ప్రాంతాల్లో వర్షపు నీటిని ఒడిసి పట్టి ఈ కుంటల్లోకి మళ్లిం చాలి. బోరుబావుల్లో నీటిమట్టం పెరిగి ఇవి ఊట చెరువు లుగా ఎంతగానో పనిచేస్తాయి. అంతేకాదు వేలాది కోట్ల రూపాయలతో చేపట్టతలపెట్టిన 'మూసీ' సుందరీకరణకు కూడా ఇది ఎంతో ప్రయోజనకరంగా ఉంటుంది. ఈ లక్ష్యం నెరవేరాలంటే ఎంతో దృఢసంకల్పం కావాలి.అందుకు చిన్న నీటి వనరుల రక్షణ కోసం మరింత పటిష్టమైన చట్టం అవసరం. •

# ప్రజావాక్కు



### ఆయుష్ కేంద్రాలపై అవగాహన ఏది?

కేంద్రం ఆయుష్‌మిషన్ కింద ఆరోగ్యకేంద్రాలను నడుపుతుంది. ఆయుర్వేదం,యోగ,యునాని, సిద్ధ, హోమియో వంటి సంప్రదాయ వైద్య విధానాలు ప్రోత్సహించడానికి ఈ మిషన్ ఏర్పాటయింది. ఈ ఆయుష్ కేంద్రాలపై అవగాహన కొరవడింది. దీంతో రోగులు అల్లోపతి వైద్యం కోసం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వెళ్తున్నారే కానీ ఆయుష్ కేంద్రాల వైపు చూడడం లేదు. ఇందుకు ప్రధాన కారణం అవగాహన లేకపోవడమే. ఆయుష్ మిషన్ తరపునగ్రామాల్లో ప్రత్యేక వైద్యశిబిరాలు ఏర్పాటు చేయడం, అందిస్తున్న వైద్య విధానాలపై ప్రచారం కల్పించడం చేయాలి. పలు కేంద్రాల్లో వైద్యులు, సిబ్బంది, మందుల కొరత వేధిస్తోంది. దీంతో గ్రామీణ ప్రాంతాల్లో వీటి సేవలను ఉపయోగించుకోలేకపోతున్నారు.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### పోలీస్ పెండింగ్ దరఖాస్తులు

తెలంగాణ రాష్ట్రంలోని ప్రతిపోలీసు స్టేషన్ పరిధిలో ఉన్న ప్రతి పెండింగ్‌దరఖాస్తులను పరిశీలించి దరఖాస్తుదారులకు న్యాయం చేయాలి. గత ఏప్రిల్ నెల నుండి నేటికీ దాదాపు సంవత్సర కాలం పరిష్కారానికి నోచుకోకుండా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను పరిశీలించాలి. ఇండ్ల స్థలాల ఆక్రమణం గురించి రెవెన్యూ అధికారులకు, పోలీసు అధికారులకు ఇచ్చిసంవత్సర కాలం నుండి రెవెన్యూ అధికారుల చుట్టూ, పోలీసు స్టేషన్ చుట్టూ తిరిగి తిరిగి విసిగి వేసారిపోవడం జరుగుతుంది. దరఖాస్తుదారుల్లో వికలాంగులు ఎస్సీ,ఎస్టీ దరఖాస్తుదారులు ఉన్నారు.ఇండ్ల స్థలాల ఆక్రమణదారులపై వికలాంగుల చట్టంకింద అట్రాసిటీ కేసు నమోదు చేయాలి.

-రాపాక రవీందర్, జనగామ

### వేర్పాటును కోరుకుంటున్న ప్రజలు

బెలూచిస్థాన్ ప్రజలు ఎందుకు వేర్పాటును కోరుకుంటున్నారు అనే సమస్య మూలాల్లోకి వెళ్లకుండా కేవలం ఒక శాంతిభద్రతల సమస్యగానే ఎందుకు చూస్తున్నారు అనేది ఒక మిలియన్ డాలర్ల ప్రశ్న. పాకిస్థాన్ జనాభాలో 3.6 శాతంభౌగోళికంగా 44శాతంపాకిస్థాన్ భూభాగంలో ఉన్న వారి సామాజిక ఆర్థిక మౌలిక వసతులు కాకుండా వారిని ఒక నిక్షేపాలు సంపదలు సమకూర్చే ఒక వాహకంగా చూడడం ఒక చారిత్రక తప్పిదం.

-భారత అవినాష్, జనగామా

### అద్భుతం ఆరోగ్య భారత్

ప్రధాని నరేంద్రమోడీ దేశంలోని వృద్ధులకు అద్భుత వరం అందించారు. డెబ్బైయేళ్లు దాటిన వారికి ఉచిత ఆరోగ్య బీమాను అందించారు. ఇది హర్షణీయం. మంచి నిర్ణయం. దేశంలో ఎందరో పేద మధ్యతరగతి వృద్ధులు తీవ్ర అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. వారికి ఈ ఆయుష్మాన్ భారత్ ఎంతగానో ఉపయోగపడుతుంది. ముఖ్యంగా వైద్యం ఖరీదైన నేటి తరుణంలో ప్రధాని ఇటువంటి గొప్ప నిర్ణయం తీసుకున్నారు. అలాగే ప్రతి ఒక్కరికీ వయసుతో నిమిత్తం లేకుండా ప్రభుత్వం ఆరోగ్య రక్షణ కల్పించాలి. దీనికి నామమాత్రంగా కొంత డబ్బుని ప్రజల నుండి సేకరించాలి.

-శ్రీష్టి శేషగిరి, సికింద్రాబాద్

### హైడ్రా అడుగులు వెనక్కి పడొద్దు

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎంతో సాహసోపేతంగా తీసుకున్న హైడ్రా ఏర్పాటు నిర్ణయాన్ని చాలా మంది స్వాగతిస్తున్నారు. హైడ్రా ఏజెన్సీ ఏర్పాటు ద్వారా ఆయన తన స్థాయికి మించిన నిర్ణయం ప్రజలు హర్షం వెలుబుచుతున్నారు. ఇప్పటివరకు ఎలాంటి తడబాటులేకుండా సాగిపోతున్న తొమ్మిది నెలల పాలనలో హైడ్రా అనేది మున్ముందు రాజకీయ నీతివంతమైన ప్రకంపనలకు దారితీయాలని ప్రభుత్వం ప్రజలు కోరుతున్నారు. ఎందుకంటే కూల్చివేతల పర్వం సంపన్నుల నుండి సామాన్యుల వరకు రాగలిగితే రేవంత్ ప్రభుత్వంపై ఒక్కసారిగా నీతి రాజకీయ ప్రారంభంకావచ్చు. విపక్షాల నుండే కాక స్వపక్షం నుండి కూడా అది మరింత తీవ్ర రూపం దాల్చే అవకాశం ఉన్నది. ప్రస్తుతానికి హైడ్రా చేపట్టిన కూల్చివేతలైతే రేవంత్ సర్కార్‌ను మరో మెట్టు ఎక్కించింది. ఎందుకంటే హైడ్రా అడుగులు వెనక్కి పడొద్దనేది ప్రజల అభిప్రాయం.

-సింగు లక్ష్మీనారాయణ, చింతకుంట, కరీంనగర్

### పింఛనుదార్లకు న్యాయం చేయండి

ఏ కేంద్రప్రభుత్వం పింఛనుదారుకైనా వారి బేసిక్ పెన్షన్‌పై అమలులో ఉన్న కరవుభత్యం మాత్రమే వస్తుంది. ధరల సూచీ ఎప్పటి నుంచో బాగా పెరిగినా, చెల్లింపులు ప్రకటించే వరకు పాతదే వర్తిస్తుంది. బయటమార్కెట్‌లో ధరలు, అద్దెలు, పన్నులు, విద్యుత్ ఛార్జీలు వగైరా విపరీతంగా పెరుగుతున్నాయి. సొంత పొదుపులు, ఇతర ఆస్తులు లేని వారు ఆర్థిక భారంతో అనారోగ్యం పాలవుతున్నారు. చాలా కాలం నుండి కేంద్ర పెన్షన్‌దార్ల సమస్యలు ఎన్నో పెండింగ్‌లో ఉన్నవి.

-బొల్లోజు మేఘనాథమ్, విశాఖపట్నం

# డిజిటల్ విప్లవంలో మనదేశం మూడోస్థానం

**డాక్టర్ కృష్ణ కుమార్ వేపకొమ్మ**

డిజిటల్ విప్లవం మన జీవితంలో అనూహ్యమైన మార్పులను తీసుకువస్తోంది. ఇది జీవితంలో ప్రతి కోణాన్ని మార్చుతోంది. యువతను, చిన్న పిల్లలను, ప్రతి ఒక్కరినీ ప్రభావితం చేస్తోంది. వేగంగా అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలు, ఇంటర్నెట్ వ్యాప్తి మొబైల్ పరికరాల విస్తృత వినియోగం వల్ల డిజిటల్ ప్రపంచం మన జీవితంలో ముఖ్యమైన భాగం అయింది. డిజిటలైజేషన్ సుస్థిర అభివృద్ధికి అనేక అవకాశాలను అందిస్తోంది. మొబైల్ పరికరాలు, డిజిటల్ సేవలు, కృత్రిమ మేధస్సు, బిగ్ డేటా, బ్లాక్‌చెయిన్ వంటి సాంకేతికతలు వివిధ రంగాల్లో సమర్థవంతమైన మార్పులను తీసుకువస్తున్నాయి. విద్య, ఆరోగ్యం, వ్యాపారం, పర్యావరణ పరిరక్షణలో గణనీయమైన మార్పులు సృష్టిస్తున్నాయి. ఈ సాంకేతికతలు ఆర్థిక వ్యవస్థను, ఉద్యోగ అవకాశాలను, జీవన శైలిని మెరుగుపరుస్తున్నాయి. డిజిటలైజేషన్ సమాజాన్ని, వ్యాపారాలను, ప్రభుత్వ సేవలను, కొత్త సాంకేతికతలతో నింపుతూ, ఉత్పత్తి, నాణ్యత, సౌలభ్యాన్ని పెంచుతోంది. ఇది అనేక రంగాల్లో ముఖ్యమైన పరివర్తనాలు తీసుకురావడమే కాకుండా కొత్త అవకాశాలను సృష్టిస్తోంది. ప్రపంచ బ్యాంక్ నివేదిక ఆధారంగా భారతదేశం డిజిటల్ రంగం గణనీయంగా అభివృద్ధి చెందుతోంది. భారతదేశం, అమెరికా, చైనా తర్వాత ప్రపంచంలో మూడవ అతిపెద్ద డిజిటలైజ్డ్ దేశంగా నిలిచింది. స్టేట్ ఆఫ్ ఇండియాస్ డిజిటల్ ఎకానమీ రిపోర్ట్ 2024 ప్రకారం భారతదేశం డిజిటలైజేషన్ స్థాయి యునైటెడ్ కింగ్‌డమ్, జర్మనీ, జపాన్ వంటి కొన్ని అభివృద్ధి చెందిన దేశాలను మించిపోయింది.కానీ వ్యక్తిగత వినియోగదారుల స్థాయిలో జి-20 దేశాలలో డిజిటలైజేషన్ పరంగా భారతదేశం 12వ స్థానంలో ఉంది. డిజిటల్ ఇండియా ఆర్థిక రంగంలో గణనీ




యమైన మార్పులను తీసుకువస్తోంది. ఇది సమర్థతను పెంచడమే కాకుండా పోటీని మెరుగుపరుస్తోంది. అలాగే గ్రామీణ ఆర్థిక వైవిధ్యాన్ని తగ్గించి దేశం మరొక దశాబ్దం అభివృద్ధి కోసం సిద్ధమవుతుంది.ఎమ్ఎస్ఎమ్ఇఎస్ భారత దేశం జిడిపిలో సుమారు 30శాతం ఎగుమతులలో సుమారు యాభైశాతం వాటా కలిగి ఉన్నాయి. అందువల్ల ఈ సంస్థల డిజిటల్ అభివృద్ధి ఆర్థిక వృద్ధిని అధికంగా పెంచగలదు. ప్రస్తుతం 'ఇండియా స్టాక్' ప్రపంచంలో డిజిటల్ ప్రోగ్రాముల ప్రమాణంగా ఉంది. యుపిఐ, డిజిటల్ పేమెంట్లు విస్తృతంగా అందుబాటులోకి రావడం ద్వారా, భారత ఆర్థిక వ్యవస్థ మరింత సమర్థవంతంగా మారి, దేశ అభివృద్ధిని వేగవంతం చేస్తోంది. ఆర్థిక వ్యవస్థల్లో శక్తివంతమైన మార్పులు జరుగుతున్న ఈ నేపథ్యంలో స్టాక్ ఎంపికలో చురుకైన వారికి ప్రత్యేకమైన అవకాశాలు లభిస్తున్నాయి. డిజిటల్ కనెక్టివిటీ విస్తరించడంతో ఎక్కువ మంది ప్రజలు ఇంటర్నెట్‌ను ఉపయోగించగలుగుతున్నారు. గ్రామీణప్రాంతాల్లో కూడా కనెక్టివిటీ పెరిగింది. ప్రభుత్వ సేవలు మరింత సులభంగా అందుబాటులో ఉన్నాయి. కొత్త టెక్నాలజీ స్టార్టప్‌లు అభివృద్ధి చెందుతున్నాయి. అయినప్పటికీ పట్టణ, గ్రామీణ ప్రాంతాల మధ్య డిజిటల్ వ్యత్యాసం ఇంకా ఉంది. సైబర్ సెక్యూరిటీ సవాళ్లు పెరుగుతున్నాయి. కొన్ని ప్రాంతాల్లో డిజిటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లోపాలు ఉన్నాయి. డిజిటల్ పరివర్తనను విజయవంతంగా సాధించడానికి, డేటా రక్షణ, సైబర్ సెక్యూరిటీ చట్టాలు, బలమైన వ్యవస్థలు అవసరం. ఇవి డిజిటల్ వ్యవస్థలను సురక్షితంగా, వేగవంతంగా, బాధ్యతాయుతంగా పనిచేయడంలో సహాయపడతాయి. అత్యాధునిక సాంకేతికతను ఉపయోగించి సమాచారాన్ని సమర్థవంతంగా నిర్వహించడం, ప్రాసెస్ చేయడం ద్వారా డిజిటలైజేషన్ సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను చేరుకోవడంలో కీలకమైన పాత్ర పోషిస్తోంది. •

# అభివృద్ధికి అక్షరాస్యత అత్యంత ఆవశ్యకం

**డి.జె.మోహన రావు**

ఒక దేశ అభివృద్ధికి అక్షరాస్యత అత్యంత అవశ్యకం. ఒక వ్యక్తి ఆర్థిక, సామాజిక, సాంఘిక అభివృద్ధి ఆ వ్యక్తి విద్యాస్థాయి మీద ఆధారపడి ఉంటుందనేది కాదనలేని నిజం. అభివృద్ధి చెందిన దేశాలలో ప్రజల అక్షరాస్యతా శాతం కచ్చితంగా అభివృద్ధి చెందుతున్న దేశాల ప్రజల అక్షరాస్యత కంటే ఎక్కువగానే ఉంటుంది. సమాజాన్ని మార్చే శక్తి కేవలం విద్యవలనే సాధ్యం. ఓ వ్యక్తి చదవగల రాయగల సామర్థ్యాన్ని అక్షరాస్యత అంటారు. ఒక వ్యక్తి ఉపాధిని నిర్ణయించడంలో ఏకైక అతిముఖ్యమైన అంశం.వీరికి సాధ్యమయ్యే వృత్తుల పరిధి చాలా విస్తృతమైనది. అత్యంత నైపుణ్యం కలిగిన అధిక చెల్లింపుతో కూడిన ఉద్యోగాలు కూడా అందుబాటులో ఉంటాయి. అల్ప అక్షరాస్యత ఉన్న వారికి ఎంపికలు చాలా పరిమితంగా ఉంటాయి. వీరికి నైపుణ్యం లేని కనీస వేతన ఉద్యోగాలు కూడా పొందడం కష్టం. మానవులలో సరైన సామాజిక, వ్యక్తిగత అభివృద్ధి అక్షరాస్యతపై ఆధారపడి ఉంటుంది. ప్రాథమిక అక్షరాస్యత సామర్థ్యాలు ప్రజలు వారిమొత్తం జీవన ప్రమాణాలను పెంచడం ద్వారా వారి జీవితాలను మార్చుకునేలా చేస్తాయి. అక్షరాస్యులు సాధారణంగా అధిక ఆదాయాన్ని, మెరుగైన ఆరోగ్యాన్ని కలిగి ఉంటారని, అదనంగా తక్కువ అక్షరాస్యత ఉన్న సమాజాలలో మహిళల పట్ల ప్రతికూల వైఖరి ఎక్కువగా ఉందని ఐక్యరాజ్యసమితి పేర్కొనడం ఇక్కడ మనం గమనించవలసిన విషయం. వరల్డ్ పాపులేషన్ రెవ్యూ ప్రకారం ప్రపంచంలో కనీసం 15యేళ్లు నిండిన స్త్రీ, పురుషులందరి అక్షరాస్యత రేటు 86.3శాతం పురుషులలో అక్షరాస్యత రేటు 90 శాతం ఉండగా, స్త్రీలలో కొంచెం తక్కువగా 82.7శాతంగా ఉంది. అయితే దేశానికి, దేశానికి భారీ తేడాలు ఉన్నాయి. అభివృద్ధి చెందిన దేశాలలో దాదాపు 96 శాతం లేదా అంతకంటే ఎక్కువ వయోజన అక్షరాస్యత రేటును కలిగి ఉండగా దీనికి విరుద్ధంగా తక్కువ అభివృద్ధి చెందిన దేశాలు సగటుఅక్షరాస్యత రేటు 65శాతంమాత్రమే. అక్షరాస్యతలో లింగ అంతరం కూడాఉంది. ప్రపంచవ్యాప్తంగా దాదాపు 78.1 కోట్ల మందిలో ప్రాథమిక అక్షరాస్యత నైపుణ్యాలు యునెస్కో అంచనావేసింది. ఐదుగురు పెద్దలలో ఒకరు ఇప్పటికీ నిరక్షరాస్యులు. వీరిలో దాదాపు మూడింట రెండువంతుల మంది స్త్రీలు. తక్కువ అభివృద్ధి చెందిన దేశాలలో ఈ అసమానత ప్రత్యేకంగా గమనించవచ్చు.



పురుషులు పనికి వెళ్లేటప్పుడు మహిళలు తరుచుగా ఇంట్లోనే ఉండి ఇల్లు, పిల్లలను చూసుకోవాలని భావిస్తున్నారు. కొవిడ్ మహమ్మారి పరిణామాలు ఈ సమస్యలను మరింత దిగజార్చాయి.రష్యా, పోలాండ్, ఉక్రెయిన్, ఉజ్బెకిస్థాన్, కజికిస్థాన్, క్యూబా, తజికిస్థాన్, అజర్‌బైజాన్, బెలారస్, కిర్గిజస్థాన్ దేశాలు శత శాతం అక్షరాస్యతను కలిగి ఉండగా చాడ్ (27శాతం) మాలి (31శాతం) బుర్కినా ఫాసో (34 శాతం), దక్షిణ సూడాన్ (35శాతం),అఫ్ఘానిస్థాన్ (37శాతం), సెంట్రల్ ఆఫ్రికన్ రిపబ్లిక్ (37శాతం) నైజర్ (38శాతం), సోమాలియా (41శాతం), గినియా (45 శాతం), బెనిన్ (47శాతం) దేశాల్లో తక్కువ అక్షరాస్యత ఉంది. అత్యల్ప అక్షరాస్యత కలిగిన దేశాలు చాలా వరకు దక్షిణాసియా, పశ్చిమాసియా, సబ్‌సహారా ఆఫ్రికాలో ఉన్నాయి. నేషనల్ స్టాటిస్టికల్ ఆఫీస్ వారు విడుదలచేసిన డేటా ప్రకారం 2021 నాటికి మనదేశ సగటు అక్షరాస్యత 77.70శాతంగా ఉంది. ఇందులో పురుషుల వాటా 84.70 శాతం కాగా స్త్రీలు 70.30 శాతంగా ఉన్నారు. 2019-21లో జాతీయ ఐదవ కుటుంబ ఆరోగ్య సర్వే వెల్లడించిన గణాంకాలు 15నుండి49మధ్య వయస్సు పురుషులలో 87.4శాతం, మహిళలలో 71.5 శాతం అక్షరాస్యత ఉందని చెప్తున్నాయి. 2011జనాభా లెక్కలు దేశ మొత్తం జనాభాలో 76.34 కోట్లమంది అక్షరాస్యులు ఉన్నారని నివేదించింది. వీరిలో పురుషులు 43.46 కోట్లు. కాగా మహిళల 32.8శాతం కోట్లమంది ఉన్నారు.దేశ అక్షరాస్యతా శాతం 72.9శాతం, వీరిలో పురుషుల అక్షరాస్యత 80.89 శాతం, స్త్రీల అక్షరాస్యత 64.64 శాతం. ఇది జాతీయ స్థాయిలో 16.25 శాతం పాయింట్లు లింగ వ్యత్యాసాన్ని సూచిస్తుంది. గ్రామీణ ప్రాంతాలలో 73.5శాతం, పట్టణ ప్రాంతంలో 87.7 శాతంగా ఉంది. గ్రామీణ ప్రాంతంలో 20.9శాతం ప్రాథమిక స్థాయి,17.2శాతం అప్పర్ ప్రైమరీ, 24.9శాతం హైయర్ సెకండరీ, 5.7 శాతం గ్రాడ్యుయేషన్ చదివిన వారున్నారు. ఇదే పట్టణ ప్రాంతాలలో తీసుకుంటే ప్రాథమికస్థాయి 14.7శాతం, ఉన్నతస్థాయి14శాతం, సెకండరీ స్థాయి 35.8శాతం గ్రాడ్యుయేషన్ స్థాయి 21.7శాతం చదివినవారు ఉన్నారు. రాష్ట్రాల వారిగా చూసుకుంటే కేరళ 96.2శాతంతో అత్యధిక అక్షరాస్యత కలిగిన రాష్ట్రంగానూ, ఆంధ్రప్రదేశ్ 66.4 శాతంతో చివరన ఉంది. ఆంధ్రప్రదేశ్‌లో పురుషుల అక్షరాస్యత రేటు 73.4 శాతం స్త్రీల అక్షరాస్యత రేటు 59.5 శాతంగా నమోదు చేయబడింది. తెలంగాణలో సగటు అక్షరాస్యత72.8శాతం వీరిలోపురుషుల అక్షరాస్యత 80.5శాతం, మహిళల అక్షరాస్యత 65.1శాతంగా ఉంది. •

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# రాష్ట్రపతి, ప్రధాని జోక్యానికి వైద్యుల లేఖ

## కోల్‌కతా వైద్యుల నిరవధిక ఆందోళన



**కోల్‌కత్తా, సెప్టెంబరు 13:** ట్రైనీడాక్టర్ హత్యాచారం ఘటనపై తీవ్రనిరసనలు వ్యక్తంచేస్తూ నిరవధిక ఆందోళనలుచేస్తున్న వైద్యులు, సిబ్బంది రాష్ట్రపతి ద్రౌపది ముర్మ, ప్రధాని నరేంద్రమోడీలకు జోక్యం చేసుకోవాలంటూ లేఖ రాసారు. ముందురోజు చర్చలకు మేం సిద్ధమేనని చెప్పిన వైద్యులు చర్చలను ప్రత్యక్షప్రసారం చేయాలని డిమాండ్ చేసారు. 30 మంది వస్తామని చెప్పినా ప్రభుత్వం 15 మందికి మాత్రమే అనుమతించడంతో చివరకు వైద్యులు సైతం అంగీకరించి ప్రత్యక్షప్రసారంపై మొండిపట్టు పట్టారు. ముందురోజు రెండుగంటలపాటు సమావేశం హాలులో ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఒక్కరే కూర్చుని వేచి చూసారు. కావాలనే కుట్రలు పన్నుతున్నారని, ఇదంతా తెరవెనుక కొన్ని శక్తులుండి నడిపిస్తున్నాయని మమతా ధ్వజమెత్తారు. ముఖ్యమంత్రి పదవి తనకు ముఖ్యం కాదని, రాష్ట్రప్రజల సంక్షేమం కోసం ఈ కుర్చీని వదులుకునేందుకు తాను సిద్ధమేనని బహిరంగ ప్రకటన చేసిన తర్వాత కూడా వైద్యులు తమ ఆందోళనను విరమించకుండా కొనసాగించడంపై టిఎంసి కేడర్‌లో ఆగ్రహావేశాలు వ్యక్తం అవుతున్నాయి. అంతేకాకుండా ఇపుడు రాష్ట్రపతి, ప్రధాన మంత్రులకు డాక్టర్లు లేఖలు రాయడంపైనా టిఎంసి మండిపడుతోంది. చర్చలకు మేం సిద్ధమని చెప్పి మాటమారుస్తున్నారన్న వాదన బలంగా వస్తోంది. నాలుగుపేజీల లేఖలో డాక్టర్లు మీముందుకు మా సమస్యలు తెస్తున్నామని, దేశ ప్రధానిగా మీరే న్యాయం చేయాలంటూ వారు లేఖలో పేర్కొన్నారు. హెల్త్‌కేర్ నిపుణులు బెంగాల్‌ప్రభుత్వ పరిధిలో నిర్భయంగా విధులు నిర్వహించలేనిపరిస్థితులు తలెత్తాయని వారు లేఖలో వివరించారు. రాష్ట్రపతి ప్రధానమంత్రితోపాటు ఉపరాష్ట్రపతి జగదీప్ ధంకర్; ఆరోగ్యశాఖ మంత్రి జెపినడ్డాలకు సైతం లేఖలు రాసారు. సంస్థాగతంగా కూడా మాకు హెచ్చరికలు ఎదురవుతున్నాయని, బెదిరింపులు వస్తున్నాయని, హింస విధ్వంసం వంటివి తమ నిరసనలపై జరుగుతున్నాయని వారు పేర్కొన్నారు. అంధకారంలో ఉన్న తామంతా మీ జోక్యంతోనే వెలుతురు చూడగలుగుతామని వారు విశ్వాసం ప్రకటించారు. కాగా కోల్‌కత్తా సంఘటనపై రాష్ట్రపతి ద్రౌపది ముర్మకూడా గతంలో స్పందించారు. ఇలాంటిఘోరమైన సంఘటనను చూసి చలించిపోయానని నిర్భయ సంఘటన జరిగి 12 ఏళ్ల తర్వాత కూడా ఇప్పటికీ లెక్కలేనని అత్యాచారాలు నమోదవుతున్నాయని ఆమె ఆందోళన వ్యక్తం చేసారు. వీటన్నింటినీ కట్టడిచేసేందుకు కఠిన యంత్రాంగం అవసరమన్నారు. ఇదిలా ఉంటే రెండు గంటలపాటు వేచి ఉన్నప్పటికీ వైద్యులు రాకపోవడంపై మమతా బెనర్జీ తీవ్రంగా పరిగణించారు. వారికి బయటినుంచి సూచనలు అందుతున్నాయని, ముగ్గురిలో ఇద్దరు బయటి సూచనలను పాటిస్తూ విధులకు ఆటంకం కలిగిస్తున్నారన్నారు. మాకు అన్నీ తెలుసునని, అన్నీ చూసామని మీడియా మిత్రులుసైతం రికార్డు చేసారని మమతా బెనర్జీ అన్నారు.

# హత్యాచార నిందితునికి నార్కో పరీక్ష?

## కోల్‌కతా వైద్యురాలి కేసు



**కోల్‌కతా, సెప్టెంబరు 13:** దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన కోల్‌కతా వైద్యురాలిపై హత్యాచార ఘటనలో దర్యాప్తు మరో మలుపు తిరిగింది. ఈ కేసులో ప్రధాన నిందితుడు సంజయ్ రాయ్‌కి నార్కో అనాలసిస్ పరీక్ష నిర్వహించాలని సిబిఐ భావిస్తోంది. ఇందుకు అనుమతి కోరుతూ ఇప్పటికే సిబిఐ అభ్యర్థన దాఖలు చేసినట్లు సంబంధిత అధికారి ఒకరు వెల్లడించారు. ఈ కేసులో నిందితుడికి ఇప్పటికే పాలీగ్రాఫ్ పరీక్ష నిర్వహించిన సంగతి తెలిసిందే. అందుకు సంబంధించిన లై డిటెక్టర్ పరీక్ష వివరాలను అధికారులు గోప్యంగా ఉంచారు. అయితే అందులో సంజయ్ తాను ఏ తప్పు చేయలేదని చెప్పినట్లు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ కొన్ని ఆంగ్ల మీడియాలో కథనాలు వచ్చాయి. తాను వెళ్లేసరికే ఆ వైద్యురాలు చనిపోయి ఉందని, తాను భయంతో పారిపోయానని అతడు చెప్పినట్లు తెలుస్తోంది. దీంతో నిజనిర్ధారణ కోసం అతడికి నార్కో పరీక్షలు నిర్వహించాలని సిబిఐ భావిస్తున్నట్లు సదరు అధికారి పేర్కొన్నారు. సంజయ్ రాయ్‌తో పాటు ఈ కేసులో అరెస్టయిన ఆర్‌జి కర్ మెడికల్ కాలేజీ మాజీ ప్రిన్సిపల్ సందీప్ ఘోష్, బాధితురాలిపై హత్యాచార ఘటన చోటుచేసుకున్న రోజు డ్యూటీలో ఉన్న మరో నలుగురు వైద్యులు, మరో సివిల్ వాలంటీర్‌కు ఇటీవల పాలిగ్రాఫ్ పరీక్షలు నిర్వహించారు. నార్కో అనాలసిస్ అనేది గ్రీకు పదమైన నార్కో నుంచి వచ్చింది. ఈ పరీక్షలో భాగంగా వ్యక్తి శరీరంలోకి ఓ ఔషధాన్ని ఎక్కిస్తారు. దీన్నే ట్రూత్ సీరం అని కూడా అంటారు. ఆ వ్యక్తి వయసు, ఆరోగ్యం, భౌతిక స్థితి ఆధారంగా ఔషధ డోసును ఇస్తారు. ఇది ఇచ్చిన కొన్ని సెకన్లలోనే ఆ వ్యక్తి స్పృహ కోల్పోతాడు. ఈ సమయంలో వ్యక్తి నాడీ వ్యవస్థను పరమాణు స్థాయిలో ప్రభావితం చేస్తారు. ఆ సమయంలో దర్యాప్తు అధికారులు అడిగే ప్రశ్నలకు నిందితుడు తేలికగా సమాధానాలు వెల్లడిస్తాడు. స్పృహలో ఉన్నప్పుడు చెప్పని విషయాలను స్వేచ్ఛగా బహిరంగపరుస్తాడు. ఆ సమయంలో అతడి పల్స్, బిపిని నిపుణులు అనుక్షణం పర్యవేక్షిస్తారు. ఒకవేళ అవి పడిపోతున్నట్లు గ్రహిస్తే వెంటనే నిందితుడికి ఆక్సిజన్ అందిస్తారు. పాలిగ్రాఫ్, నార్కో అనాలసిస్ టెస్టులకు ఆ వ్యక్తి అంగీకారం తప్పనిసరి.

# రిజర్వేషన్ల ఎత్తివేత యోచన కాంగ్రెస్ నేత రాహుల్‌దే

## కేంద్రమంత్రి అర్జున్‌రామ్ మేఘ్వాల్




**జైపూర్, సెప్టెంబరు 13:** కాంగ్రెస్ ఎంపి, లోక్‌సభ విపక్ష నేత రాహుల్‌గాంధీ విదేశీ పర్యటనలకు వెళ్లినప్పుడు భారత్ గురించి చెడుగా మాటాడటం అలవాటుగా మారిందని కేంద్రమంత్రి అర్జున్‌రాం మేఘ్వాల్ ఆరోపించారు. ఎన్నికల కమిషన్ వంటి రాజ్యాంగ వ్యవస్థలను కూడా ఆయన తూలనాడుతుంటారని అన్నారు. కేంద్ర మంత్రి శుక్రవారం రాజస్థాన్‌లోని దౌనాలో మీడియా ప్రతినిదులతో మాట్లాడారు. ఎన్నికలు సజావుగా జరగని పక్షంలో విపక్షాలకు అన్ని సీట్లు ఎలా వచ్చాయని ప్రశ్నించారు. బిజెపి రిజర్వేషన్లను తొలగించేందుకు కుట్ర చేస్తోందని ఆరోపిస్తూ ఎస్సీ, ఎస్టీ, బిసి వర్గాల ప్రజల్లో రాహుల్‌గాంధీ గందరగోళం సృష్టించారని దుయ్యబట్టారు. అసలు రిజర్వేషన్లను తొలగించాలనే ఆలోచన రాహుల్‌గాంధీ మెదడులో ఉందనే విషయం ఇప్పుడు వెల్లడైందని మంత్రి పేర్కొన్నారు. కాగా, రిజర్వేషన్ల తొలగింపుపై కాంగ్రెస్ ఎంపి, లోక్‌సభ విపక్ష నేత రాహుల్ గాంధీ వ్యాఖ్యలను బిజెపి ఎంపి తేజస్విసూర్య తప్పుపట్టారు. తేజస్వి బెంగళూరులో శుక్రవారం మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. రిజర్వేషన్ల తొలగింపుపై రాహుల్ వ్యాఖ్యలు ఆందోళనకరమని చెప్పారు. రాహుల్‌గాంధీ ఎవరెవరితో సమావేశమవుతున్నారో చూస్తే విస్మయం కలుగుతున్నదన్నారు. భారత్ వ్యతిరేకి ఇల్హార్ ఒమర్‌తో రాహుల్ భేటీ అయ్యారని, ఖలిస్తాన్, పాకిస్థాన్, చైనా, బంగ్లాదేశ్ ఏజెంట్లతో ఆయన సమావేశాలు నిర్వహిస్తున్నారని వెల్లడించారు. రాహుల్‌గాంధీ ఓ రోజు ఉగ్రవాదులతో సమావేశమైనా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదని అన్నారు. కాగా, కాంగ్రెస్ ఎంపి, లోక్‌సభ విపక్ష నేత రాహుల్ గాంధీ అమెరికా పర్య టనలో కేంద్రప్రభుత్వం సహా బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్‌లక్ష్యంగా విమర్శలు గుప్పించడం పట్ల కాషాయ నేతలు భగ్గు మన్నారు. విదేశీ గడ్డపై దేశాన్ని అవమా నించడం రాహుల్‌కు అలవాటుగా మారిందని మండిపడుతున్నారు. ఇక రాహుల్ వ్యాఖ్యలపై బిజెపి ఎంపి దినేష్ శర్మ స్పందిం చారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు భారత్ ఎకా నమీ ప్రపం చంలో 11వ స్థానంలో ఉండగా ప్రస్తుతం భారత్ ప్రపంచంలోనే అతిపెద్ద 5వ ఎకానమీగా ఎదిగిందని అన్నారు.

# పంజాబ్‌లో డ్రగ్ ఇన్‌స్పెక్టర్ అరెస్టు

## రూ.1.49 కోట్ల నగదు, 260 గ్రాముల బంగారం స్వాధీనం

## ఏడు కోట్లకుపైబడిన నగదు ఉన్న 24 బ్యాంకు ఖాతాల స్తంభన



**చండీఘర్, సెప్టెంబరు 13:** పంజాబ్‌పోలీస్ విభాగంలోని యాంటి నార్కోటిక్స్ టాస్క్‌ఫోర్స్ విభాగం డ్రగ్‌ఇన్‌స్పెక్టర్ శిశన్ మిట్టల్‌ను అరెస్టు చేసింది. అనరకమ ఫార్మాక్యూటికల్స్, మెడికల్ స్టోర్స్‌కు సంబంధించి ఆయనకు ఉన్న సంబంధాలపై దర్యాప్తుచేసిన ఎఎన్‌టిఎఫ్ ఆతడిని అరెస్టుచేయడంతోపాటు ఆయననుంచి 1.49 కోట్ల నగదు, 260 గ్రాముల బంగారం, ఇతర విదేశీ కరెన్సీ, 24 బ్యాంకు ఖాతాలను స్తంభింపచేసింది. అలాగే ఈ బ్యాంకు ఖాతాల్లో 7.09 కోట్లు నగదు ఉన్నట్లు కూడా గుర్తించింది. అక్రమ ఫార్మా సంస్థలకు డ్రగ్ స్మగ్లింగ్‌లో సహకరిస్తున్నట్లు ఆయనపై అభియోగాలున్నాయి. అలాగే డ్రగ్స్‌ద్వారా వచ్చిన సొమ్మును బినామీ ఖాతాలకు మళ్లించి మనీలాండరింగ్‌కు పాల్పడినట్లు తెలిపారు. వారి కుటుంబీకులు, బంధువుల పేరిట బినామా ఖాతాలకు మళ్లించాడన్న ఆరోపణలు ఉన్నాయి. శిషన్ మిట్టల్‌ను అరెస్టుచేయడంద్వారా పోలీసులు 1.49 కోట్ల నగదు, 260 గ్రాముల బంగారం, విదేశీ కరెన్సీని స్వాధీనం చేసుకున్నారు. వీటికితోడు 24 బ్యాంకుఖాతాల్లో కూడా 7కోట్లకు పైబడి నగదు ఉన్నట్లు గుర్తించి ఖాతాలను స్తంభింపచేసారు. మొహాలిలోని సాస్ నగర్ ఏరోసిటినుంచి శిశన్ మిట్టల్‌ను అరెస్టు చేసినట్లు ఎఎన్‌టిఎస్ అధికారులు తెలిపారు. పంజాబ్ డిజిపి గౌరవ్ యాదవ్ మాట్లాడుతూ అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం సాయంతో పోలీసు టీమ్‌లు ఎఎన్‌టిఎఫ్ మొత్తం ఈ కేసును దర్యాప్తుచేసాయని అన్నారు. పంజాబ్, హర్యానా, చండీఘర్‌లలో నిర్వహించిన దాడుల్లో ఈమొత్తం బయటపడిందని డిజిపి చెప్పారు. మరో రెండు బ్యాంకు లాకర్లను కూడా స్వాధీనం చేసుకున్నట్లు ఆయన వెల్లడించారు. డ్రగ్ స్మగ్లర్లతో ఈ ఇన్‌స్పెక్టర్‌కు నిరంతర సంబంధాలున్నాయని, జైళ్లలో ఉన్నవారినుంచి కూడా సంబంధాలున్నాయని, వారి డ్రగ్‌నెట్‌వర్క్‌ను బయటి ప్రాంతంలో విస్తరించేందుకు సహకరించాడని డిజిపి చెప్పారు. ప్రభుత్వ అనుమతులు లేకుండా తరచూ విదేశాలకు వెళుతుండేవాడని, ఇందుకోసం ఎక్స్ ఇండియా శెలవును వినియోగించేవాడని తెలిపారు. అరెస్టుకాకుండా ముందస్తు బెయిల్‌కు దరఖాస్తుచేసుకున్నాడని, సెషన్స్ కోర్టు ఆతని ముందస్తుబెయిల్‌ను తిరస్కరించిందని అన్నారు. కేసు వివరాలను స్పెషల్ డిజిపి కులదీప్‌సింగ్ వెల్లడించారు. బంగారం, నగదుతోపాటు 515 యుఎఇ దిర్‌హమ్‌లను కూడా స్వాధీనంచేసుకున్నారు. అంతేకాకుండా ఈ అక్రమార్జనలతో ఆస్తులుకూడబెట్టుకున్నాడని తేలింది. జిరాక్‌పూర్‌లో రెండుకోట్ల విలువైన ఫ్లాట్లు, దబ్వాలిలో 40 లక్షల విలువైన ఫ్లాట్‌కూడా ఉందని తెలిపారు. భారతీయ న్యాయసంహిత పరిధిలోరనిసెక్షన్ 111, సెక్షన్ 59, సెక్షన్ 29ల పరిధిలోకేసు నమోదుచేసినట్లు తెలిపారు. ఎన్డీపిఎస్ చట్టంలోని వివిధ సెక్షన్ల కింద కూడా కేసులు నమోదయ్యాయి. ఆరోపణలు రుజువయితే కఠిన కారాగారశిక్ష ఉంటుంది.

## రేషన్ కుంభకోణంలో ఇడి దాడులు

**కోల్‌కత్తా, సెప్టెంబరు 13:** పశ్చిమబెంగాల్‌లో తలెత్తిన రేషన్ కుంభకోణానికి సంబంధించి ఈడీ అధికారుల బృందాలు ఏకకాలంలో విభిన్న ప్రాంతాల్లో దాడులునిర్వహించారు. ఈడీ అధికారులు రేషన్ షాపు ట్రేడర్లు, ఫుడ్ ఇన్‌స్పెక్టర్ల నివాసాలు, ఒక సహకార బ్యాంకు బ్రాంచిలలో సోదాలు నిర్వహించారు. జోయ్‌నగర్, దేగంగా, కల్యాణి, బసంతి ప్రాంతాల్లో ఈదాడులు ఎక్కువగా జరిగాయి. రేషన్ పంపిణీ వ్యవస్థలో కోట్లాది రూపాయలు కుంభకోణం జరిగిందని పేర్కొంటూ అందిన ఫిర్యాదులపై ఈడీ గత ఏడాది అక్టోబరులో ఆహార మంత్రి జ్యోతిప్రియ మాలిక్‌ను అరెస్టుచేసింది. గత జులైలో కూడా ఈడీ పది ప్రాంతాల్లో ఏకకాలంలో దాడులు నిర్వహించారు. షేక్ షాజహాన్, బకిబుర్ రహమాన్, అనిసుర్‌రహమాన్, బారిక్ బిశ్వాస్ అందరిఇళ్లలోను దాడులుసోదాలు నిర్వహించింది. వీరంతా కూడా మంత్రి మాలిక్‌కు సన్నిహిత సహచరులేనని తేలింది.

# దిగిరానున్న పెట్రో,డీజిల్ ధరలు




**న్యూఢిల్లీ, సెప్టెంబరు 13:** ప్రపంచ ఇంధన మార్కెట్‌లో ముడిచమురుధరలు తగ్గుతుండటంతో దేశీయ మార్కెట్లలో పెట్రోడీజిల్‌ధరలు కూడా తగ్గుతాయని నిపుణులు అంచనాలు వేస్తున్నారు. ఇంధన శాఖ కార్యదర్శి పంకజ్‌జైన్ కూడా ఇదే సంకేతాలిచ్చారు. నిన్నమొన్నటి వరకూ బ్యారెల్‌ముడిచమురు 80 డాలర్లకంటే ఎక్కువగా ఉండేంది. గతంలో 112 డాలర్లు కూడా నడిచిన సందర్భాలున్నాయి. అటువంటిది ఇపుడు బ్యారెల్‌ముడిచమురు 70నుంచి 72 డాలర్లవద్దనే ధరలు కొనసాగుతున్నాయి. 2021 డిసెంబరు తర్వాత బ్యారెల్‌ముడిచమురుధరలు 70డాలర్ల దిగువకు చేరుతున్నట్లు అంచనాలున్నాయి. రష్యానుంచి తక్కువధరకు వస్తున్నందున భారత్ మరింత ఎక్కువ దిగుమతులు చేసుకుంటున్నట్లు జైన్ తెలిపారు. పరిస్థితి ఇదేవిధంగా మరికొన్నిరోజులు కొనసాగితేదేశంలో పెట్రోలు, డీజిల్‌దరలు తగ్గుతాయని పెట్రోలియం, నేచురల్ గ్యాస్‌శాఖ కార్యదర్శి పంకజ్‌జైన్ తెలిపారు. అంతర్జా తీయ మార్కెట్లలో చమురు ధరలు తగ్గడానికి ప్రధాన కారణం చాలా దేశాల్లో ఏర్పడిన ఆర్థిక మందగమనమే. అయితే తగ్గుతున్న ధరలను దృష్టిలో ఉంచుకుని ఎపెక్ ప్లస్ దేశాలు చమురు ఉత్పత్తిని తగ్గించాలని నిర్ణయించాయి. అయితేభారత్ మాత్రం ఉత్పత్తిని పెంచాలనే కోరుకుంటున్నది. ఇటీవలికాలంలోనే భారత్ ఎక్కువగారష్యానుంచి ముడిచమురును దిగుమతిచేసుకుంటున్నది. రష్యా తర్వాత ఇరాక్, సౌదీ అరేబియానుంచే ఎక్కువ దిగుమ తులున్నాయి. చమురు దిగుమతుల్లో భారత్ ప్రపంచంలోనే మూడో అతిపెద్ద దేశంగా నిలిచింది. దేశంలోని మొత్తం చమురు వినియోగంలో 80శాతం విదేశాలనుంచి దిగుమతి అవుతున్నదే కావడం గమనార్హం.



# సిక్కు అల్లర్ల కేసులో నిర్దోషిని

## కాంగ్రెస్ నేత జగదీశ్ టైట్లర్

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 13:** దేశ రాజధాని ఢిల్లీలో 1984లో జరిగిన సిక్కు వ్యతిరేక అల్లర్లకు మరింత ఆజ్యం పోసినట్లు కాంగ్రెస్ నేత జగదీశ్ టైట్లర్‌పై ఆరోపణలు ఉన్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో గురుద్వార్ వద్ద జరిగిన మూడు హత్యలు, అల్లర్లతో తనకు ఎలాంటి సంబంధం లేదని టైట్లర్ కోర్టుకు తెలిపారు. ఈ కేసు విచారణ ప్రారంభం కావడానికి 40 ఏళ్లు పట్టింది. ఇది చాలా దురదృష్టకరం. ఒక శక్తిమంతమైన వ్యక్తి వ్యవస్థ మొత్తాన్ని ఎలా నిర్వీర్యం చేయగలరు అనేందుకు ఇదే నిదర్శనం. త్వరలో విచారణ ముగిసి నిందితులకు జైలుశిక్ష పడుతుంది అని అడ్వకేట్ హర్విందర్ సింగ్ పూల్కా విలేకరులతో పేర్కొన్నారు. ఈ కేసు తదుపరి విచారణను కోర్టు అక్టోబరు 3కు వాయిదా వేసింది. ఇందిరాగాంధీ హత్యానంతరం 1984లో సిక్కులకు వ్యతిరేకంగా అల్లర్లు చెలరేగాయి. అయితే కాంగ్రెస్ నేత జగదీష్ టైట్లర్ అల్లరిమూకలను రెచ్చగొట్టినట్లు ఆరోపణలున్నాయి. సిబిఐ దాఖలు చేసిన చార్జిషీటులో సైతం ఇదే పేర్కొంది. అల్లర్ల సమయంలో టైట్లర్ గురుద్వార్ సమీపంలోని అల్లరిమూకలను రెచ్చగొట్టారని దీంతో వారు గురుద్వార్‌కు నిప్పు పెట్టడంతో పాటు ముగ్గురు సిక్కులను హత్య చేసినట్లు సిబిఐ చార్జిషీటులో వెల్లడించింది. ఇక ప్రత్యక్ష సాక్షులు ఇచ్చిన వాంగ్మూలంలోనూ ఇదే విషయం స్పష్టమైంది. దీంతో ఆయనపై అభియోగాలు మోపేందుకు తగిన ఆధారాలు ఉన్నాయని కోర్టు భావించింది. దీంతో రెండు వారాల క్రితం అభియోగపత్రాలు దాఖలు చేయాలని ఆదేశించింది.

# 50 మందిని మోసగించిన కేసులో.. నిత్యపెళ్లి కూతురుకు మద్రాస్ హైకోర్టు బెయిల్

**చెన్నై, సెప్టెంబరు 13:** పెళ్లి పేరుతో సుమారు 50 మందిని మోసగించిన కేసులో అరెస్టయిన ఈరోడ్ జిల్లాకు చెందిన యువతి సంధ్యకు మద్రాసు హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. తిరుప్పూరు జిల్లా తారాపురానికి చెందిన మహేష్ అరవింద్ అనే యువకుడు ఆన్‌లైన్‌లో వధువు కోసం అన్వేషిస్తుండగా సంధ్యతో పరిచయం ఏర్పడింది. ఆ తర్వాత వారు వివాహం చేసుకున్నారు. సంధ్యకు పెళ్లి సమయంలో మహేష్ అరవింద్ కుటుంబీకులు 12 సవర్ల నగలు కానుకగా ఇచ్చారు. కొద్దిరోజులపాటు సవ్యంగా సాగిన వీరి కాపురం ఉన్నట్టుండి మలుపు తిరిగింది. సంధ్య ఫోన్‌లో పలువురు యువకులతో అశ్లీలంగా తీసుకున్న ఫొటోలో కనిపించడంతో మహేష్ దిగ్భ్రాంతి చెందాడు. ఆ విషయమై ఇద్దరూ గొడపడ్డారు.
ఆ నేపథ్యంలో ఉన్నట్టుండి సంధ్య ఇంటి నుంచి పారిపోవడంతో మహేష్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. తిరుప్పూరు పోలీసుల విచారణలో సంధ్య పారిశ్రామికవేత్తలు, ఇంజినీర్లు సహా సుమారు 50 మందిని పెళ్లి చేసుకొని నగలు, నగదు దోచుకుని మోసగించినట్లు వెల్లడైంది. సంధ్యను అరెస్టు చేసి జైలుకు తరలించారు. ఈ నేపథ్యంలో ఆమె బెయిలు కోరుతూ హైకోర్టులో పిటిషన్ వేసింది. అందులో తనను అరెస్టు చేసి రెండు నెలలు గడిచినా పోలీసులు ఇంకా చార్జిషీటు దాఖలు చేయలేదని, ఈ కార ణంగా తనకు బెయిల్ ఇవ్వాలని కోరింది. ఆ పిటిషన్‌పై విచారణ జరిపిన న్యాయమూర్తి పి.ధనపాల్ ఆమెకు బెయిల్ మంజూరు చేశారు.



# కేదార్‌నాథ్‌లో చిక్కుకున్న తెలుగు యాత్రికులు

**డెహ్రాడూన్, సెప్టెంబర్ 13:** ఉత్తరాఖండ్‌లోని కేదారనాథ్‌లో తెలుగు యాత్రికులు చిక్కుకు న్నారు. ఈ నెల 11నుంచి వారు అక్కడే ఉండి పోయారు. ఎపి, తెలంగాణ నుంచి సదరన్ ట్రా వెల్స్ ద్వారా 18 మంది వెళ్లారు. కేదార్‌నాథ్ దర్శనం తర్వాత వీరిలో 14 మంది తిరుగు పయనమయ్యారు. నలుగురు మాత్రం అక్కడే చిక్కుకుపోయారు. వర్షాల వల్ల కొండచరియలు విరిగిపడడంతో కేదార్‌నాథ్, బద్రీనాథ్ మార్గంలో రాకపోకలు నిలిచిపోయాయి. ఈ క్రమంలో నిజామాబాద్‌కు చెందిన ఇద్దరు, విజయనగరానికి చెందిన ఇద్దరు యాత్రికులు కేదార్‌నాథ్‌లోనే చిక్కుకుపోయారు. వర్షాలు, తీవ్రమైన చలి కారణంగా ఇబ్బందులు పడుతున్నారు. ప్రతి కూల వాతావరణం కారణంగా అక్కడ హెలికాప్టర్ సర్వీసులను నిలిపివేశారు. కేదార్‌నాథ్‌లో చిక్కుకున్న ఎపి యాత్రికుల్ని సురక్షితంగా స్వస్థలాలకు తీసుకువచ్చేందుకు ఎపి మంత్రి నారాలోకేష్ చర్యలు చేపట్టారు. చిక్కుకుపోయిన తమను రక్షించాలంటూ పలువురు యాత్రికులు ఎక్స్ ద్వారా మంత్రిని కోరారు. భోజనం దొరకక తీవ్ర ఇబ్బందులు పడుతున్న తమను ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. వెంటనే స్పందించిన మంత్రి లోకేష్ ప్రభుత్వం తరఫున ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. అందరూ సురక్షితంగా ఎపికి తిరిగివచ్చేలా తాను బాధ్యత తీసుకుని దగ్గరుండి పర్యవేక్షిస్తానని హామీ ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వ పెద్దలతో మాట్లాడుతున్నామని, ఈ లోపు వారికి ఎటువంటి అనారోగ్య సమస్యలు తలెత్తకుండా ఉత్తరాఖండ్ ప్రభుత్వ సహకారాన్ని కోరామన్నారు. కేదార్‌నాథ్‌లో చిక్కుకున్న యాత్రికులు, వారి కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని సూచించారు. మరోవైపు కేదార్‌నాథ్‌లో చిక్కుకున్న యాత్రికులతో టిడిపి ఎంపి కలిశెట్టి అప్పలనాయుడు ఫోన్‌లో మాట్లాడారు. అధికారులతో మాట్లాడామని, ధైర్యంగా ఉండాలని భరోసా ఇచ్చారు. అక్కడి నుంచి సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుస్తామని చెప్పారు.

యాత్రికుల ఇబ్బందులపై కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు, ఎపి భవన్ రెసిడెంట్ కమిషనర్‌తో కలిశెట్టి మాట్లాడారు. వారిని రక్షించాలని రెసిడెంట్ కమిషనర్‌కు విజప్తి చేశారు. యాత్రికుల్లో పలువురు ప్రాణాపాయస్థితిలో ఉన్నారని, వారిని హెలికాప్టర్లలో తరలించాలని కోరారు.





# పోర్టుబ్లయర్ కొత్తపేరు 'శ్రీవిజయపురం'

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 13:** ఈశాన్యరాష్ట్రంలోని అండమాన్ నికోబార్ దీవుల రాజధాని పోర్టుబ్లయర్ పేరును మారుస్తూకేంద్రం నిర్ణయం తీసుకుంది. పోర్టుబ్లయిర్‌ను ఇకపై శ్రీవిజయపురంగా నామకరణంచేసినట్లుకేంద్ర హోం మంత్రి అమిత్‌షా తన సోషల్‌మీడియా ఎక్స్ ఖాతాలో వెల్లడించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సామ్రాజ్యవాద పాలకులమూలాలు ఇకపై కొనసాగకూడదన్న ధృక్పథంతో స్వతంత్ర భారతావనిలో ఈచరిత్రాత్మక కార్యాచరణ అమలుచేస్తున్నారని చెప్పారు. అందువల్లనే నేడు పోర్టుబ్లయర్‌ను శ్రీవిజయపురంగా నామకరణంచేస్తున్నట్లు తెలిపారు. స్వాతంత్ర్యోద్యమ చరిత్రలో బ్రిటిష్ సామ్రాజ్యవాద పాలకులనుంచి అండమాన్ నికోబార్ దీవులకు స్వాతంత్ర్యం లభించడం విజయంగా భావించి అందుకు గుర్తుగానే శ్రీవిజయపురంగా నామకరణం చేస్తున్నట్లు అమిత్‌షా వెల్లడించారు. స్వాతంత్రోద్యమ చరిత్రలో అండమాన్ నికోబార్ దీవులకు ప్రత్యేక ప్రాధాన్యత ఉంది. చోళరాజుల హయాంలో ఈ ప్రాంతాన్ని తమ నావికాదళ స్థావరంగా వినియోగించారని, ప్రస్తుతం వ్యూహాత్మక, అభివృద్ధి లక్ష్యాలకు ఈప్రాంతం వేదిక కానున్నదని అమిత్‌షా అన్నారు.

అంతేకాకుండా ఆజాద్ హింద్‌ఫౌజ్ వ్యవస్థాపకుడు నేతాజీ సుభాష్ చంద్రబోష్ దేశంలోనే మొట్టమొదటిసారిగా ఇక్కడ త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసారని, ఇక్కడి సెల్యులర్ జైలులోనే వీర్‌సావర్కర్, ఇతర స్వాతంత్ర్య ఉద్యమకారులు దేశ స్వాతంత్ర్యం కోసం జైలుజీవితం గడిపారని ఈ ప్రాంతానికి స్వాతంత్రోద్యమ చరిత్రతో ఎంతో అనుబంధం ఉందని అమిత్‌షా అన్నారు. అందువల్లనే బ్రిటిష్ కాలంనాటి పేర్లను తొలగించి ఈ చరిత్రాత్మక ప్రాంతానికి నిరంతరం గుర్తుండే విధంగా శ్రీవిజయపురం అని పేరు పెట్టారని హోంమంత్రి తెలిపారు.

# ఆరుగురు బ్రిటిష్ దౌత్యవేత్తలపై రష్యా వేటు



**మాస్కో, సెప్టెంబరు 13:** గూఢచర్యం ఆరోపణలతో మాస్కోలోని ఆరుగురు బ్రిటన్ దౌత్యవేత్తలను బహిష్కరించినట్లుగా రష్యా భద్రతాధికారులు తెలిపారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం బ్రిటన్ రాయబార కార్యాలయంలోని ఆరుగురు దౌత్యవేత్తలు రష్యాకు సంబంధించిన సైనిక, పాలనాపరమైన సమాచారాన్ని తమ శత్రు దేశాలకు చేరవేస్తున్నట్లుగా ఆధారాలు లభ్యమయ్యాయి. దీనివల్ల రష్యన్ ఫెడరేషన్ భద్రతకు ముప్పుపొంచి ఉన్నట్లుగా భావించి వెంటనే వారి అక్రిడిటేషన్లు రద్దు చేసినట్లు మాస్కో అధికారులు పేర్కొన్నారు. 'ఫెడరల్ సెక్యూరిటీ సర్వీసెస్ ఆఫ్ రష్యా బ్రిటిష్ ఎంబసీ రాజకీయ విభాగానికి చెందిన ఆరుగురు సభ్యులు గూడచర్యానికి పాల్పడినట్లుగా ఆధారాలు సమర్పించింది. అయితే ఇప్పటివరకు లండన్‌కు, రష్యాకు మధ్య ఉన్న స్నేహపూర్వక చర్యల కారణంగా వారిపై ఎటువంటి చర్యలు తీసుకోకుండా దౌత్యవేత్తలను బహిష్కరించాం' అని రష్యన్ అధికారులు పేర్కొన్నారు. ఈ విషయంలో ఇతర బ్రిటన్ దౌత్యవేత్తల ప్రమేయం ఉందని తెలిస్తే వారిని కూడా బహిష్కరిస్తామని పేర్కొన్నారు.

మాస్కోలోని బ్రిటిష్ రాయబార కార్యాలయం దౌత్య ఒప్పందాల గురించే కాక దేశానికి నష్టం కలిగించే గూఢచర్య కార్యకలా పాలకు పాల్పడుతుండటంతో పాటు దేశ ప్రజ లకు హాని కలిగించాలనే ఉద్దేశపూర్వక చర్యలకు ఒడిగడుతున్నట్లుగా రష్యా విదేశాంగ మంత్రిత్వ శాఖ అధికార ప్రతినిధి మరియా జఖరోవా ఆరోపించారు. అయితే ఈ ఆరోపణలపై మాస్కోలోని బ్రిటన్ రాయబార కార్యాలయం నుంచి ఎటువంటి స్పందన లేదు. స్పందించలేదు.
కాగా గూఢచర్యలం ఆరోపణలతో రష్యా రాయబార కార్యాలయంలోని రక్షణ వ్యవహారాలను పర్యవేక్షించే ఓ అధికారిని బ్రిటన్ ఇటీవల బహిష్కరించింది. తమ దేశంలో రష్యా నిఘా కార్యకలాపాలను ఈ అధికారి పర్యవేక్షిస్తున్నారని బ్రిటన్ హోంశాఖ కార్యాలయం తెలిపింది. ఈ వియంలో రష్యా రాయబారికి కూడా సమన్లు పంపి, ఇలాంటి చర్యలను ఉపేక్షించబోమని హెచ్చరించినట్లు ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి.

# 17 నుంచే పితృపక్ష కాలం

## అక్టోబరు 2వరకూ శ్రాద్ధక్రతువులకు మూలం



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 13:** హిందూ కేలండర్‌లో అత్యంత పవిత్ర దినాలుగా భావించే పితృపక్ష కాలం సమీపించింది. ఈ పక్షంరోజుల్లోనే కుటుంబంలోని దివంగత పెద్దలకు శ్రాద్ధక్రతువులు నిర్వహిస్తారు. ఈనెల 17వ తేదీనుంచి అక్టోబరు రెండోతేదీ బుధవారం వరకూ ఈ పితృపక్షకాలం కొనసాగుతుంది. పౌర్ణమి తిథి ఘడియలు పితృపక్ష ఆగమనానికి సూచకంగా భావిస్తారు. అలాగే అమావాశ్యతిథిని పితృపక్షం ముగుస్తున్నట్లు పరిగణిస్తారు. ఈకాలంలోనే శ్రాద్ధ క్రతువులు జరుగుతాయి. దివంగత పెద్దలకు ఆహారం, మంచినీరు, ప్రార్థనలు చేస్తారు. ఈ క్రతువులు నిర్వహించడంద్వారా తమ పూర్వీకుల ఆత్మలకు శాంతి చేకూరుతుందని భావిస్తారు. కుటుంబంలో పెద్దకుమారుడు లేదా ఆ కుటుంబంలోని పురుష సభ్యుడు ఈక్రతువులను నిర్వహిస్తారు. ఒక వ్యక్తి జన్మతహా పితృదోషం ఉన్నట్లు గుర్తిస్తే ఈ శ్రాద్ధ క్రతువులు నిర్వహిస్తే పోతుందని భావిస్తారు. నల్లనువ్వులతోకూడిన బియ్యంపిండి ఉండలుగా చేసి పిండప్రధానం చేస్తారు. నిరుపేదలకు అన్నదానం, నదీతీరాల్లో తర్పణాలు వంటివి చేస్తారు. ఈ సమయంలోనే జలం, నల్లనువ్వులను వదులుతారు. దీనితో పూర్వీకుల ఆత్మలకు శాంతి చేకూరుతుందని హిందూమతంలో ప్రగాఢ విశ్వాసం. సాంప్రదాయం ఆచారంగా వస్తోంది. 17వ తేదీ పూర్ణిమ శ్రాద్ధ, 18వన ప్రతిపాద శ్రాద్ధ, 19న ద్వితీయ శ్రాద్ధ, 20వ తేదీ తృతీయ శ్రాద్ధ, 21న చతుర్తిశ్రద్దలతోపాటు 21వ తేదీనే మహా భరణి, 22వ తేదీ పంచమి శ్రద్ధ, 23న షష్టిశ్రాద్ద, 23వతేదీనే సప్తమి శ్రద్ద, 24న అష్టమి శ్రాద్ధ, 25న నవమి, 26న దశమి, 27న ఏకాదశి శ్రాద్దతిథులుగా భావిస్తున్నారు. 29న ద్వాదశి శ్రాద్ధ, 29న మాఘ శ్రాద్ధ, అక్టోబరు ఒకటవ తేదీ మంగళవారం చాతుర్దశి శ్రాద్ధ, రెండవ తేదీ బుధవారం సర్వపిత్రు అమావాస్యలుగా ఉన్నట్లు పురాణ పండితులు పేర్కొంటున్నారు.

# టిడిపిలో చేరిన జగ్గయ్యపేట మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర



టిడిపి ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేష్ సమక్షంలో ఎంఎల్ఏ రాజగోపాల్, మాజీమంత్రి రఘురామ్ ఆధ్వర్యంలో టిడిపిలో చేరిన జగ్గయ్యపేట మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, ముగ్గురు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు.

**- ముగ్గురు వైఎస్సార్సీ కౌన్సిలర్లు కూడా**
**- టిడిపి కండువాలతో ఆహ్వానించిన నారా లోకేష్**
**- రాఘవేంద్రతోపాటు మరో ముగ్గురు వైఎస్సార్సీ కౌన్సిలర్లు**
**- టిడిపి హస్తగతమైన జగ్గయ్యపేట మున్సిపాలిటీ**

**జగ్గయ్యపేట, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త :** అసెంబ్లీ ఎన్నికల ఫలితాలతో ఆంధ్రప్రదేశ్‌లో బెబ్బతిన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి కోలుకోని రీతిలో గండ్లు పడుతున్నాయి. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మున్సిపాలిటీలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి శరాఘాతం తగిలింది. మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్రతోపాటు ముగ్గురు వైఎస్ఆర్‌సిపి కౌన్సిలర్లు ఉండవల్లిలో జాతీయ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేష్ సమక్షంలో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. మున్సిపాల్టీలో మొత్తం 31 మంది కౌన్సిలర్లు ఉండగా ఇంత వరకు వైఎస్ఆర్‌సిపికి 17 మంది, టిడిపికి 14 మంది కౌన్సిలర్లు ఉండేవారు. మారిన రాజకీయాలతో ప్రస్తుతం వైఎస్ఆర్‌సిపికి 13 మంది, టిడిపికి 18 మంది కౌన్సిలర్ల గణన చేరింది. రెండేండ్ల క్రితం పరిపాలనా పగ్గాలు చేపట్టిన వైఎస్ఆర్‌సిపి అధికార పక్షంగా ఇంత కాలం వ్యవహరించింది. 2024 అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు జగ్గయ్యపేటలోని ప్రధాన పార్టీలైన తెలుగుదేశం, వైఎస్ఆర్‌సిపిల మధ్య ఆధిపత్యపోరుకు దారితీసింది. ప్రభుత్వాన్ని కోల్పోవటంతోపాటు ఎంఎల్ఏ స్థానం కూడా జారవిడుచుకున్న వైఎస్ఆర్‌సిపికి మున్సిపల్ పాలకవర్గం మాత్రమే మిగిలింది. ఇప్పుడు అది కూడా లేకుండా పోయింది. సార్వత్రిక ఎన్నికలకు ముందే పలువురు కౌన్సిలర్లు, చైర్మన్ టిడిపిలో చేరబోతున్నారనే ప్రచారం జరిగింది. అయితే ఈవ్యూహం అమలు కాకుండా మాజీ ఎంఎల్ఏ సామినేని ఉదయభాను నాడు అడ్డుకున్నారు. ఇప్పుడు ఎలాంటి అధికారంలేని పార్టీని నమ్ముకుని ఉంటే పనులు జరుగవని అభివృద్ధి చెయ్యాలంటే అధికారపార్టీలో చేరటమే ఉత్తమని భావించిన చైర్మన్ రాఘవేంద్ర చేసిన ప్రయత్నం ఫలించింది. తన చైర్మన్ పదవికి భంగం కలుగకుండా సాంకేతికంగా ఇబ్బంది లేకుండా మెజార్టీ సభ్యులను కలిగి ఉండటం ద్వారా పనులు జరిపించుకోవచ్చునన్న ఆలోచనతో ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్, మాజీమంత్రి, ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షులు నెట్టెం రఘురామ్‌ల సహకారంతో చక్రం తిప్పారు. తనతోపాటు ముగ్గురు వైఎస్ఆర్‌సిపి కౌన్సిలర్లను టిడిపిలో చేరే వ్యూహం కార్యరూపం దాల్చింది.

జాతీయ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేష్ సమక్షంలో ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్, మాజీమంత్రి నెట్టెం రఘురామ్ ఆధ్వర్యంలో శుక్రవారం మున్సిపల్ చైర్మన్ రాఘవేంద్ర టిడిపిలో చేరారు. 31వ వార్డు కౌన్సిలర్ గింజుపల్లి వెంకట్రామయ్య, 7వ వార్డు కౌన్సిలర్ పూసపాటి సీతారావమ్మ, 23వ వార్డు కౌన్సిలర్ డి రమాదేవి టిడిపిలో చేరారు. అలాగే చైర్మన్ రాఘవేంద్ర తండ్రి, బులియన్ మర్చంట్ అసోసియేన్ నేత, పలు విద్యాసంస్థల నేత నరసింహారావు, ముగ్గురు కౌన్సిలర్లు తమ జీవిత భాగస్వాములతో టిడిపిలో చేరారు. కౌన్సిలర్ వెంకట్రామయ్య కుమారుడు శివ కూడా పార్టీలో చేరారు. వీరందరిని లోకేష్ పార్టీ కండువాలతో ఆహ్వానించారు. ఈసందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేనివిధంగా భారీ వర్షాలు కురిశాయని, ప్రభుత్వం అప్రమత్తంగా వ్యవహరించి బాధితులకు అండగా నిలిచిందని అన్నారు. వరదలోనూ బురద రాజకీయాలు చేస్తున్నారన్నారు.

# వరద బాధితులకు విరాళాలు

## ఎస్ఆర్ఎం భారీ విరాళం

**- సిఎం సహాయ నిధికి రూ.3కోట్ల చెక్కు అందజేత**



సీఎంను కలసి రూ.3కోట్ల విరాళాన్ని అందజేసిన ఎస్ఆర్ఎం ప్రెసిడెంట్ డాక్టర్ సత్యనారాయణన్ తదితరులు

**మంగళగిరి,ప్రభాతవార్త,సెప్టెంబర్ 13 :** రాష్ట్రంలో వరద బాధితుల సహాయార్థం ఆంధ్రప్రదేశ్ ఎస్ఆర్ఎం యూనివర్సిటీ చాన్సలర్ ఆచార్య పి.సత్యనారాయణన్ ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ.3కోట్ల విరాళాన్ని అందజేశారు. శుక్రవారం సాయంత్రం అమరావతి సచివాలయంలో ముఖ్యమంత్రి ని కలిసిన డాక్టర్ సత్యనారాయణన్ బృందం రూ.3కోట్ల చెకు ్కను సీఎంకు అందజేశారు.రాష్ట్రంలో వరద బాధితులకు బాసటగా రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సహాయ చర్యలు ప్రశంసనీయమని డాక్టర్ సత్యనారాయణన్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎస్ఆర్ఎం యాజమాన్యానికి కృతజ ్ఞతలు తెలిపారు.సీఎంను కలసిన వారిలో ఎస్ఆర్ఎం ట్రస్టీ బాలాజీ సత్యనారాయణన్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (రీసెర్చ్),ప్రొఫెసర్ డి.నారాయణరావు, రిజిస్ట్రార్ ఆర్.ప్రేమ్‌కుమార్ ఉన్నారు.

## రెవెన్యూ అధికారుల సంఘం విరాళం

**- రూ.1కోటి ముప్పై లక్షల విరాళం అంగీకార పత్రాన్ని సిఎం చంద్రబాబుకు అందజేత**
**- వరద సహాయక చర్యల్లో విఆర్‌ఒల శ్రమకు సిఎం అభినందనలు**

**విజయవాడ, సెప్టెంబర్ 13, ప్రభాత'వార్త' :** వరద బాధితుల సహాయార్థం ఏపి గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం రు.1కోటి ముప్పైలక్షల విరాళం అందించారు. శుక్రవారం సిఎం చంద్రబాబు నాయుడుకు ఈ మేరకు 15వేల మంది రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం తరపున అంగీకార పత్రంను ఈ మేరకు అందించారు. తమ వేతనం నుండి బేసిక్‌పే వేతనం కట్‌చేసేలా అంగీకార పత్రం అందిం చినట్లు సంఘం రాష్ట్ర అధ్యక్షులు భూపతిరాజు రవీంద్రరాజు, రాష్ట్ర ఉపాధ్యక్షులు మిరియాల లక్ష్మీనారాయణ ఇతర నేతలు వెల్లడించారు. ఈ సందర్భంగా సిఎం చంద్రబాబు నాయుడు విఆర్‌వోలు వరదబాధిత ప్రాంతాల్లో శ్రమించిన తీరును అభి నం దించారు. కార్య క్రమంలో కృష్ణాజిల్లా అసోసియేట్ అధ్యక్షులు శీలం నరసింహారావు, కృష్ణాజిల్లా ప్రచార కార్యదర్శి అల్లడ నళిని



సిఎం చంద్రబాబు నాయుడుకు విరాళం కోసం అంగీకారపత్రం అందిస్తున్న భూపతిరాజు రవీంద్రరాజు, విఆర్‌వో సంఘం నేతలు

## సిఎం చంద్రబాబుకు డోనేషన్లు అందిస్తున్న దాతలు

**విజయవాడ,సెప్టెంబరు13,ప్రభాతవార్త ప్రతినిధి:** విజయవాడలో వరద భాధితులను ఆదుకునేందుకు పలువురు ఉదారంగా విరాళాలు అందిస్తున్నారు.వారిలో రాష్ట్రేతరులు, ఎన్ఆర్ఐలు ఉన్నారు. భాష్యం పేరమ్మ చారిటబుల్ ట్రస్టు తరపున బాష్యం రామకృష్ణ రూ.4కోట్లు,. ఆంధ్రప్రదేశ్ రైస్ మిల్లర్ల సంఘం రూ.రెండు కోట్లు, డెక్కఫైన్ కెమికల్స్ కెవిఎల్పీ డైరెక్టర్ కెవిఎల్పీ రాజు డైరెక్టర్,ప్రెసిడెంట్ ఏఎన్‌వీరారెడ్డి రూ.50లక్షలు, బెకామ్ ఇంజినీరింగ్ అధినేత బొల్లినేని కృష్ణమోహన్ రూ.1.25కోట్లు, ఎన్‌జిరంగా విశ్వవిద్యాలయం బోధన, బోదనేతర, విశ్రాంత ఉద్యోగులు రూ.50లక్షలు, ఎస్,ప్రసాదరాజు రూ.5లక్షలు, తణుకు మాజీ ఎంఎల్ఏ నైటి రాజు కుమారుడు యలమిల్లి అవినాష్ రూ.20లక్షలు, సిరి సీడ్స్ కార్యనిర్వాహక సంచాలకులు అరిమిల్లి వివేకానంద రూ.10లక్షలు, మాజీ ఎంపీ కంభంపాటి రామ్మోహనరావు,రాజోలు బీవీ రామకృష్ణ అండ్ స్కూల్స్ చిల్డ్రన్స్ నలందా స్కూల్ రూ.1లక్ష, డాక్టర్ పిసత్యనారాయణ ఎస్ఆర్ విశ్వవిద్యాలయం రూ.3కోట్లు, మాజీ ఎంఎల్ఏ పుత్తంబాక భారతీ మూడు బంగారు గాజులు, సప్తగిరి గ్రామీణ బ్యాంకు చైర్మన్ ఏఎస్ఆర్‌ప్రసాద్, తులసీ సీడ్స్ రామచంద్రప్రభు,ఆయన సంస్థ ఉద్యోగుల ఒక రోజు విరాళంతో కలిపి రూ.5.3లక్ష విరాళాన్ని అందజేసారు. శ్రీకాంత్ పోర్ట్స్ ఇండిస్ట్రీస్ అధినేత శ్రీకాంత్ రూ.అయిదు లక్షలు విరాళంగా అందించారు.విశాఖ పోర్డు అథారిటీ ముందుకొచ్చింది. సిఎం సహాయనిధికి రూ.కోటి విరాళాన్ని ప్రకటించింది. ఈ మేరకు పోర్టు కార్యదర్శి టి.వేణుగోపాల్,వివిధ విభాగాధిపతులు శుక్రవారం కలెక్టరేట్‌లో విశాఖ కలెక్టర్ హరేంద్రప్రసాద్‌పేకలిసి రూ.కోటి చెక్కు అందచేశారు. పోర్టు కార్మిక సంఘాలు,అధికార సంఘాల అంగీకారం మేరకు వరద భాధజతుల కోసం ఒక రోజు వేతనాన్ని సిఎం సహాయనిధికి ఇవ్వాలని నిర్ణయించినట్లు తెలిపారు.మాజీ ఎంపి కంభంపాటి రూ.50 లక్షల విరాళంవరద భాధితుల సహాయార్థం టిడిపి సీనియర్ నేత,మాజీ ఎంపీ కంభంపాటి రామ్మోహానావు రూ.50 లక్షల విరాళాన్ని ప్రకటించారు. ఈ మేరకు సిఎం చంద్రబాబును కలిసి చెక్కును అందచేశారు.

# శ్రీకాళహస్తీశ్వరుని సన్నిధిలో పవిత్రోత్సవాలకు శ్రీకారం



ఆలయంలో పవిత్రోత్సవాలను నిర్వహిస్తున్న దృశ్యం

**శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 13 ప్రభాతవార్త** దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తీశ్వరుని సన్నిధిలో వార్షిక పవిత్రోత్సవాలు శుక్రవారం భక్తి శ్రద్దలతో స్థానిక సంప్రదాయం ప్రకారం ప్రారంభమయ్యాయి. ఆలయంలోని గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమాలకు ఏర్పాట్లను ఆలయ కార్యనిర్వహాణాధికారి ఎన్‌వియస్‌ఎన్‌మూర్తి రెండు రోజుల ముందు నుంచే ఆలయ అర్చకులతో చర్చించి పర్యవేక్షించారు. శుక్రవారం ఆలయంలో శాసనసభ్యుడు బొజ్జల సుధీర్‌రెడ్డి దంపతులు రాగా వారిచే ఆలయ ప్రధానార్చకులు సంబంధం గురుకుల్ సంకల్పం చేయించారు. ఆలయంలో నిత్యం జరిగే పూజలు, అభిషేకాలు, సేవలకు సంబంధించి తెలిసి తెలియక జరిగే తప్పిదాలను నివృత్తి చేయటానికి మూలవిరాట్లకు పునరేత్తేజం తెచ్చే విధంగా పూజలను చేపట్టారు. ఐదు రోజుల పాటు శాస్త్రోక్తంగా నిర్వహించే ఈ పూజలకు ఎంతో ప్రాధాన్యత చోటు చేసుకుంది. ఈ నెల 13 నుంచి 17 వరకు ఉత్సవాలు నిర్వహణకు వేదపండితులు,ఆలయ అర్చకులు నిర్ణయించారు. గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద ఆలయ ప్రధానార్చకులు డాక్టర్ స్వామినాధన్ గురుకుల్, పౌరోహితులు అర్ధగిరి స్వామి వేదపండితులు వేద మంత్రాలను పఠిస్తుండగా శ్రీ-కాళ-హస్తి ఉత్సవర్లను మహర్షి భరద్వాజ మహర్షి ఉత్సవమూర్తిని కొలువు తీర్చి విశేష అభిషేక పూజలు నిర్వహించారు.ఉత్సవర్లకు వివిధ రకాల పూజ ద్రవ్యాలతో అబిషేకాలు నిర్వహించారు.విశిష్ట అలంకారాలు, ధూపదీప నైవేద్యాలు నివేదించి పూర్ణాహుతి అందించారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో పవిత్రోత్సవాల సందర్భంగా గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద అలంకారాలను కన్నులు మిరుమిట్లు కొల్పునట్లు ముస్తాబు చేసారు. ఉదయం నుంచి ఆలయం వద్ద భక్తుల సందడి కనబడింది. పవిత్రోత్సవాల సందర్భంగా కలశ స్థాపనను శాస్త్రోక్తంగా ఆలయ అభిషేక గురుకుల్ డాక్టర్ స్వామి నాథన్ నిర్వహించారు. ఈ సందర్భంగా భరద్వాజమహర్షి విగ్రహాన్ని ఏర్పాటు చేసి పూజలు జరిపారు.పూజల అనంతరం పునీతమైన కలశం నీటితో స్వామి అమ్మవార్లను అభిషేకించారు. శ్రీకాళహస్తి దివ్యక్షేత్రంలో నిర్వహించే ప్రతి ధార్మిక కార్యక్రమాల్ని లోక కళ్యాణార్థం నిర్వహించుటకు శాసనసభ్యుడు బొజ్జల సుధీర్‌రెడ్డితో చర్చించి కార్యక్రమాల్ని రూపొందించి అమలు చేస్తున్నామన్నారు. ఇక్కడి ఆచార వ్యవహారాలు ప్రత్యేకత ఉంటుందన్నారు. మూలవిరాట్లకు మంత్రంతో నూతన తేజస్సు తీసుకురావటం వల్ల ఈ ప్రాంతాలన్నీ సస్యశ్యామలం కావాలని దర్శించుకున్న భక్తులకు దేవతా మూర్తుల ఆశీస్సులు లభించి ప్రతి ఒక్కరు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో తులతూగాలని, పంటలు బాగా పండి రైతులు సుభిక్షంగా ఉండాలని దోషాలన్ని హరించాలని పూజా కార్యక్రమాలు సంప్రదాయపద్ధతిలో వైభవంగా నిర్వహిస్తున్నట్లు వివరించారు.

# కూటమి ప్రభుత్వ సారథ్యంలో రాష్ట్రం అభివృద్ధి

**విజయవాడ,సెప్టెంబరు 13,ప్రభాతవార్త ప్రతినిధి:** వరద సహాయక చర్యల్లో పాల్గొన్న పారిశుధ్య కార్మికులను బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధరేశ్వరి సన్మానించారు. వరద అనంతరం ప్రాంతాలను క్లీన్ చేయడంలో కార్మికుల కృషి చెప్పలేనిదంటూ వారికి వస్త్రాలను అందచేశారు. అనంతరం పురంధరేశ్వరి మాట్లాడుతూ విజయవాడ,గోదావరి, ఉత్తరాంధ్ర జిల్లాలలో వర్షాలు,వరదలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారన్నారు.ఎన్డీఏ ప్రభుత్వం ఏపీ అభివృద్ధికి కూడ ప్రాధాన్యతనిస్తోందని ఆమె పేర్కొన్నారు. బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఉపాధ్యాయులు,మేధావులు,విద్యావంతులతో ఆమె సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏన్డీఏ ప్రభుత్వం ఏపీ అభివృద్ధికి కూడ ప్రాధాన్యతనిస్తోందన్నారు. ఏపీకి అన్యాయం చేయాలనే ఆలోచన బిజెపికి ఎప్పుడూ లేదన్నారు.
అమరావతి రాజధాని అభివృద్ధికి బిజెపి కట్టుబడి ఉందన్నారు. 2500 కోట్లు నేరుగా నిధులు కూడ గతంలో మంజూరు చేసిందని తెలిపారు. ఔటర్‌రింగ్ రోడ్ నిర్మాణానికి 20వేల కోట్లు డీపీఆర్ ఒకే చేరారని తెలిపారు. ఇంటర్నెల్స్ రోడ్ల విస్తరణకు గడ్కరీ ఆమోదం తెలిపారన్నారు. అమరావతి ఏపీ రాజధాని కాబట్టే కేంద్రం కూడ ప్రాధాన్యతనిచ్చిందని తెలిపారు. రైల్వే జోన్ విషయంలో గత ప్రభుత్వం అనుకూలమైన ప్రదేశం ఇవ్వలేదని, ఆ స్థలం మార్చాలని కోరినా గత ప్రభుత్వం స్పందించలేదన్నారు. చంద్రబాబుకు లేఖ రాశారని, ఆమోదం రాగానే రైల్వే జోన్ పనులు జరుగుతాయన్నారు.

# గణనాధునికి ఎమ్మెల్యే పట్టువస్త్రాలు బహూకరణ



శ్రీకాళహస్తి దేవస్థానం తరపున కాణిపాకం స్వామివారికి పట్టు వస్త్రసాలను తీసుకువస్తున్న ఎమ్మెల్యేలు బొజ్జల సుధీర్‌రెడ్డి, కలికిరి మురళీమోహన్,ఈఓలు ఎన్‌వివిఎస్.మూర్తి, పట్టెం గురుప్రసాద్‌లు

**కాణిపాకం, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త:** కాణిపాకం శ్రీవరసిద్ది వినాయకస్వామి దేవస్థానంలో జరుగుతున్న స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం తరపున స్వామి, అమ్మవార్లకు పట్టువస్త్రాలను అందజేశారు. ప్రతి ఏటా కాణిపాకం దేవస్థానంలో బ్రహ్మోత్సవాల సందర్భంగా శ్రీకాళహస్తి దేవస్థానం తరపున పట్టువస్త్రాలను సమర్పించడం ఆనవాయితీ. ఈమేరకు గురువారం శ్రీకాళహస్తీ ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి దంపతులు, ఆలయ ఈఓ ఎన్‌వివిఎస్.మూర్తి, ఆలయ అధికారులు పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీమోహన్, ఈఓ పట్టెం గురుప్రసాద్‌లతో కలసి స్వామి, అమ్మవార్లకు పట్టువస్త్రాలను అందజేశారు. వీరు శుక్రవారం కాణిపాకం చేరుకుని పట్టువస్త్రాలను సమర్పించారు. ఈమేరకు పట్టువస్త్రాలను స్థానిక దేవస్థానం అతిథిగృహం నుండి మంగళవాయిద్యాల నడుమ ఊరేగింపుగా తీసుకువచ్చి ఆలయ అర్చకులకు అందజేశారు. వారికి ఆలయ సంప్రదాయం ప్రకారం రాజగోపురం వద్ద ఆలయ అధికారులు, అర్చకులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం పట్టువస్త్రాలను స్వామి,అమ్మవార్లకు అలంకరించి ప్రత్యేకపూజలు నిర్వహించారు. వీరికి ఆలయ వేదపండితులు వేదాశీర్వచనం చేసి స్వామివారి తీర్థ, ప్రసాదాలను, శేషవస్త్రాలను, స్వామివారి చిత్రపటాలను అందజేశారు. అలాగే ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి శ్రీకాళహస్తి దేవస్థానం తరపున పూతలపట్టు ఎమ్మెల్యే కలికిరి మురళీమోహన్, ఈఓ పట్టెం గురుప్రసాద్, ఆలయ అధికారులను సత్కరించి స్వామివారి చిత్రపటాలను, ప్రసాదాలను అందజేశారు. ఈకార్యక్రమంలో శ్రీకాళహస్తి దేవసా ్థనం ఏసీ మల్లిఖార్జున,ఆలయ ఏఈఓ విద్యాసాగర్‌రెడ, సూపరెండెంట్‌లు కోదండపాణి, శ్రీధర్‌బాబు, నాగభూషణం, అర్చకులు, వేదపండితులు పాల్గొన్నారు. శ్రీకాళహస్తి,కాణిపాకం ఆలయాల అభివృద్ధిపై చర్చలు శ్రీకాళహస్తి,కాణిపాకం ఆలయాల అభివృద్ధిపై ఎమ్మెల్యేలు బొజ్జల సుధీర్‌రెడ్డి, కలికిరి మురళీమోహన్,ఈఓలు ఎన్‌వివిఎస్.మూర్తి, పట్టెం గురుప్రసాద్‌లు చర్చలు జరిపారు. స్థానిక అతిథిగృహంలో వారు చర్చలు జరిపారు.ఈరెండు ఆలయాల అభివృద్ధికి చేపట్టాల్సిన ప్రణాళికల గురించి చర్చలు జరిపారు.

# దులీప్ ట్రోఫీలో కుప్పకూలిన ఇండియా బి

**- ఇండియా ఏ బౌలర్ల ధాటికి 183 పరుగులకు ఆలౌట్**
**- ఇండియా సీ తొలి ఇన్సింగ్స్‌లో భారీ స్కోర్ 525 ఆలౌట్ - ధీటుగా ఆడుతున్న ఇండియా బీ 124/0**

**అనంతపురం క్లాక్‌టవర్,సెప్టెంబర్ 13,ప్రభాతవార్త:** ఇండియా ఏ బౌలర్ల ధాటిరి ఇండియా డీ జట్టు తొలి ఇన్సింగ్స్‌లో కేవలం 183 పరుగులకు కుప్పకూలింది.ఇండియా ఏ జట్టుకు 107 తొలి ఇన్నింగ్స్ అధిక్యత లభించింది.రెండో ఇన్నింగ్స్‌లో ఇండియా ఏ జట్టు బ్యాట్స్‌మెన్‌లు ప్రతమ్ సింగ్,మయాంక్ అగర్వాల్ అర్థ సెంచరీలు చేశారు.మరో మ్యాచ్‌లో ఇండియా సీ జట్టు భారీ స్కోర్ చేసింది.ఇండియా బీ జట్టు తొలి ఇని ్నంగ్ ్సలో ధీటుగా జవాబిచ్చింది.శుక్రవారం ఆర్టీటీ స్పోర్ట్స్ విలేజ్‌లో ఉన్న రెండు మైదానాల్లో దులీప్ ట్రోఫీ మ్యాచ్‌లు ఇండియా ఏ,డీ మరియు ఇండియా బీ,సీ జట్లు తలపడ్డాయి.

**రాణించిన అఖీబ్,ఖలీల్:** ఇండియా ఏ జట్టు బౌలర్లు ఖలీల్ అహ్మద్,అఖీబ్ ఖాన్ చెరో మూడు వికెట్లే తీసుకోని ఇండియా డీ జట్టును స్వల్ప స్కోర్‌కు పరిమితం చేశారు.మిగతా బౌలర్లు ప్రసిద్ధ్ కృష్ణ,తనుష్,సామ్స్ చెరో వికెట్ తీసుకున్నారు.ఇండియా డీ జట్టు తోలి ఇన్నింగ్స్‌లో 52.1 ఓవర్లలో 183 పరుగులు చేసింది.జట్టులో దేదవత్ పడిక్కల్ 92,హర్షిత్ రాణా 31,రికీ బుయి 23 పరుగులు చేయగా మిగతా వారు పెద్దగా రాణించలేదు.దీంతో ఇండియా ఏ జట్టుకు 107 పరుగులు అధిక్యత లభించింది.

**మయాంక్,ప్రతమ్ సింగ్ అర్థసెంచరీలు:** అనంతరం ఇండియా ఏ జట్టు రెండో ఇన్నింగ్స్ ప్రారంభించి ఆట మేగిసే సమయానికి వికెట్ నష్టాపోకుండా 115 పరుగులు చుసింది,జట్టులో ఓపెనర్లు ప్రతమ్ సింగ్ 82 బంతుల్లో 6 బౌండరీలతో 59,మయాంక్ అగర్వాల్ 87 బంతుల్లో 8 ఫోర్లతో 56 పరుగులు చేశారు.

**ఇండియా సీ భారీ స్కోర్:** ఇండియా బీతో జరుగుతున్న మ్యాచ్‌లో ఇండియా సీ జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 525 పరుగుల భారీ స్కోర్ చేసింది.జట్టులో ఆల్‌రౌండర్ మవన్ సుతార్ 156 బంతుల్లో 11 ఫోర్లు,3 సిక్సర్ల సహాయంతో 82 పరుగులు చేయడం విశేషం,అన్షుల్ కాంబోజ్ 38,మయాంక్ మార్కొండే 17 పరుగులు చేశారు.ఇండియా బీ జట్టు బౌలర్లు ముకేష్ కుమార్ 4,రాహుల్ చాహర్ 4,నవతీప్ శైనీ,నాతీష్ కుమార్‌రెడ్డి,చెరో వికెట్ ఈసుకున్నారు. ఇండియా బీ జట్టు తోలి ఇన్నింగ్స్‌లో ధీటుగా జవాబిచ్చింది.జట్టులో కెప్టెన్ అభిమన్యూ మిథున్ 91 బంతుల్లో 4 ఫోర్లు,సిక్సర్‌లో 51,నారాయణ్ జగదీశన్ 126 బంతుల్లో 8 ఫోర్లతో 67 పరుగులు చేశారు.తొలి ఇన్నింగ్స్‌లో వికెట్ నష్టాపోకుండా 124 పరుగులు చేసింది.

# దసరా ఉత్సవ ఏర్పాట్లను అధికారులు సమన్వయంతో చేయాలి

**- 16న క్షేత్రస్థాయి పరిశీలన చేస్తాం: కలెక్టర్ సృజన**

**ఇంద్రకీలాద్రి, సెప్టెంబర్ 13, ప్రభాత'వార్త' :** అక్టోబర్ 3 నుండి విజయవాడ శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో నిర్వహించబోయే దసరా ఉత్సవాలను అన్ని శాఖలకు చెందిన అధికారులంతా సమన్వయం చేసుకుంటూ ఏర్పాట్లు పూర్తి చేయాలని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ సృజన ఆదేశించారు. శుక్రవారం దసరా ఉత్సవ ఏర్పాట్లపై జరిగిన సమీక్షలో కలెక్టర్ పలు శాఖల అదికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దసరాఉత్సవాల్లో భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా సులభరీతిలో దర్శనమయ్యే ఏర్పాట్లుచేయాలన్నారు. వివిధ శాఖల అధికారులు వారికి అప్పగించిన పనులు సకాలంలో పూర్తి చేయాలన్నారు. ఈనెల 16న క్షేత్రస్థాయిలో పరిశీలించి మరల అన్ని విభాగాల, శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహిస్తామన్నారు. విజయవాడ పోలీస్ కమీషనర్ ఎస్‌వి రాజశేఖర్ బాబు మాట్లాడుతూ భక్తులకు సేవలందించేందుకు పూర్తిస్థాయి బందోబస్తు ఏర్పాటు చేస్తునా ్నమన్నారు. స్నానఘాట్లు, క్యూలైన్లు, కౌంటర్లు, ఇతర రద్దీ ప్రాంతాల్లో నిరంతరం నిఘా పెడుతున్నామన్నారు. ఈఓ కెఎస్ రామారావు మాట్లా డుతూ ఉత్సవాల్లో శ్రీ అమ్మవారికి నిర్వహించే అలంకార విశేషాలను వెల్లడించారు. అవసరమైన ప్రాంతా ల్లో ప్రసాదం, కేశఖండన శాల కౌంటర్లు ఏర్పాటు చేస్తున్నామని, స్నానం ఘాట్లు, త్రాగునీరు, శానిటేషన్, సెక్యూరిటీ ఏర్పాట్లు, రద్దీకనుగుణంగా క్యూలైన్ల ఏర్పాటు చేయడానికి తగిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో డిసిపిలు గౌతం శాలి, కృష్ణమూర్తి, ఏడిసిపి జి రామకృష్ణ, వన్‌టౌన్ పోలీస్ సిఐ, ఎస్ఐ, అగ్నిమాపక, ఎలక్ట్రిసిటీ, వైద్య ఆరోగ్యశాఖ, మునిస్పల్, అగ్నిమాపక, వైద్య, రోడ్లుభవనాలు, ఇరిగేషన్, ఇతర విభాగాల అధికారులు, ఆలయ ఇఇలు కెవిఎస్ కోటేశ్వరరావు, లింగం రమ, డిప్యూటి ఇఒ లీలాకుమార్, ఏఇఒలు, పర్యవేక్షకులు, ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.



సమీక్షలో అధికారులనుద్దేశించి ప్రసంగిస్తున్న కలెక్టర్ సృజన

# వినాయక ఆలయం వద్ద ఘనంగా అన్నసమారాధన

## వేలంలో రూ.10వేలు పలికిన లడ్డు



**అమలాపురం రూరల్ సెప్టెంబర్ 13 ప్రభాతవార్త**

సామంతకుర్రులోని శ్రీ సాయి లక్ష్మిగణపతి ఆలయంలో వినాయక నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. శుక్రవారం ఆలయం వద్ద అన్నసమారాధన నిర్వహించారు. ఈ సందర్భంగా వందలాది మంది భక్తులు స్వామివారిని దర్శించుకుని పూజాకార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆలయంలో పూజలు నిర్వహించిన లడ్డూకు వేలం పాట నిర్వహించారు. గ్రామానికి చెందిన గుంటూరి వెంకట సత్యనారాయణరాజు లడ్డూను రూ.పదివేలకు దక్కించుకున్నారు. వినాయక ఉత్సవాలకు సహాకరించిన గ్రామస్తులకు ఆలయ ఛైర్మన్ పరసా రాంబాబు కృతజతలు తెలిపారు.

# దశమి ఉత్సవ ఆయుధ పూజ




**అమలాపురం,సెప్టెంబరు13,ప్రభాతవార్త**

స్థానిక మహిపాల వీధిలో చారిత్రిక చెడి తాలింఖానా ఆద్యుడు అబ్బిరెడ్డి రామదాసు విగ్రహం వద్ద జరిగిన బేతాళ పూజ (ఆయుధపూజ) తో 169 వ వార్షికోత్సవ దసరా ఉత్సవాలకు నాంది పలికారు.అబ్బిరెడ్డి వంశస్థులు పూజా కార్యక్రమాలు నిర్వహించి ఉత్సవాలను ప్రారంభించారు. అబ్బిరెడ్డి రామదాసు(1వ తరం), నరసింహారావు,రామదాసు(3వ తరం) విగ్రహాలకు పెద్దలు పూల మాలలు వేసి నివాళులర్పించారు. చెడి తాలింఖానా 169వ వార్షికోత్సవ లోగోను సొసైటీ మాజీ అధ్యక్షుడు నిమ్మకాయల జగ్గయ్య నాయుడు ఆవిష్కరించారు. అక్టోబర్ 12 శనివారం జరిగే ఊరేగింపు సంబరాలను ఘనంగా నిర్వహించాలని సభ్యులు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఛైర్మన్ నల్లా విష్ణు మూర్తి,గంగుమళ్ళ శ్రీనివాస్ నల్లా పవన్,అబ్బిరెడ్డి సురేష్, దూడల ఫణి,నల్లా అజయ్, పల్నాటి రమణ,కర్రి రాఘవ, తిక్కిరెడ్డి ఆదినారాయణ,బండారు రామ్మోహనరావు,మండేలా బాబి, జంగా లోవరాజు,పైడికొండల శీను, సాధనాల వెంకన్న బాబు, నడింపల్లి వర్మ,అరళ్ళపల్లి ముత్యం,గండి స్వామి,సుదా చిన్న,ఆకుల ఈశ్వరరావు, పుప్పాల మురళి తదితరులు పాల్గొన్నారు

# రమేష్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం



**గండేపల్లి సెప్టెంబర్ 13 (ప్రభాతవార్త):**

గండేపల్లి టిడిపి యువ నాయకులు సుంకవల్లి రమేష్ ఆద్వర్యంలో రాజమహేంద్రవరం గౌతమి నేత్రాలయం వారిచే ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు.ఈ కంటి వైద్య శిబిరంలో వైద్యాధికారిణి డాక్టర్ సత్య,హాస్పటల్ సిబ్బంది పరీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గౌతమి నేత్రాలయం నుంచి ప్రత్యేక కంటి వైద్య సేవలు నిర్వహించడానికి రావడం జరిగిందని, అర్హులైన ప్రతి పేదవానికి సమగ్ర కంటి చికిత్స చేసి గౌతమి నేత్రాలయం వారిచే ఉచితంగా కంటికి ఆపరేషన్ చేయడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ మేనేజర్లు గోపి గ్రామ నాయకులు బొల్లంరెడ్డి రామకృష్ణ, పైల వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యాన పరిశోధన కేంద్రం అధిపతి డాక్టర్ చలపతిరావుకు అవార్డు..



**అంబాజీపేట, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త..**

అంబాజీపేట డాక్టర్ వైయస్సార్ ఉద్యాన పరిశోధన కేంద్రం అధిపతి,ప్రధాన కీటక శాస్త్రవేత్త డాక్టర్ ఎన్.బి.వి.చలపతిరావు డాక్టర్ సీతానంతం ఎక్సెలెన్స్ ఇన్ బయోకంట్రోల్ రీసెర్చ్ అవార్డుకు ఎంపికయ్యారు.ఈ మేరకు బెంగుళూరుకు చెందిన అసోసియేషన్ ఫర్ అడ్వాన్స్మెంట్ ఆఫ్ పెస్ట్ మేనేజ్మెంట్ ఇన్ హార్టీకల్చర్ ఈకోసిస్టమ్స్ (ఏఏపీఎంహెచ్ఐ), ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ (ఐసీఏఆర్),ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హార్టీకల్చర్ రీసెర్చ్ (ఐఐహెచ్ఎర్) చీఫ్ ఎడిటర్, పెస్ట్ మేనేజ్మెంట్ ఇన్ హార్టికల్చరల్ ఈకోసిస్టమ్ (పీఎంహెచ్ఐ) ఛైర్మన్,ఐసీపీపీ హెచ్ 2024 అవార్డు కమిటీ నుండి డాక్టర్ సీతానంతం అవార్డుకు ఎంపికైనట్లు శుక్రవారం ఉత్తర్వులు వచ్చాయని డాక్టర్ చలపతిరావు తెలిపారు. ఈ నెల 25న ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ఏయ ఫార్మటికల్ హెల్త్ కేర్ (ఐసీపీపీహెచ్)-2024 ఇనాగ్యురల్ సెషన్ లో డాక్టర్ జి.ఎస్.రంధ్వా ఆడిటోరియం, ఐసీఏఆర్-ఐఐహెచ్ఎర్ బెంగుళూరులో ఈ అవార్డును అందజేస్తారని ఆయన తెలిపారు.అవార్డుకు ఎంపికైన చలపతిరావుకు స్థానిక శాస్త్రవేత్తలు, సిబ్బంది అభినందనలు తెలిపారు.

# జర్నలిస్టుల సమస్యలు పరిష్కారానికి ఏపీయూడబ్ల్యూజే కృషి

**-నియోజకవర్గం అధ్యక్షులు వెంకట్రావు : జిల్లా కోశాధికారి వెంకటరత్నం.**



**గండేపల్లి సెప్టెంబర్ 13 (ప్రభాతవార్త):**

ఏపీయూడబ్ల్యూజె జగ్గంపేట నియోజకవర్గ సమావేశం శుక్రవారం గండేపల్లి మండల స్త్రీ శక్తి భవనంలో నియోజకవర్గ కార్యదర్శి చింతల రాంబాబు ఆధ్వర్యంలో జిల్లా కోశాధికారి వి వెంకటరత్నం అధ్యక్షతన ముఖ్య అతిధులుగా నియోజకవర్గ అధ్యక్షులు అడపా వెంకట్రావు,జిల్లా కార్యవర్గ సభ్యులు అడపా శ్రీనివాస్ హాజరయ్యారు.గండేపల్లి మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా మండల అధ్యక్షులుగా పి. సూరిబాబు,ప్రధాన కార్యదర్శిగా నేదూరి శ్రీధర్, కోశాధికారిగా సతీష్, ఉపాధ్యక్షులుగా జే.అప్పలరాజు,జాయింట్ సెక్రటరీగా విజయ్, ఉపాధ్యక్షునిగా ప్రదీప్, సహాయ కార్యదర్శిగా శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులుగా చైతన్య,వి శ్రీనివాస్, ఎన్ వీరన్న,ఎం సత్తిబాబు ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. నియోజకవర్గ మహిళా ప్రతినిధిగా రమ్య ను సభ్యులంతా బలపరిచారు.ఈ సందర్భంగా ఏపీయూడబ్ల్యూజే ప్రతినిధులు మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించేందుకు ఏపీయూడబ్ల్యూజే ఎప్పుడు కృషి చేస్తుందని,నిబద్ధతతో పని చేస్తే జర్నలిస్టుగా మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. ఏపీయూడబ్ల్యూజే సంఘ సభ్యులుగా గర్వంగా చెప్పుకోగలిగే పరిస్థితి సంఘానికి ఉందన్నారు.సంఘ సభ్యులకు మంచి సమర్థత కలిగిన నాయకత్వం జిల్లాస్థాయిలో రాష్ట్రస్థాయిలో ఉందన్నారు.మన సంఘం నుండి ఐజెయు అనుబంధంలో దేశ వ్యాప్తంగా జర్నలిస్టుల సమస్యలపై పోరాడి సాధించుకున్న పలు ఘటనలను వివరించారు.రాష్ట్ర నాయకత్వం పిలుపుమేరకు త్వరలో డివిజన్ స్థాయి సమావేశానికి సభ్యులంతా సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఉపాధ్యక్షులు నేదూరి లక్ష్మణరావు, సుంకర శ్రీనివాస్, మద్దాల బ్రదర్స్, కాపారపు భాస్కరరావు, రాయుడు సూర్య ప్రకాష్ రావు, జగ్గంపేట మండల అధ్యక్షులు చిక్కాల మణికంఠ, కార్యదర్శి బొదిరెడ్డి దుర్గారావు, ఉపాధ్యక్షులు వలీ ఖాన్, సహయ కార్యదర్శి మోటేపల్లి ఆనంద్ కుమార్,వెంపాటి సతీష్ పలువురు నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

# జగ్గంపేటలో పారిశుద్ధ్యం పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

**-జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్**



**జగ్గంపేట/గండేపల్లి సెప్టెంబర్ 13 (ప్రభాతవార్త):**

జగ్గంపేట రావులమ్మ నగర్ లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్ జగ్గంపేట గ్రామపంచాయతీ సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. పారిశుద్ధ్య సిబ్బంది, వాటర్ సప్లయర్స్, వాహనాల డ్రైవర్ విద్యుత్ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించి గ్రామంలో పారిశుధ్యం, మంచినీటి సరఫరా, వీధిలైట్లు, విద్యుత్ సమస్యలపై చర్చించి జగ్గంపేట గ్రామ ప్రజలకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించడానికి ప్రతి ఒక్కరు పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి ఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం,జీను మణిబాబు,దేవరపల్లి మూర్తి,బచ్చల సుధీర్, పంచాయితీ కార్యదర్శి రాజన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఏలేరు వరద బాధితులకు నిత్యావసర వస్తువులు పంపిణీ

**-ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ**



**కిర్లంపూడి/గండేపల్లి సెప్టెంబర్ 13 (ప్రభాతవార్త):** ఏలేరు వరదలతో అతలాకుతలమైన కిర్లంపూడి మండలం భూపాలపట్నం,ఎస్ తిమ్మాపురం, శృంగరాయిని పాలెం గ్రామాల్లో వరద బాధితులకు 25 కేజీల బియ్యం, బంగాళదుంపలు, ఉల్లిపాయలు, పామాయిల్, పంచదార కిట్లను ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, పెద్దాపురం ఆర్డీవో సీతారామారావు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏలేరు వరద బాధితులను పరామర్శించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు రాజుపాలెం రావడం వెంటనే బాధితులకు ఆపన్న హస్తం అందించడం జరిగిందని ప్రతీ కుటుంబానికి నిత్యావసర వస్తువులు అందించడమే కాకుండా వరద ఉన్న నాలుగు రోజులు భోజనాలు కూడా పెట్టడం జరిగిందని ప్రతి వ్యక్తికి జత బట్టలు నాలుగు రోజులుగా వరదలో ఉన్న ఇళ్లకు 10 వేలు వరదల్లో పంట నష్టపోయిన రైతులకు హెక్టార్కు 25 వేల రూపాయలు అందించేందుకు చంద్రబాబు నాయుడు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారని ఎమ్మెల్యే నెహ్రూ అన్నారు. పెద్దాపురం ఆర్డీవో మానవతా దృక్పథంతో నాలుగు రోజులుగా ఇక్కడే మకాం వేసి పరిస్థితులను ఎప్పటికప్పుడు చక్కదిద్దారని ప్రశంసించారు. వరద బాధితులకు ప్రభుత్వం అన్ని రకాల ఆదుకుంటుంటే మాజీ ముఖ్యమంత్రి ఎమ్మెల్యే జగన్ రెడ్డి వరదలను కూడా రాజకీయం చేస్తున్నారని ఆయన దోచేసిన లక్షల కోట్ల రూపాయలలో ఒక్క రూపాయి అయినా వరద బాధితులకు కొంచెం సాయమైనా చేశారా అని ఎమ్మెల్యే ప్రశ్నించారు.ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, కిర్లంపూడి ఎంపీపీ తోట రవి,జడ్పిటిసి తోట గాంధీ,వీరం రెడ్డి కాశి బాబు,చదరం చంటిబాబు,మారిశెట్టి భద్రం, కొత్త కొండబాబు, అల్లు విజయకుమార్, కంచుమర్తి రాఘవ, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి బాల్ బాడ్మింటన్ పోటీలు ప్రారంభించిన ఎమ్మెల్యే సత్యప్రభ

**ఆరోగ్యంతోపాటు సమాజంలో మంచి గుర్తింపు క్రీడలతో సాధ్యం**

**ప్రత్తిపాడు నియోజకవర్గం ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా**





**అన్నవరం (శంఖవరం) సెప్టెంబర్ 13 ప్రభాతవార్త**

నేటి సమాజంలో మానవుని శారీరక ఆరోగ్యం, మానసికోల్లాసంతోపాటు మంచి గుర్తింపు పొందడం క్రీడలలో ద్వారానే సాధ్యమని ప్రత్తిపాడు నియోజకవర్గం ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా అన్నారు. శంఖవరం మండలంలోని అన్నవరంలో గల శ్రీ సత్యదేవా జూనియర్ కళాశాల క్రీడా ప్రాంగణంలో రాష్ట్రస్థాయిలో నిర్వహిస్తున్న సబ్ జూనియర్ ఇంటర్ డిస్ట్రిక్ట్ బాల్ బాడ్మింటన్ ఛాంపియన్ షిప్ పోటీలను ఎమ్మెల్యే సత్యప్రభ శుక్రవారం ప్రారంభించారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే సత్యప్రభ మాట్లాడుతూ పోటీల్లో పాల్గొనే క్రీడాకారులంతా క్రీడా స్ఫూర్తితో ఆడడం ద్వారా స్నేహ పూర్వక వాతావరణం ఏర్పడుతుందని, క్రీడాకారులు గెలుపు, ఓటములను సమానంగా స్వీకరించే మనస్తత్వం అలవర్చుకోవాలన్నారు. క్రీడాకారుల్లోని క్రీడా స్ఫూర్తిని పొందడం ద్వారా జీవితంలో గొప్ప విజయాలు సాధిస్తారన్నారు. అన్నవరంలో నిర్వహిస్తున్న పోటీలు ఆనందంగా, విజయవంతంగా పూర్తి కావాలని ఎమ్మెల్యే సత్యప్రభ ఆకాంక్షించారు. అనంతరం క్రీడా ప్రాంగణాన్ని ప్రారంభించి, బాడ్మింటన్ ఆడుతూ పోటీలను ప్రారంభించారు. కార్యక్రమంలో ప్రత్తిపాడు నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్చార్జ్ వరుపుల తమ్మయ్యబాబు, టిడిపి నేతలు పర్వత సురేష్, వెన్నా శివ, కీర్తి సుభాష్, యనమల రాజేష్, బద్ది రామారావు, ఉల్లి వీరభద్రరావు, బొమ్మిడి సత్యనారాయణ, రాజాల చిట్టిబాబు, పలివెల సతీష్, ఎపిబిబిఏ చైర్మన్ ముప్పన వీర్రాజు, ఎపిబిబిఏ ప్రెసిడెంట్ వై విజయ్ శంకర్, ఎపిబిబిఏ కమిటీ సభ్యులు, ఎన్డీఏ కూటమి సభ్యులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ కార్మికుల నిరశన



**అమలాపురం,సెప్టెంబర్13,ప్రభాతవార్త**

అమలాపురం ఆర్టీసీ డిపో లో నూతనంగా ప్రవేశపెట్టదలిచిన కొత్తగూడెం వన్ మాన్ సర్వీస్ పట్ల గ్యారేజ్ గేటువద్ద అన్ని యూనియన్లు సంయుక్తంగా రెడ్ బ్యాడ్జీలు ధరించి నిరసన చేపట్టారు.అనంతరం మధ్యాహ్నం 12 గంటలకు గ్యారేజీ గేటు వద్ద గేట్ మీటింగ్ నిర్వహించారు. దీనిలో అన్ని యూనియన్ల ప్రతినిధులు మాట్లాడుతూ కార్మికులకు ముఖ్యంగా డ్రైవర్ సోదరులకు యాజమాన్యం వేసిన ఈ షెడ్యూలు ఇబ్బందుల గురించి వివరించారు.ఈ షెడ్యూలు ప్రజల అవసరములు తీర్చే విధంగా ఉండాలి గాని,వారి యొక్క సురక్షిత ప్రయాణమునకు, కార్మికులు ఇబ్బంది పడేవిధంగా ఉండరాదని విజ్ఞప్తిచేశారు.కానీ డిపో మేనేజర్ వారు దీనికి పైనుంచి ఒత్తిడి ఉందంటున్నారు. ప్రయోగాత్మకంగా దీనిని ప్రవేశపెడుతున్నామని చెబుతున్నారని ఈ కొత్తగూడెం షెడ్యూల్ నీ విశాఖపట్నం తో పోల్చుతున్నారని ఇది ఎంత మాత్రమూ సరి అయినది కాదు అని పేర్కొన్నారు.యాజమాన్యం చర్చలకు పిలిస్తే మేము సిద్ధమని తెలియజేశారు.దీనిలో ఎండి ఔలియా, పివి రమణ,ఎస్ ఎస్వీ గణేషు,పిఎన్కెడి రావు,టిఎస్ రావు,కోటేశ్వరరావు,పి దొరబాబు అధిక సంఖ్యలో కార్మికులు, గ్యారేజ్ సిబ్బందిపాల్గొన్నారు

# ప్రగతిలో ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్(ఐ.ఒ.టి) పై శిక్షణ



**గండేపల్లి సెప్టెంబర్ 13 (ప్రభాతవార్త):**

ప్రగతి ఇంజనీరింగ్ కళాశాల ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ విభాగం ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్(ఐ.ఒ.టి) క్లబ్ "ఐ.ఒ.టి పై ఇంటరాక్టివ్ వర్క్షాప్" నిర్వహించారని కళాశాల ఛైర్మన్ డాక్టర్ పరుచూరి కృష్ణారావు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని రూపొందించడంలో ఐ.ఒ.టి పాత్రను విశదీకరించారు.వర్క్షాప్ కి రిసోర్స్ పర్సన్స్ గా మహాన్ ఎస్.ఆర్.కె, హ్యాక్బోట్స్లో రోబోటిక్స్ ప్రోడక్ట్ రీసెర్చ్ రోబోటిక్స్ ఇంజనీర్, ఐ.ఒ.టి యానిమేట్రానిక్స్లో దశాబ్దానికి పైగా అనుభవం గల నైపుణ్యులు, జమీల్ అలీ మొహమ్మద్, హ్యాక్బోట్స్లో ఏరియా ప్రొడక్ట్ డెవలప్మెంట్ మేనేజర్ విచ్చేశారు. ఐ.ఒ.టి క్లబ్ యొక్క ఫ్యాకల్టీ కోఆర్డినేటర్ డాక్టర్ సుబోధ్ పాండా, ఈ.సీ.ఈ విభాగాధిపతి శ్రీ వి.ప్రశాంత్,కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.నరేష్ వారి అద్వర్యంలో వర్క్షాప్ ఘనంగా నిర్వహించారు. ఆర్.ఓ.యస్ ఉపయోగించి స్మార్ట్ వ్యవసాయ రోబోలు ప్రోస్తేటిక్స్ వంటి సంచలనాత్మక ప్రాజెక్ట్లను చర్చించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ఆఫ్ మేనేజ్మెంట్ యం.వి. హరనాధ బాబు,వైస్ ప్రెసిడెంట్ యం.సతీష్, ప్రిన్సిపాల్ డాక్టర్ జి.నరేష్,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచి చెక్ పవర్ రద్దు..

**అంబాజీపేట, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త..**

మండలంలోని ఇసుకపూడి గ్రామపంచాయతీలో గత పదేళ్లుగా పంచాయతీ నిధులు దుర్వినియోగం జరిగినట్లు ఫిర్యాదు రావడంతో ఇసుకపూడి సర్పంచ్ తరపట్ల మోహన్ సింగ్ బాబురావు చెక్ పవర్ రద్దు అయినట్లు ఈఓపీఆర్డీ బి.మమత తెలిపారు. ఈ మేరకు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా పంచాయతీ అధికారి నుండి ఉత్తర్వులు వెలువడ్డాయన్నారు. 2013 నుండి 2023 వరకు గ్రామ పంచాయతీ నిధులు దుర్వినియోగం జరిగిందని స్థానిక ఎంపీటీసీ ముత్తాబత్తుల ప్రశాంత్, వార్డు సభ్యుడు పళ్ళ శ్రీనివాసరావులు ఫిర్యాదు చేశారన్నారు.దీనిపై ఉన్నతాధికారులు సర్పంచికి షోకాజ్ నోటీసులు పంపినప్పటికి ఎటువంటి సమాధానం లేకపోవడంతో మూడు నెలల పాటు చెక్ పవర్ ను రద్దు చేసినట్లు ఈఓపీఆర్డీ చెప్పారు.ఇదిలా ఉండగా ఇసుకపూడి సర్పంచ్ చెక్ పవర్ ను ఆగస్టు 18న రద్దు చేసినట్లు సమాచారం. దీనిపై ఈఓపిఆర్డి వివరణ కోరగా తనకు ఉన్నతాధికారుల నుండి మూడు రోజుల క్రితమే ఉత్తర్వులు వచ్చినట్లు ఆమె తెలిపారు. జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయం నుండి ఇసుకపూడి సర్పంచి చెక్ పవర్ ను రద్దు చేసినట్లు ఉత్తర్వులు వచ్చాయని ఈనెల 9న ఉత్తర్వుల కాపీని ఈవోపీఆర్డి తనకు అందజేసినట్లు పంచాయతీ కార్యదర్శి తెలిపారు.

# ఆదిత్య పోలీ వేద 2కె.24 ఘనంగా ప్రారంభం



**గండేపల్లి సెప్టెంబర్ 13 (ప్రభాతవార్త):**

ఆదిత్య పాలిటెక్నిక్ కళాశాలలో రాష్ట్ర స్థాయి టెక్ ఫెస్ట్ పోలీ వేద 2 కే 24 శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఆదిత్య పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ ఎస్ టి వి ఎస్ కుమార్ ఇంజినీర్స్ డే సందర్భంగా మోక్షగుండం విశ్వేశ్వరయ్య చిత్రపటాన్ని పూల మాలతో అలంకరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బీఎస్ఎన్ఎల్ కాకినాడ సబ్ డివిజనల్ ఇంజనీర్. కె సుబ్బారావు మాట్లాడుతూ విద్యార్థులు ప్రదర్శించిన ప్రాజెక్ట్స్ వినూత్నంగా వున్నాయని,విద్యార్థులు ఈ విధంగా ఎప్పటికప్పుడు నూతన్ టెక్నాలజీ నేర్చుకోవాలని సూచించారు. సమావేశానికి గౌరవ అతిథిగా వచ్చిన ఒ ఎన్ జి సి రాజమండ్రి సైంటిఫిక్ అసిస్టెంట్ అంబేద్కర్,, మాట్లాడుతూ సాంకేతికత, సృజనాత్మకత మేళవింపు అయిన ఈ పోలీ వేద టెక్ ఫెస్ట్ విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్. ఎస్ టి వి ఎస్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి వున్న సృజనాత్మక ఆలోచనలు కార్యరూపంలోకి తెచ్చి తద్వారా నూతన ఆవిష్కరణలకు దోహదపడేలా ఈ పోలీ వేద మంచి వేదిక అవుతుందన్నారు. ఈ సమావేశంలో డీన్ ఎ వి మాధవరావు, అసోసియేట్ డీన్ పి శ్రీనివాస్ ఇతర విభాగాధిపతులు పాల్గొన్నారు.

# రానున్న కాలం రోబోలదే

**-వినూత్నంగా ఆలోచిస్తేనే మనుగడ -ఆదిత్య వేద 2కె 24 లో - క్రిఫీ సి.ఈ.ఓ కొవ్వూరి కృష్ణారెడ్డి**







**గండేపల్లి సెప్టెంబర్ 13 (ప్రభాతవార్త):**

గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీ లో "వేద 2కె 24" జాతీయ స్థాయి టెక్ ఫెస్ట్ ఉత్సాహంగా ప్రారంభమైంది. జ్యోతి ప్రజ్వలనం అనంతరం మోక్షగుండం విశ్వేశరయ్య చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళు లు అర్పించారు. ఆదిత్య యూనివర్సిటీ డిప్యూటీ ప్రో ఛాన్సలర్ డా. మేడపాటి శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశానికి క్రిఫీ ఎం.డి. సి.ఈ.ఓ. కొవ్వూరి కృష్ణారెడ్డి ముఖ్య అతిథిగా యూనివర్సిటీ ప్రో. వైస్ ఛాన్సలర్ (అకడమిక్) డా. ఎస్. రమాశ్రీ, రిజిస్ట్రార్ డా. జి. సురేష్ ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాల ప్రిన్సిపాల్ డా. రమేష్ ఆదిరెడ్డి, డీన్. క్యాంపస్ లైఫ్ మేనేజ్మెంట్ వేద - 2కె 24 కో. ఆర్డినేటర్ వి. సత్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి కృష్ణారెడ్డి మాట్లాడుతూ సమాజ అభివృద్ధికి ఏమి కావాలో ముందుగా ఊహించి ఆ దిశగా వినూత్న ఆలోచనలతో సృజనాత్మకతను జోడించి నవీన ఆవిష్కరణలు చేసినప్పుడు మాత్రమే ఇంజనీర్ గా ఒక సార్థకత ఉంటుంది అని తెలిపారు.ప్రతి ఒక్కరూ ఏదో ఒక రోజు మరణిస్తారు. అయితే కొద్ది మంది మాత్రమే చరిత్రలో నిలిచిపోతారు దశాబ్దాలు గడిచినా ఇంజనీర్ గా ఉన్న మోక్షగుండం విశ్వేశరయ్య ను మన తో పాటు టాంజానియా,శ్రీలంక దేశస్థులు సైతం ఈ రోజు స్మరించు కోవడానికి కారణం ఆయన సృజనాత్మక ఆవిష్కరణ , కె.ఎల్. రావు,సర్ ఆర్డర్ కాటన్ వారంతా తమ తమ ఆలోచనలకు పదును పెట్టి సమాజ అభివృద్ధికి తోడ్పడిన మూలంగా వారు నేటికీ మన హృదయాలలో జీవించే ఉన్నారని అన్నారు. రానున్న కాలం రోబోలదే అని మనుషులతో కాకుండా రోబోలతో పోటీ పడే రోజులు అతి దగ్గర లో ఉన్నాయని నిరంతరం సృజనాత్మక ఆలోచనల తో వైవిధ్యంగా ఆలోచించకపోతే నేటి విజ్ఞాన ప్రపంచంలో మనుగడ అసాధ్యం అని అభిప్రాయ పడ్డారు.

డా. ఎం. శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఆదిత్య వేద పేరిట జాతీయ స్థాయి టెక్ పెస్ట్ ను గత 16 సంవత్సరాలు గా నిర్వహిస్తున్నామని ఈ సంవత్సరం ఈ టెక్ పెస్ట్ కు 7500 కు విద్యార్థులు రిజిస్టర్ కావడం ఆనందదాయకం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాలకు చెందిన వివిధ విభాగాల డీన్ లువిభాగాధిపతలు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96, Editor : Damerla Sai Baba, Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

# మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ 'దేవర'

ఈజిప్షియన్ థియేటర్, హాలీవుడ్, లాస్‌ఏంజెల్స్‌లో ప్రీమియర్ కానున్న తొలి ఇండియన్ సినిమాగా అరుదైన ఘనతను సొంతం చేసుకున్న, మ్యాన్ ఆఫ్ మాసెస్ టైటిల్ పాత్రలో ఎన్టీఆర్ నటిస్తోన్న భారీ బడ్జెట్ చిత్రం 'దేవర'. కొరటాల శివ దర్శకత్వం వహిస్తున్నారు. కొరటాల శివ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న ఈ చిత్రం అనేక సంచలనాలను క్రియేట్ చేస్తోంది. అభిమానులతో సహా అందరూ ఎంతో



ఆతృతగా ఈ సినిమా కోసం వెయిట్ చేస్తున్నారు. నందమూరి కళ్యాణ్‌రామ్ సమర్పణలో ఎన్టీఆర్ ఆర్ట్స్, యువ సుధ ఆర్ట్స్ పతాకాలపై మిక్కిలినేని సుధాకర్, హరికృష్ణ కె. ఈ సినిమాను నిర్మిస్తున్నారు. సినిమాటోగ్రాఫర్ ఆర్.రత్నవేలు, ఎడిటర్ శ్రీకర్‌ప్రసాద్, ప్రొడక్షన్ డిజైనర్ సాబు శిరిల్ వంటి స్టార్ టెక్నీషియన్స్ ఈ చిత్రానికి వర్క్ చేస్తున్నారు. జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తోన్న ఈ సినిమాలో మరో బాలీవుడ్ స్టార్ సైఫ్ అలీ ఖాన్ కీలక పాత్రలో నటించారు.దేవర రెండు భాగాలుగా రూపొందుతోంది. అందులో 'దేవర పార్ట్ 1'లోని సాంగ్స్ అన్నీ చార్ట్‌బస్టర్‌గా నిలిచాయి. రీసెంట్‌గా ముంబైలో గ్రాండ్ లెవల్లో ట్రైలర్‌ను రిలీజ్ చేసిన సంగతి తెలిసిందే. ప్రపంచ వ్యాప్తంగా ఈ ట్రైలర్‌కు ఎక్స్‌ట్రార్డినరీ రెస్పాన్స్ వచ్చింది. అన్ని భాషల్లో కలిపి మిలియన్స్ వ్యూస్‌తో ట్రైలర్ సెన్సేషన్ క్రియేట్ చేసింది. దీంతో ఇప్పటికే సినిమాపై ఉన్న అంచనాలు నెక్స్ట్ లెవల్‌కు చేరుకున్నాయి. డిఫరెంట్ ప్లానింగ్‌తో సాగుతోన్న ఈ మూవీపై ఎక్స్‌పెక్టేషన్స్ రోజురోజుకీ పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో దేవర ప్రీమియర్ షోను సెప్టెంబర్ 26 సాయంత్రం ఆరున్నర గంటలకు బియాండ్ ఫెస్ట్‌లో హాలీవుడ్, లాస్‌ఏంజెల్స్‌లోని ఐకానిక్ ఈజిప్షియన్ థియేటర్‌లో ప్రదర్శించనున్నారు. బియాండ్ ఫెస్ట్ ఘనమైన సినిమాచరిత్రను కలిగిన ప్రతిష్ఠాత్మకమైన సినిమా వేదిక. ఇలాంటి వేదికలో రెడ్ కార్పెట్ ఈవెంట్ జరగటం గొప్ప విషయం. అలాగే ఇక్కడ ప్రీమియర్ కాబోతున్న తొలి ఇండియన్ సినిమాగా దేవర అరుదైన ఘనతను సొంతం చేసుకుంది. ఈ రెడ్ కార్పెట్ ఈవెంట్‌కు హాలీవుడ్‌కు చెందిన సినీ ప్రముఖులు హాజరు కాబోతున్నారు. దేవర టీమ్‌తో పాటు హైఫై ప్రొఫైల్ ఉన్న వ్యక్తులు పాల్గొనటం అనేది ప్రపంచ వేదికపై దేవర ఖ్యాతిని మరింత ఇనుమడింప చేయనుంది.

ఎన్టీఆర్ టైటిల్ పాత్రలో నటిస్తున్న ఈ చిత్రంలో జాన్వీకపూర్ హీరోయిన్. సైఫ్ అలీఖాన్ కీలక పాత్రలో నటించారు. ఇంకా ఈ చిత్రంలో ప్రకాష్‌రాజ్, శ్రీకాంత్, షైన్ టామ్ చాకో, అజయ్, గెటప్ శీను తదితరులు ఇతర కీలక పాత్రల్లో నటించారు. రత్నవేలు సినిమాటోగ్రాఫర్‌గా, శ్రీకర్ ప్రసాద్ ఎడిటర్, సాబు శిరిల్ ప్రొడక్షన్ డిజైనర్‌గా వర్క్ చేశారు. ప్రపంచ వ్యాప్తంగా సెప్టెంబర్ 27న దేవర చిత్రం తెలుగు, హిందీ, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో గ్రాండ్ రిలీజ్ కానుంది.

# భలే ఉన్నాడే ప్రి రిలీజ్ ఈవెంట్

యంగ్ హీరో రాజ్‌తరుణ్ న్యూ ఏజ్ ఎంటర్‌టైనర్ 'భలే ఉన్నాడే'. రవికిరణ్ ఆర్ట్స్ బ్యానర్‌పై ఎన్‌వి కిరణ్‌కుమార్ నిర్మిస్తున్న ఈ సినిమా చిత్రానికి జె శివసాయివర్ధన్ డైరెక్టర్. బ్లాక్ బస్టర్ మేకర్ మారుతి ఈ చిత్రానికి ప్రజెంట్ చేస్తున్నారు. మనీషాకంద్కూర్ హీరోయిన్‌గా నటిస్తున్నారు.ఈ చిత్రంలో సీనియర్ హీరోయిన్ అభిరామి కీలక పాత్రలో కనిపిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఈ టీజర్, ట్రైలర్‌సాంగ్స్‌కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. సెప్టెంబర్ 13న ఈ సినిమా ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదలైంది ఈ సందర్భంగా ప్రీ రిలీజ్ ఈవెంట్ గ్రాండ్‌గా జరిగింది. ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో డైరెక్టర్ మారుతి మాట్లాడుతూ,'భలే ఉన్నాడే'తో టీమ్ అంతా ఏడాదిన్నర జర్నీ అవుతున్నారు. ఈ సినిమాతో అందరికీ ఎమోషన్ కనెక్షన్ ఉంది. సినిమా ఎప్పుడు రిలీజ్ అవుతుందా అనే ఎక్సైట్‌మెంట్‌తో అందరూ వర్క్ చేశారు. ఈ సినిమాతో ఒక కొత్త టీం స్కీన్‌మీదకు రావడం హ్యాపీగా వుంది. డెఫినెట్‌గా సినిమా డిసప్పాయింట్ చేయదు.ఈ ఈవెంట్‌కు వచ్చిన అందరికీ పేరుపేరున థాంక్స్. ఈ సినిమా చూడండి. ప్రీమియర్స్ ఉంటాయి. 13వ తేదీన సినిమా అవుతుంది. ఫ్యామిలీస్‌తో వెళ్లి చూడండి. డైరెక్టర్ సుబ్బు మాట్లాడుతూ, అందరికీ నమస్కారం, మారుతి అందరినీ నవ్వించే టాలెంట్ వున్న వ్యక్తి. మంచి మనిషి ఆ మంచితనం కచ్చితంగా నిలబడుతుంది. నాతోపాటు సాయిలాంటి మరో టాలెంట్‌ని సపోర్ట్ చేశారు. చాలామంచి కథ. సాయి అద్భుతంగా హ్యాండిల్ చేశారు తప్పకుండా హిట్ అవుతుందని అన్నారు. హీరో రాజ్‌తరుణ్ మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. ఉయ్యాల జంపాల తర్వాత నేను కలిసిన ఫస్ట్‌సెలబ్రెటీ మారుతి.అప్పట్నించి ఆయన నాతో ఒక సినిమా చేయాలని చెబుతుండేవారు. ఈ సినిమా భలే ఉన్నాడే కావడం నా అదృష్టం. మారుతికి థాంక్యూ వెరీమచ్. నిర్మాత కిరణ్ మమ్మల్ని నమ్మారు. చాలా పాజిటివ్ పర్సన్. శేఖర్ చంద్రతో ఇది నా మూడో సినిమా.ఈ సినిమాలో పని చేసిన వారందరికీ పేరుపేరున థాంక్స్. సెప్టెంబర్ 13న మా సినిమా రిలీజ్ అవుతుంది. అంతా కలిసి చూడదగ్గ సినిమా ఇది. అందరూ థియటర్లోనే సినిమా చూడాలని కోరుకుంటున్నాను. థాంక్యూ అన్నారు. హీరోయిన్ మనీష్ కంద్కూర్ మాట్లాడుతూ, నన్ను బిలీవ్ చేసి ఈ అవకాశం ఇచ్చిన మారుతికి థాంక్‌యూ. శివసాయి చాలా ఫ్యాషనేట్ డైరెక్టర్. ఆయన నుంచి చాలా విషయాలు నేర్చుకున్నాను. రాజ్‌తరుణ్ మూవీ అంత చాలా సపోర్టివ్‌గా వున్నారు. ఆయనతో వర్క్ చేయడం చాలా కంఫర్టబుల్‌గా అనిపించింది. ఈ సినిమాలో పనిచేసిన అందరికీ ధన్యవాదాలు. చాలా కొత్త కాన్సెప్ట్ ఉన్న సినిమా ఇది. నా క్యారెక్టర్ బబ్లీగా వుంటుంది. ఇందులో చేసిన కృష్ణ క్యారెక్టర్ నాకు ఎప్పటికీ గుర్తుండిపోతుంది. డెఫెనెట్‌గా నచ్చుతుందని అన్నారు. ప్రొడ్యూసర్ కిరణ్‌మాట్లాడుతూ, మారుతికి ధన్యవాదాలు. ప్రభాస్ చేస్తున్న ఎక్కువ సమయంలో మా కోసం కేటాయించారు. అది మాకు హ్యాపీగా వుంది. చంద్ర మంచి మ్యూజిక్ ఇచ్చారు. రాజ్‌తరుణ్, మనిషా అభిరామికి ఈ సినిమాలో పని చేసిన అందరికీ ధన్యవాదాలు. ఈ సినిమా ఫుల్‌పాజిటవ్‌గా వున్నాం, పెద్ద హిట్ అవుతుందని అన్నారు. మూవీ డైరెక్టర్ శివసాయి మాట్లాడుతూ, ఈ సినిమాకి ఆద్యుడు మారుతి. నా 15 ఏళ్ల కల భలే ఉన్నాడేని నిజం చేసిన మారుతికి ధన్యవాదాలు. నిర్మాత కిరణ్ చాలా ఎంకరేజ్ చేశారు. ఈ సినిమాలో పనిచేసిన వారందరికీ ధన్యవాదాలు. ఫ్యామిలీతో కలిసి చూడాల్సిన సినిమా చేశాం. నవ్వుకుని థియేటర్‌న్నుంచి బయటకు వస్తారు. అందరికీ థాంక్‌యూ వెరీమచ్ అని అన్నారు. మ్యూజిక్ డైరెక్టర్ శేఖర్ చంద్ర మాట్లాడుతూ, ఈ సినిమా మ్యూజిక్ గురించి చాలా మంచి ప్రశంసలు వస్తున్నాయి. ఈ విషయంలో ముందుగా మారుతికి కృతజ్ఞతలు. ఆయన నుంచి చాలా విషయాలు నేర్చుకున్నాను. ఈ సినిమాలో కామెడీ ఎంటర్‌టైన్ అన్ని అద్భుతంగా ఉంటాయి. నిర్మాత కిరణ్‌కు థాంక్స్. అందరూ థియేటర్‌లో సినిమా చూసి ఎంజాయ్ చేయండని అన్నారు.యాక్ట్రెస్ అభిరామి మాట్లాడుతూ, తెలుగులో నా రీఎంట్రీ సినిమా. మారుతి ఈ సినిమా గురించి చెప్పి ఇందులో క్యారెక్టర్ నేను చేస్తే బాగుంటది అన్నారు. కథ చెప్పిన తర్వాత చేస్తానని అన్నాను. చాలా వండరఫుల్ మూవీ. చాలా మంచి క్యారెక్టర్ చేశాను. గౌరీ లాంటి బ్యూటిఫుల్ క్యారెక్టర్ ఇచ్చిన డైరెక్టర్ సాయికి థాంక్స్. అందరూ థియేటర్‌కి వచ్చిసినిమా చూసి మమ్మల్ని సపోర్ట్ చేయాలని కోరుకుంటున్నానని అన్నారు. యాక్టర్ వీటీవీ గణేష్‌మాట్లాడుతూ,



మారుతి, ప్రభాస్ కలిసి చేస్తున్న సినిమాలో ఒక క్యారెక్టర్ చేశాను.ఆ సినిమా జరుగుతున్నప్పుడే మారుతి ఈ సినిమా గురించి చెప్పారు. అమేజింగ్‌గా అనినిపించింది. చాలా ఇంట్రెస్టింగ్ సినిమా ఇది అని అన్నారు. యాక్టర్ రాజా రవీంద్రమాట్లాడుతూ, అందరికీ నమస్కారం. ఈ సినిమా ఇంత బాగా రావడానికి కారణం మారుతిగారే. ఈ సినిమా పాయింట్ శివసాయివర్ధన్ చెప్పారు. శివసాయి కథ,మాటలు, మేకింగ్ చాలా అద్భుతంగా చేశారు. థాంక్‌యూ సోమచ్.

# 'మా నాన్న సూపర్ హీరో' టీజర్ లాంచ్ ఈవెంట్

నేచురల్ స్టార్ నాని లాంచ్ చేసిన నవ దళపతి సుధీర్ బాబు, అభిలాష్ రెడ్డి కంకర, వి సెల్యులాయిడ్స్, సిపిఎం ఎంటర్‌టైన్‌మెంట్స్ 'మా నాన్న సూపర్ హీరో' హార్ట్ వార్మింగ్ టీజర్ - అక్టోబర్ 11న థియేట్రికల్ రిలీజ్. నవ దళపతి సుధీర్ బాబు హోల్సమ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'మా నాన్న సూపర్ హీరో'తో అలరించబోతున్నారు. అభిలాష్ రెడ్డి కంకర దర్శకత్వంలో సిపిఎం ఎంటర్‌టైన్‌మెంట్, వి సెల్యులాయిడ్స్ బ్యానర్‌పై సునీల్ బలుసు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. మేకర్స్ ఇటీవల ఫస్ట్-లుక్ పోస్టర్‌ను రిలీజ్ చేసి ప్రమోషన్స్ ప్రారంభించారు. ఈరోజు నేచురల్ స్టార్ నాని ఈ సినిమా టీజర్‌ను లాంచ్ చేశారు. తన తండ్రితో సుధీర్ బాబుకు ఉన్న డీప్ ఎమోషనల్ బాండ్‌ని టీజర్ అద్భుతంగా ప్రజెంట్ చేసింది. సుధీర్ బాబు సాయాజీ షిండే, సాయిచంద్ ఇద్దరినీ నాన్న అని పిలుస్తుంటాడు. సాయాజీ షిండే పాత్ర అతని పట్ల అయిష్టత చూపిస్తుండగా, సాయి చంద్ పాత్ర సుధీర్ బాబుతో మంచి అనుబంధం కలిగి వుంటుంది. తన కొడుక్కి క్యాన్సర్ ఉందనే నెపంతో తన తండ్రి ఒకరి దగ్గర డబ్బు తీసుకున్నాడని తెలిసి సుధీర్ బాబు పాజిటివ్‌గా రెస్పాండ్ అవ్వడంతో టీజర్ ఆకట్టుకునేలా ముగిసింది.

తండ్రిని అమితంగా ప్రేమించే కొడుకు పాత్రలో సుధీర్ బాబు కూల్‌గా కనిపించారు. సాయాజీ షిండే, సాయిచంద్ విభిన్న పాత్రలలో ఆకట్టుకున్నారు. టీజర్‌లో రాజు సుందరం పాత్రను పరిచయం చేశారు. సాయాజీ షిండే, సాయిచంద్‌లతో సుధీర్ బాబుకు ఉన్న రిలేషన్స్ ఆసక్తిని రేకెత్తిస్తుంది. సినిమాపై అంచనాలను పెంచుతుంది. డైరెక్టర్ అభిలాష్ రెడ్డి కంకర మూడు ప్రధాన పాత్రలను ఆకట్టుకునేలా ప్రజెంట్ చేశాడు. సమీర్ కళ్యాణి విజువల్స్ చాలా అందంగా ఉన్నాయి. జై క్రిష్ హార్ట్ టచ్చింగ్ స్కోర్‌తో ఎమోషనల్ అప్పీల్‌ని ఎలివేట్ చేశాడు. ప్రొడక్షన్ వాల్యూస్ టాప్‌క్లాస్‌లో వున్నాయి. ఈ చిత్రానికి అనిల్ కుమార్ పి. ఎడిటర్, ఝాన్సీ గోజాల ప్రొడక్షన్ డిజైనర్. మహేశ్వర్ రెడ్డి గోజాల క్రియేటివ్ ప్రొడ్యూసర్. అభిలాష్ రెడ్డి కంకర, ఎంవిఎస్ భరద్వాజ్, శ్రవణ్ మాదాల రైటర్స్‌గా పని చేస్తున్నారు. టీజర్ ద్వారా అనౌన్స్ చేసినట్లు, మా నాన్న సూపర్ హీరో అక్టోబర్ 11న విడుదల కానుంది. టీజర్ లాంచ్ ఈవెంట్‌లో హీరో సుధీర్ బాబు మాట్లాడుతూ.. 'అందరికీ నమస్కారం. సుధీర్ బాబు సన్ ఆఫ్ పోసాని నాగేశ్వర రావు. మాకు గొప్ప జీవితాన్ని ఇవ్వడానికి నాన్న అహర్నిశలు కష్టపడేవారు. నాకు ఈ లైఫ్ ఇచ్చిన నాన్నకి ఈ సందర్భంగా థాంక్స్ చెప్పుకుంటున్నాను. నాన్న గురించి ఎంత చెప్పినా సరిపోదు. టీజర్ చూస్తే ఈ సినిమా థీం అందరికీ అర్థమై వుంటుంది. ఇది మార్వెల్ సూపర్ హీరో సినిమా కాదు. కానీ ఆ సినిమాల్లో హీరోలకి వుండే సూపర్ పవర్ ఈ సినిమాలో వుంది. ఆ పవర్ పేరు ప్రేమ. ఇద్దరు సూపర్ హీరోల మధ్య జరిగే లవ్ స్టోరీ ఇది. కథ విన్నప్పుడు ఎంత ఇష్టపడ్డానో, చేసినప్పుడు అంతే ఇష్టంగా చేశాను. మీరు చూసినప్పుడు కూడా అంతే ఇష్టంగా ఈ సినిమా చూస్తారనే నమ్మకం వుంది. మనందరికీ కనెక్ట్



అయ్యే ఎమోషన్ 'నాన్న'. నాకు హార్ట్‌ఫుల్‌గా నచ్చిన సినిమా ఇది. నా కెరీర్‌లో మోస్ట్ సాటిస్ఫైయింగ్ ఫిలిం ఇది. మీ ఫ్యామిలీ అందరితో వెళ్తే చాలా ఎంజాయ్ చేస్తారు. డైరెక్టర్ అభిలాష్‌తో కలిసి వర్క్ చేయడంలో చాలా ఎంజాయ్ చేశాను. తన ట్యాలెంట్‌ని అక్టోబర్ 11న ఆడియన్స్ విట్నెస్ చేస్తారు. నిర్మాతలు వంశీ, సునీల్ నాకు చాలా క్లోజ్ ఫ్రెండ్స్. మేమంతా కలసి సినిమాలని డిస్ట్రిబ్యూషన్ చేసేవాళ్లం. వారిబ్యానర్‌లో నేను హీరోగా చేయడం డ్రీంఫర్ మి.

# 'బందీ' టీజర్ లాంచ్

డిఫరెంట్ కాన్సెప్ట్, కంటెంట్ చిత్రాలను చేస్తున్న ఆదిత్య ఓం నుంచి బందీ అనే సినిమా త్వరలోనే రాబోతోంది. గల్లి సినిమా బ్యానర్ మీద ఈ మూవీని వెంకటేశ్వర రావు దగ్గు, తిరుమల రఘు నిర్మిస్తుండగా.. తిరుమల రఘు దర్శకత్వం వహించారు. తాజాగా ఈ చిత్రం నుంచి టీజర్‌ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో.. దర్శక నిర్మాత రఘు తిరుమల మాట్లాడుతూ.. 'ఇది నాకు మొదటి చిత్రం. ఈ ప్రయాణంలో ఎన్నో నేర్చుకున్నాను. ఆదిత్య ఓం సపోర్ట్ వల్లే ఈ మూవీని చేయగలిగాను. ఆయన ద్వారా ఎంతో నేర్చుకున్నాను. సినిమాలో కేవలం ఒక్క క్యారెక్టరే ఉంటుంది. ఆదిత్య వర్మ అనే పాత్రతోనే ఈ మూవీ ఉంటుంది. ప్రకృతిని నాశనం చేస్తున్న కార్పోరేట్ కంపెనీలకు సపోర్ట్ చేసే పాత్రలో ఆదిత్య కనిపిస్తారు. అలాంటి లీగల్ అడ్వైజర్ పాత్రని అడవిలో వదిలేస్తే ఏం జరుగుతుంది? అనేది ఆసక్తికరంగా ఉంటుంది. ప్రకృతిని ఎలా కాపాడుతాడు? అన్నది చివరకు చూస్తారు. కరోనా తరువాత ప్రకృతి మీద అందరికీ అవగాహన ఏర్పడింది. అందుకే ఈ కథను రాసుకున్నాను. ఆదిత్య ఓం ఎంతో ఒదిగి ఉండేవారు. టీంతో ఎంతోబాగా ఉండేవారు. మూడేళ్లలోఆయన్ను చాలా దగ్గర నుండి చూశాను. ఆరేడు నెలల క్రితమే షూటింగ్ పూర్తయింది. ప్రస్తుతం కొంత పని జరుగుతోంది. ఆదిత్య గారు సినిమాలో ఎక్కడా కూడా డూప్ వాడనివ్వలేదు. సొంతంగా యాక్షన్ సీక్వెన్స్ చేశారు. ఆయన ఇప్పుడు బిగ్ బాస్



షోలో ఉన్నారు. పంచభూతాలతో అడవిలో మమేకమైఉన్నారు. ఇప్పుడు బిగ్ బాస్‌షోతో భిన్న మనస్తత్వాలు కలిగిన మనుషులతో కలిసి ఉన్నారు. సక్సెస్ అయివస్తాడని ఆశిస్తున్నాను' అని అన్నారు. నరకాసుర నిర్మాత కారుమూరు మాట్లాడుతూ, 'రఘు ఈచిత్రాన్ని బాగాతీశారు. సినిమాకి ఏం కావాలో అది చేశారు. ఆదిత్యను ఇరవై ఏళ్ల క్రితం కలిశాను. ఆయననన్ను ఇన్నేళ్లుగా ఎంకరేజ్ చేస్తూనేఉన్నారు. సినిమాకుఎంతో కొంత మంచి జరుగుతుందని అను కున్నారు. మన అందరి కోసమే బిగ్‌బాస్ షోకి వెళ్లారు. ఆయన వల్లే నాకు ఈ సినిమా అవకాశం వచ్చింది' అన్నారు.యూఎస్ డిస్ట్రిబ్యూటర్, వీఎఫ్ఎక్స్ హెడ్‌జాకబ్ మాట్లాడుతూ.. 'డైరెక్టర్ రఘును హైద్రాబాద్‌లోకలిశాను. రంపచోడవరంలో షూటింగ్ చేసినప్పుడు చూశాను. ఆదిత్య ఓం నటించిన లాహిరి లాహిరి లాహిరిలో, ధనలక్ష్మి ఐలవ్యూ వంటి ఎన్నో చిత్రాలు విజయాన్ని సాధించాయి.

# వేటగాడే వేటాడబడితే..! ది లాస్ట్ డాన్స్ ఫైనల్ ట్రైలర్

సోనీ పిక్చర్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, మార్వెల్ వారు సంయుక్తంగా రూపొందించిన చిత్రం వెనమ్. ఈ మూవీ సిరీస్‌లో మూడవ భాగం వెనమ్ – ది లాస్ట్‌డాన్స్ ఈ అక్టోబర్ 25న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఇప్పటికే విడుదలైన వెనమ్ మూవీ సిరీస్‌లో మొదటి, రెండు భాగాలు వరల్డ్‌వైడ్‌గా మూవీ లవర్స్‌ని విపరీతంగా ఆకట్టుకున్నాయి. ఈ నేపథ్యంలో రాబోతున్న వెనమ్ – ది లాస్ట్ డాన్స్‌పై భారీ అంచనాలు ఏర్పడ్డాయి. ఆ అంచనాలకు తగ్గట్లుగానే ఇప్పటివరకు విడుదలైన ఈ మూవీ ప్రమోషనల్ కంటెంట్ సోషల్ మీడియాలో సంచలనాలుసృష్టిస్తూ దూసుకుపోతుంది. తాజాగా విడుదలైన వెనమ్–ది లాస్ట్ డాన్స్ ఫైనల్ ట్రైలర్ ప్రేక్షకుల్ని ఆకట్టుకుంటుంది. ప్రముఖ హాలీవుడ్ నటుడు టామ్ హార్డీ ప్రధాన పాత్రలో ఈ సినిమా సిరీస్ తెరకెక్కిన సంగతి తెలిసిందే. మ్యాడ్‌మ్యాక్స్, ది రెవినాంట్, ఇన్సెప్షన్ వంటి సినిమాల్లో నటించి టామ్ హార్డీ ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్నారు. టామ్ హార్డీ నటనతో పాటు వెనమ్ క్యారెక్టర్ చేసే యాక్షన్ సన్నివేశాలు వెనమ్–ది లాస్ట్ డాన్స్‌లో హైలట్‌గా నిలవబోతున్నాయి. సోనీ పిక్చర్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ వారు ఎక్స్‌క్లూసివ్‌గా ఇండియాలో ఈచిత్రాన్ని ఇంగ్లీష్‌తో పాటు తెలుగు, తమిళ, కన్నడ భాషల్లో భారీస్థాయిలో విడుదల చేస్తున్నారు. వెనమ్ -దిలాస్ట్‌డాన్స్ 3డితో పాటు ఐమాక్స్ 3డి వెర్షన్‌లో రాబోతోంది.



# సెప్టెంబర్ 20న 'మన్యం ధీరుడు'

ఆర్‌వివి మూవీస్ పతాకంపై శ్రీమతి ఆర్ పార్వతీదేవి సమర్పణలో నరేష్ డెక్కల దర్శకత్వంలో ఆర్‌వివి సత్యనారాయణ నటించి, నిర్మించిన చిత్రం "మన్యం ధీరుడు". ఆర్‌వివి సత్యనారాయణ అల్లూరి సీతారామరాజు పాత్రలో అత్యంత అద్భుతంగా నటన ప్రదర్శించి నటువంటి ఈ చిత్రం సెప్టెంబర్ 20వ తేదీన విడుదలకు సిద్ధమైంది. అరుకు, పాడేరు, హిమాచల్ ప్రదేశ్, కాశ్మీర్ ప్రదేశాలలో చిత్ర నిర్మాణం పూర్తి చేసుకుంది. అల్లూరి సీతారామరాజు నిజరూప చరిత్రను వెండి తెరపై ఆవిష్కరించడానికి నటులు ఆర్‌వివి సత్యనారాయణ గుర్రపు స్వారీ, కత్తి యుద్ధం, విలువిద్యల్లో శిక్షణ తీసుకున్నారు. మన్యం ధీరుడు చిత్రంలో యథార్థ సంఘటనలు ప్రజలకు అందించాలనే సంకల్పంతో ఆర్‌వివి సత్యనారాయణ ఈ చిత్రాన్ని నిర్మించారు. బానిస సంకెళ్లు తెంచుకుని బ్రిటీష్ తెల్ల దొరల పాలనకు చరమగీతం పాడే సన్నివేశాలు ఒళ్లు గగుర్పొడిచే విధంగా ఉంటాయి. ఈ చిత్రం కోసం భారీ ఖర్చుతో ఒక ఊరినే నిర్మించి అక్కడ షూట్ చేయడానికి సాహసోపేతమైనటువంటి సన్నివేశాలు ఎన్నో మన కళ్లకు కట్టినట్టు చూపించే చిత్రం మన్యం ధీరుడు. ఈ చిత్రానికి సంగీతం పవన్ కుమార్, కెమెరా వినీత్ ఆర్య మరియు ఫరూక్, ఎడిటర్ శ్యాం కుమార్.




# 'జనక అయితే గనక' నుంచి లిరికల్ సాంగ్

వెర్సటైల్ యాక్టర్ సుహాస్, సంగీర్తన హీరో హీరోయిన్లుగా రూపొందిన చిత్రం 'జనక అయితే గనక'. శిరీష్ సమర్పణలో దిల్ రాజు ప్రొడక్షన్స్ పతాకంపై హర్షిత్ రెడ్డి, హన్షిత రెడ్డి నిర్మించారు. సందీప్ రెడ్డి బండ్ల డైరెక్ట్ చేశారు. ఈ సినిమాను దసరా సందర్భంగా అక్టోబర్ 12న విడుదల చేస్తున్నారు. బలగం వంటి ఎమోషనల్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌ను అందించిన దిల్ రాజు ప్రొడక్షన్స్ నుంచి మరోసారి అన్ని వర్గాల ప్రేక్షకులకు నచ్చేలా ఎమోషనల్ ఫ్యామిలీ డ్రామాగా 'జనక అయితే గనక' విడుదలవుతుంది. ఇప్పటికే విడుదలైన ట్రైలర్, టీజర్, సాంగ్స్‌కు చాలా మంచి రెస్పాన్స్ వచ్చింది. తాజాగా ఈ చిత్రం నుంచి 'నువ్వే నాకు లోకం...' అనే లిరికల్ సాంగ్‌ను చిత్ర యూనిట్ విడుదల చేసింది. విజయ్ బుల్గానిన్ సంగీతం అందిస్తోన్న ఈ చిత్రంలోని ఈ పాటను కృష్ణకాంత్ రాయగా.. కార్తీక్ పాడారు.

'ఓసారైనా చూడవే ఉండిపోవే ఉండి పోవే.. వింటావా నా మాటనే ఉండిపోవే ఉండిపోవే.. మనసే ఇరుకై నలిగా నేనే గదిలో నువ్వు లేక నిదుర కుదురు చెదిరి పోయే నువ్విలా వదిలాకో' అంటూ దూరమైన భార్యపై తన ప్రేమను వ్యక్తం చేస్తున్న భర్త మనసులోని బాధ, ప్రేమ ఏంటో తెలుసు కోవాలంటే 'జనక అయితే గనక..' సినిమా చూడాల్సిందేనం





సందీప ధర్ న్యూ లుక్

# వరద బాధితులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేసిన మంత్రి గొట్టిపాటి



06పిఎన్‌డిజి13రైటప్:వరద బాధితులకు నిత్యావసర సరుకులు అందజేస్తున్న మంత్రి గొట్టిపాటి

**విజయవాడ సెప్టెంబరు 13 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్, విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే బోండా ఉమా మహేశ్వరరావుతో కలిసి విజయవాడలోని సింగ్ నగర్‌లో పర్యటించారు. వరద ప్రభావిత ప్రాంతాలు అయిన పలు డివిజన్లలోని సుమారు 3500 కుటుంబాలకు మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి కుమారుడు విఘ్నేశ్ రెడ్డి బాధితుల కోసం పంపిన నిత్యవసర సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవి కుమార్ మాట్లాడుతూ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా వరదలు విజయవాడను ముంచెత్తాయి. ఇంత విపత్తు సంభవించిన ప్పటికీ చంద్రబాబు నాయుడు ముందు చూపుతో సమర్థవంతం గా ఎదుర్కున్నాము. సీఎం చంద్రబాబు నాయుడు కలెక్టరేట్‌లో ఉంటూ మంత్రులను అధికార యంత్రాంగాన్ని ఎప్పటికప్పుడు సమన్వయం చేస్తూ బాధితులకు అండగా నిలిచారు. వరదలతో నష్టపోయిన వారిని ప్రభుత్వం తప్పకుండా ఆదుకుంటుంది. ఇందుకు సంబంధించి వరద నష్టం అంచనాకు కూడా ప్రత్యేక బృందాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసినట్లు మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. అంచనాలు పూర్తికాగానే పరిహారం అందిస్తామని అన్నారు. వరద బాధితులకు సాయంగా కందుల విఘ్నేశ్ రెడ్డి నిత్యవసర సరుకులను పంపిణీకి ముందుకు రావడంపై మంత్రి అభినందించారు.

## జాతీయ మెగా లోక్ అదాలత్‌ను వినియోగించుకోవాలి

### డిజిపి ద్వారకా తిరుమలరావు

**విజయవాడ సెప్టెంబరు 13 ప్రభాతవార్త ప్రతినిధి:** ఈరోజు జరిగిన ప్రత్యేక టెలికాన్ఫరెన్స్‌లో అన్ని జిల్లా ల ఎస్‌పి సిపిలతో మెగా లోక్ అదాలత్ రాజీ పడదగిన కేసులను డిజిపి సిహెచ్ ద్వారకా తిరుమల రావు ఐపిఎస్ సమీక్షించారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ నెల 14 శనివారం జరగనున్న లోక్ అదాలత్ లో అన్ని పోలీస్ స్టేషన్‌లలో పెండింగ్‌లో వున్న రాజీ పడదగిన కేసులను త్వరతిగతిన పూర్తి చేసి, తగు ఫలితాలు రాబట్టాని ఆదేశాలు జారీచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా జరుగుతున్న మెగా లోక్ అదాలత్ కోసం ప్రజలలో అవగాహన కల్పించాలి అని చెప్పారు. అదేవిదంగా రేపు జరగనున్న మెగాలోక్ అదాలత్ నందు ఉత్తమ ప్రతిభ కనబరచిన వారికి ప్రత్యేక బహుమతి ఇవ్వనున్నట్లు చెప్పారు. దీనితో పాటు డిజిపి ఆధీనంలో ఉన్న ఎపిఎస్‌ఆర్‌టిసి నందు కూడా ఈ మెగా లోక్ అదాలత్‌ను వినియోగించుకొని కేసులను రాజీ చేయాలని సూచించారు. ఈ టెలికాన్ఫరెన్స్ లో అన్ని జిల్లాల ఎస్‌పి లతో పాటు రేంజ్ ఐజిలు ఐజిపి లీగల్ ఎడిడి డిజిపి సిఐడి పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవాల్లో సాఫీగా వాహనాల పార్కింగ్ చేయించాలి

### - టిటిడి ఇఒ శ్యామలరావు

**తిరుమల,సెప్టెంబర్ 13ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వరస్వామి సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాల్లో భక్తుల వాహనాలు సాఫీగా పార్కింగ్ చేసేలా చూడాలని, బ్రహ్మోత్సవాల్లో గరుడసేవరోజు అదనపు పార్కింగ్ స్థలాలను గుర్తించాలని టిటిడి ఇఒ జె.శ్యామలరావు అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం తిరుమలలో ఉన్న పార్కింగ్ ప్రాంతాల్లో సుమారు 11వేల వాహనాలు పార్కింగ్ చేసే సదుపాయం ఉందన్నారు. అదనపు పార్కింగ్ కోసం ప్రణాళికలు సిద్ధంచేయాలని ఆయన ఆదేశాలిచ్చారు. అక్టోబర్ 4వతేదీ నుండి 12వరకు జరగనున్న వార్షిక బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు, భక్తులకు సౌకర్యాలు, వాహనాల పార్కింగ్‌పై టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, జెఇఒ వీరబ్రహ్మం, సివిఎస్ఒ శ్రీధర్, సిఇ సత్యనారాయణ, శ్రీవారి ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఇఇ 1 సుబ్రమణ్యం, రవాణా విభాగం జిఎం శేషారెడ్డి,విఎస్ఒలు ఎస్టీవిరామ్‌కుమార్, అల్లంసురేంద్ర, సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవితో కలసి శుక్రవారం సాయంత్రం తిరుమల అన్నమయ్యభవనంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా టిటిడి ఇఒ శ్యామలరావు మాట్లాడుతూ తిరుమలలో బ్రహ్మోత్సవాలకు అదనపు పార్కింగ్ సౌకర్యంతోబాటు బందోబస్తు,అదనపు సిబ్బంది ,సిసిటివి, అదనపు లగేజీ సెంటర్‌లు ఏర్పాట్లకోసం స్థానిక పోలీసులతో సమన్వయం చేసుకోవాలన్నారు. ఆలయ మాఢవీధుల్లో ఇంజనీరింగ్ పనుల పురోగతి, రవాణా, వసతి, అన్నప్రసాదాల పంపిణీ,శ్రీవారిసేవకులు, ఉద్యానవనవిభాగం అలంకరణలు, తగినన్ని లడ్డూల నిల్వ అంశాలపై ఇఒ సమీక్షించారు.





ప్రభుత్వ 100రోజుల ప్రణాళికపై అధికారులకు సూచనలిస్తున్న ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి

## ప్రభుత్వ శాఖల్లో 100రోజుల కార్యాచరణ ప్రణాళికను వేగవంతంగా అమలుచేయండి : సిఎస్

**సచివాలయం,ప్రభాతవార్త,సెప్టెంబర్ 13 :** రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక క్రింద ఆర్థికేతర మరియు స్వల్పకాలంలో పరిష్కరించ గలగిన అంశాలను వేగవంతంగా పూర్తి చేసేందుకు వెంటనే ఆయా శాఖలు తగిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ ఆదేశించారు.100రోజుల కార్యాచరణ ప్రణాళిక అమలుపై శుక్రవారం రాష్ట్ర సచివాలయంలో వైద్య,ఆరోగ్య,హోం, జిఏడి,న్యాయ,దేవాదాయ ధర్మాదాయ, ప్రణాళిక,ఎక్సైజ్,జలవనరులు,మైన్ స అండ్ జియాలజీ,ఇంధన, వ్యవసాయ, సహకార, పశుసంవర్ధక, మత్స్య,గ్రా వార్డు సచివాలయ,. సాంఘీక,బిసి మైనార్టీ ఈబిసి సంక్షేమం,చేనేత జౌళి శాఖలకు సంబంధించిన ప్రాధాన్యత అంశాలు,ముఖ్యంగా 100రోజుల్లో పరిష్కరించ గలిగే ఆర్థికేతర పరమైన అంశాలకు సంబంధించి సమీక్షించారు.వివిధ ప్రభుత్వ శాఖల్లో సత్వర పరిష్కారానికి అవకాశం ఉన్న మరియు ఆర్థికేతర అంశాలకు చెందిన వివిధ ప్రజా సమస్యలు లేదా ఇతర అంశాలను 100రోజుల్లోగా పరిష్కరించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టం చేశారు. అనంతరం శాఖలవారీగా 100 రోజుల్లో పరిష్కరించ దగ్గ ప్రాధాన్య తాంశాలపై వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని సీఎస్ నీరబ్ కుమార్‌ప్రసాద్ ఆదేశించారు.ఈ సమావేశానికి వర్చువల్‌గా వైద్య ఆరోగ్యశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు,హోమ్‌శాఖ ప్రత్యేక కార్యదర్శి విజయకుమార్,దేవాదాయ శాఖ కమీషనర్ ఎస్.సత్యనారాయణ పాల్గొన్నారు. అదే విధంగా సమావేశంలో దేవాదాయ శాఖ కార్యదర్శి ఎస్.సత్యనారాయణ,న్యాయశాఖ కార్యదర్శి సునీత,జిఏడి అదనపు కార్యదర్శి ఎన్.శ్రీనివాసరావు,ఇంకా ప్రణాళిక,ఎక్సైజ్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## స్వచ్ఛత హి సేవా' కార్యక్రమాలకు ప్రణాళికలను సిద్ధం చేయండి : మున్సిపల్ కమిషనర్ ధ్యానచంద్ర



**విజయవాడ కార్పొరేషన్, సెప్టెం బరు 13, ప్రభాతవార్త** స్వచ్ఛతే సేవాగా భావించి 'స్వచ్ఛత హి సేవ' నినాదం తో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల కనుగుణంగా సెప్టెంబరు 17 నుండి అక్టోబరు 2వ తేదీ వరకు స్వచ్ఛత హి సేవ కార్యక్రమాలకు ప్రణాళికలు సిద్ధం చేయమని విజయవాడ మున్సిపల్ కమీషనర్ ధ్యానచంద్ర అధికారులను ఆదేశించారు. బుడమేరు వరదల తర్వాత విజయవాడ నగర ప్రజలకు స్వచ్ఛతలో సహాయ పడుతూ,ప్రజలను,వివిధ కళాశాల విద్యార్థినీ విద్యార్థులతో స్వచ్ఛత కార్యక్రమాలు రూపొందించేటట్టు ప్రణాళికలను సిద్ధం చేయమని అధికారులను ఆదేశించారు.

# పుంగనూరు నుంచే బిజెపి ప్రభంజనం మొదలవ్వాలి

### - రాయలసీమ జోన్ ఇన్‌చార్జి బిట్ర శివన్నారాయణ



పుంగనూరు పార్టీ సమావేశంలో మాట్లాడుతున్న రాయలసీమ జోనల్ ఇన్‌చార్జి బిట్ర శివన్నారాయణ

**పుంగనూరు, సెప్టెంబరు 13 ప్రభాతవార్త :** మూడుదశాబ్దాల క్రితమే పుంగనూరు నియోజకవర్గ ప్రజలు బిజెపిను ఆదరించారని, రానున్న ఎన్నికలలో పుంగనూరు నుంచే బిజెపి ప్రభంజనం ప్రారంభం కావాలని బిజెపి రాయలసీమ జోన్ ఇన్‌చార్జి బిట్ర శివన్నారాయణ పిలుపునిచ్చారు. శుక్రవారం పార్టీ నియోజకవర్గ సభ్యత్వ సమీక్షా కార్యక్రమం నియోజకవర్గ ఇన్‌చార్జి గన్నా మదన్‌మోహన్ అధ్వర్యంలో జరిగింది. రాజంపేట పార్లమెంటరీ ఇన్‌చార్జి చంద్రమౌళి,రాజంపేట జిల్లా అధ్యక్షుడు సాయిలోకేష్‌లు ముఖ్యఅతిధులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడుదశాబ్దాల క్రితం ఇక్కడ దివంగత వెంకటమునివేలు వెలిగించిన బిజెపి దీపం నేటికీ కాంతులీను తోందన్నారు. రాయలసీమ జోన్ ఇన్‌చార్జి బిట్ర శివన్నారాయణ మాట్లాడుతూ పార్టీ ఇన్‌చార్జి గన్నా మదన్ అధ్వర్యంలో పుంగనూరు నియోజకవర్గంలో పార్టీ లక్షలాది మంది సభ్యత్వాన్ని సాధించగలు తుందనా న్నరు. నియోజకవర్గ పరిధిలో ప్రతి గ్రామం నుంచి ప్రతి ఇంటి నుంచి సభ్యత్వం నమోదు కావాల్సి ఉందన్నారు. 880000 2024 నెంబరుకు మిస్‌కాల్ ఇవ్వడం ద్వారా, క్యూఆర్‌కోడ్ స్కాన్ చేయడం ద్వారా,నమో యాప్ ద్వారా మూడు విధాలుగా సభ్యత్వాలు నమోదు చేసుకోవచ్చన్నారు. ఈదఫా ఎన్నికలలో ఇన్‌చార్జి మదన్ సారధ్యంలో పుంగనూరు నుంచే బిజెపి ఆధిపత్యం ప్రారంభం కావాల్సి ఉందని, వచ్చేఎన్నికలకు బిజెపి రాష్ట్రంలో అత్యంత బలీయమైన పార్టీగా మారబోతోందన్నారు. కార్యక్రమంలోపార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శులు ఎల్లంపల్లిప్రశాంత్,శ్రీనివాస్‌యాదవ్,అశోక్‌గజపతిరాజు,రాష్ట్రబిజెవైఎం ఉపాధ్యక్షుడు మాదాసు లోకేష్, జిల్లా ఉపాధ్యక్షురాలు మల్లికారాణి, ఎస్సీ మోర్చాజిల్లా అధ్యక్షుడు నర్సింహులు, రూరల్ అధ్యక్షుడు నారాయణ,పట్టణాధ్యక్షుడు బాబు,చౌడేపల్లి అధ్యక్షుడు కడియాల మనోహర్, సదుం అధ్యక్షుడు ఉమామహేశ్వర రావు, పులిచర్ల అధ్యక్షుడు మునిరత్నం,పార్టీ సీనియర్ నాయకులు టివిఎస్ ప్రసాద్, రాజాజెట్టి, పార్టీ నాయకులు,కార ్యకర్తలు పాల్గొన్నారు.



రైల్వే డీఎస్‌సి నూతన కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న డీఆర్ఎం విజయకుమార్

## ప్రయాణీకుల రక్షణే ధ్యేయంగా పనిచేయండి

### డిఆర్ఎం విజయ్‌కుమార్

**గుంతకల్లు రైల్వే, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త** ర్రైల్వే ప్రయాణీకులకు పూర్తిస్థాయిలో రక్షణ, భద్రత కల్పించడమే ధ్యేయంగా పనిచేయాలని డీఆర్ఎం యం.విజయ్‌కుమార్ అన్నారు. స్థానిక డీఆర్ఎం కార్యాలయంలో రూ.27 లక్షల వ్యయంతో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కొత్తగా నిర్మించిన డివిజినల్ సెక్యూరిటీ కమీషనర్ కార్యాలయాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించారు. రైళ్లలో నేరాల సంఖ్యను తగ్గించడంతోపాటు రికవరీ రేటును పెంచాలన్నారు. ప్రయాణీకుల సౌకర్యార్థం జీఆర్‌పీ, లోకల్ పోలీసులతో సమన్వయంతో కలిసి పనిచేయాలన్నారు.

కార్యక్రమంలో అదనపు డీఆర్ఎం యు.సుధాకర్, సీనియర్ డీఎస్‌సీ టి.మురళీ కృష్ణ, రైల్వే ఉన్నతాధికారులు పగడాల వి. రామిరెడ్డి, శ్రీనివాస్, తేజదీప్, మంగాచార్యులు, నందగోపాల్, ఏఎస్‌సీ రాజశేఖర్‌రెడ్డి, డీఎస్‌సీ, ఆర్‌పీఎస్ కార్యాలయాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# లోక కళ్యాణం కోసం వినాయక హోమాలు-పూజలు

**శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 13 ప్రభాతవార్త** లోక కళ్యాణార్థం ప్రతి ఏడాది ఇక్కడి బేరివారి మండపం వద్ద నిర్వహించే వినాయక చవితి బ్రహ్మోత్సవాల్లో భాగంగా వినాయక హోమాలు శుక్రవారం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.రాష్ట్ర బిజెపి కార్యదర్శి, మాజీ ధర్మకర్తల మండలి చైర్మెన్ కోలా ఆనంద్ సారధ్యంలో ఇక్కడ భారీ ఎత్తున నవగ్రహ హోమాల్ని ఏర్పాటు చేశారు. 1994 నుంచి ఇక్కడి బేరివారి మండపం వద్ద హోమాలు నిర్వహించటం ఆనవాయితీ. పంటలకు నిలయమైన జిల్లాలోని తూర్పు మండలాల్లో వర్షాలు సమృద్ధిగా కురిసి, పంటలు పండాలని గాదులు నిండాలని, ప్రజలు అభివృద్ధి పథంలో నడవాలని హోమాలు నిర్వహించటం ఆనవాయితీ. ఈ నేపథ్యంలో శుక్రవారం ఉదయం నుంచి బేరి వారి మండపం వద్ద భారీ ఎత్తున రెండు హోమ గుండాలను ఏర్పాటు చేసి వేదపండితులు పర్యవేక్షణలో ప్రత్యేకంగా రప్పించిన వేదపండితుల వేదఘోషతో పట్టణం దద్దరిల్లింది. హోమాల పొగతో పునీతమైంది. రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాలుతో తల్లడిల్లుతుంటే తిరుపతి జిల్లాలోని శ్రీకాళహస్తి ప్రాంతాల్లో వర్షాభావం మరో వైపు రైతులకు గిట్టుబాటు ధరలేక తల్లడిల్లుతున్నారు. ఈ పరిస్థితిల్లో ప్రకృతిని పూజించటమే శరణ్యంగా హోమాలు నిర్వహిస్తున్నారు. సాధారణంగా వర్షాల కోసం శ్రీకాళహస్తీశ్వరాలయంలో వరుణ జపం నిర్వహించటం ఆనవాయితీ. సాంప్రదాయ బద్ధంగా ఈ జపాన్ని నిర్వహించటం మృత్యుంజయ ఆలయం వద్ద అభిషేకం నిర్వహిస్తే వర్షాలుసమృద్ధిగా కురుస్తాయనే నమ్మకం ఈ ప్రాంతాల్లో ఉంది. శుక్రవారం పట్టణ నడిబొడ్డులోని బేరివారి మండపం వద్ద వినాయక హోమాల్ని నిర్వహించారు. వేదపండితులు శాస్త్రోక్తంగా పూజలు, హోమాలు జరిపి వినాయకుని ప్రార్థించారు. ఈ కార్యక్రమాలకు బిజెపికి తెలుగుదేశం,జనసేన నాయకులు కార్యకర్తలు సహకరించారు. పట్టణ ప్రముఖులు హాజరై వినాయకుని ప్రార్థించారు. ఉదయం నుంచి హోమాలు నిర్వహించి మధ్యాహ్నం పూర్ణాహుతి గావించారు.నిలువెత్తు వినాయకునికి పూజలు జరిపారు. ఈ కార్యక్రమాల్లో మాజీ ఎంఎల్ఏ ఎస్‌సివి నాయుడు, తెలుగుయువత నాయకుడు సత్రవాడ ప్రవీణ్,మాజీ మున్సిపల్ చైర్మెన్ ముత్యాల పార్థసారధి, కొట్టే సాయి,బిజెపి నాయకులు జివి అమర్ నాథ్,పుణ్యం ఢిల్లి కుమార్,మాధవ మహేష్ గోగినేని భాస్కర్ నాయుడు, అంజూరు వెంకటేశ్ బాబు పట్టణ ప్రముఖులు హాజరయ్యారు. వినాయక హోమాల సందర్భంగా బేరివారి మండపం వద్ద కోలా ఆనంద్ సారధ్యంలో భారీ ఎత్తున సహపంక్తి భోజనాల్ని ఏర్పాటు చేశారు. వేలాది మందికి ఇక్కడ భోజనం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పోలీసులు ట్రాఫిక్‌ను మళ్లించారు.



హోమాలకు పూజా సామగ్రిని తీసుకెళ్తున్న కోలా.ఆనంద్ కుమార్

## ద్రవిడ వర్సిటీ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు 2.46కోట్ల మేర జీతాలు మంజూరు

**కుప్పం, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త** ఏడాది కాలంగా వేతనాలు లేక అవస్థలు పడుతున్న ద్రవిడ వర్సిటీ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ప్రభుత్వం తీపి కబురు అందించింది. వర్సిటీలో పనిచేస్తున్న 254మంది మంది ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు వేతనాల నిమిత్తం 2.46 కోట్ల రూపాయల నిధులను మంజూరు చేస్తూ ప్రభుత్వ కార్యదర్శి జానకి ముత్తుసామి శుక్రవారం జిఒను విడుదల చేశారు. ఈ నిధులను ఔట్ సోర్సింగ్ ఏజెన్సీ అయిన చిత్తూరు గొసియా వాలంటరీ సొసైటీ పేరిట 2.46 కోట్లను స్పెషల్ గ్రాంట్ కింద మంజూరు చేసింది. గత వైఎస్సార్సీ పాలననుంచే ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు వేతనాలు రాకపోగా ఉద్యోగులు సమ్మెకు దిగిన విషయం విదితమే. వర్సిటీ ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలను ఎమ్మెల్సీ, సమన్వయ కమిటీ ఛైర్మన్ డా॥ కంచర్ల శ్రీకాంత్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ల దృష్టికి తీసుకెళ్లారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు నిధులు మంజూరు చేసింది. ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు జీతాలు మంజూరు చేయడం పట్ల సిఎం చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేష్, ఎమ్మెల్సీ డా॥ కంచర్ల శ్రీకాంత్‌కు వర్సిటీ ఉపకులపతి ఆచార్య దొరస్వామి, రిజిస్ట్రార్ ఆచార్య కిరణ్‌కుమార్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు కృతజ్ఞతలు తెలిపారు.

# తిరుమల సమాచారం

## మహా గణనాథుడికి రూ.2 కోట్ల 70 లక్షల కరెన్సీ నోట్లతో అలంకరణ



**విజయవాడ,సెప్టెంబర్ 13 ప్రభాతవార్త ప్రతినిధి:** ఎన్టీఆర్ జిల్లా నందిగామ పట్టణంలో గణపతి నవరాత్రి మహోత్సవాలుఘనంగా నిర్వహిస్తున్నారు. ఉత్సవాల్లో భాగంగా నందిగామ పట్టణంలోని వాసవి మార్కెట్ గణేష్ ఉత్సవ కమిటీ 42 వ వార్షిక ఉత్సవాలను నిర్వహిస్తోంది.ఈ కమిటీ ఆధ్వర్యంలో పూజలందుకుంటున్న రాజ దర్బార్‌పై పూజలందుకుంటున్న ఏడవ రోజు శుక్రవారం మహాగణాధిపతికి రెండు కోట్ల 70 లక్షల రూపాయల కరెన్సీ నోట్లతో ప్రత్యేక అలంకరణ చూపరులను ఆకట్టుకుంటుంది. ఈ ఉత్సవ పంధిట్లో వరదలు ప్రభాశం మళ్ళీ తలెత్తకుండా, దేశ శ్రేయస్సును కాంక్షిస్తూ టీటీడీ వేద పండితులు దివి ధన్వంతరి ఆచార్యులు దివిరత్న కృష్ణమాచార్యులు, దివి ఆధోక్షజా ఆచార్యుల పర్యవేక్షణలో అలివేలుమంగా పద్మావతి సమేత శ్రీనివాస దివ్య కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ పవిత్ర శ్రీవారి కల్యాణ మహోత్సవంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. స్థానిక ముక్కోటి మహా మండపంలో ని సింహవాహనంపై మహాగణాధిపతికి పూలంగి సేవ కన్నుల పండుగ జరిగింది. కూరగాయల మార్కెట్ గాంధీ సెంటర్ మెయిన్ బజార్ పలుచోట్ల ఏర్పాటుచేసిన మహాగణాదిపతికి విశేష అర్చనాదిపూజలు జరిగాయి. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని గణనాథుడికి ప్రత్యేక పూజలు గావించారు.

## బూందీ పోటులో భద్రతపై దృష్టి

### - లడ్డూకౌంటర్ల తనిఖీల్లో ఇఒ శ్యామలరావు



**తిరుమల,సెప్టెంబర్ 13ప్రభాత వార్తప్రతినిధి:** ఏడు కొండల వేంకటేశ్వరస్వామి దర్శనార్థం తిరుమలకు వస్తున్న భక్తులకు పవిత్రంగా అందించే లడ్డూ ప్రసాదాలను నాణ్యతగా తయారు చేయాలని, ఇందుకు ముందుగా బూందీ తయారీలో నాణ్యత, భద్రత ప్రమాణాలు పాటించాలని టిటిడి ఇఒ జె.శ్యామలరావు పోటు అధికారులను ఆదేశించారు. లడ్డూల తయారీలో కీలకమైన బూందీ పోటులో సురక్షిత ప్రమాణాలను పాటించాలని, ఇందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. పోటు కార్మికులు మెళకువలు పాటిస్తూ బూందీ తయారీ చేయాలన్నారు. శుక్రవారం సాయంత్రం తిరుమలలో టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, జెఇఒ వీరబ్రహ్మం, సివిఎస్ఒ శ్రీధర్, సిఇ సత్యనారాయణ, శ్రీవారి ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, పోటు ఎఇఒ శ్రీనివాసులుతో కలసి లడ్డూకౌంటర్లను, బూందీ తయారీ పోటును తనిఖీ చేశారు.అదనపు లడ్డూల నిల్వ జాగ్రత్తగా ఉంచాలన్నారు. బూందీ పోటులో సురక్షిత ప్రమాణాలు పాటించేలా నివేదికలు రూపొందించాలన్నారు. ఈ సందర్భంగా పోటు కార్మికులతో కూడా ఇఒ మాట్లాడి సలహాలు తీసుకున్నారు.

## దేశం అగ్రగామిగా అభివృద్ధిచెందేలా ప్రధాని సంకల్పం నెరవేరాలి:బిజెపి నేత అరుణ



**తిరుమల,సెప్టెంబర్ 13ప్రభాతవార్తప్రతినిధి:** భారతదేశం అన్ని రంగాల్లోనూ అగ్రగామిగా అభివృద్ధిచెందాలని ప్రధాని నరేంద్రమోదీ సంకల్పం నెరవేరాలని, ఇప్పటికే ఆర్థికంగా దేశం పురోగతి సాధిస్తుందని తెలంగాణ బిజెపి ఎంఎల్ఏ డికె అరుణ తెలిపారు. ప్రధానిగా మోదీ చేస్తున్న అభివృద్ధి పనులు, ఆయన అన్ని వర్గాల ప్రజల సంక్షేమంతో దేశం ముందుకు వెళుతోందన్నారు. పార్లమెంట్ ఎన్నికల తరువాత చాలారోజులుకు కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి దర్శనానికి రావడం జరిగిందన్నారు. ఇక్కడ స్వామివారి దర్శనం చేసుకుని ఆశీస్సులందుకున్నట్లు ఆమె తెలిపారు. కుటుంబసభ్యులతో కలసి ఆమె శుక్రవారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో శ్రీవారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు దర్శనం చేయించి వేదాశీర్వచనం అందించారు. స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## సంస్థ వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్లడంలో వేదవిద్యార్థులదే బాధ్యత

### - టిటిడి మాజీ ఇఒ ఎల్‌వి సుబ్రమణ్యాం



**తిరుమల,సెప్టెంబర్ 13ప్రభాత వార్త ప్రతినిధి:** ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానంలో ధర్మగిరి వేదవిజ్ఞానపీఠంలో గత ఒకటిన్నర శతాబ్దంలో వేద రంగంలో ఎందరో ప్రముఖులను తయారుచేసిందని ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి, టిటిడి విశ్రాంత ఇఒ ఎల్‌వి సుబ్రమణ్యాం తెలిపారు. ఈ సంస్థ వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్ళడం ప్రతి విద్యార్థి బాధ్యత అన్నారు. వేదవిద్యార్థులు ఇతరులకు ఆదర్శంగా నిలవాలని, సనాతన హిందూ ధర్మసంరక్షకులుగా వ్యవహరించాలని ఆయన ఉద్బోధించారు. శుక్రవారం మధ్యాహ్నం తిరుమలలోని ధర్మగిరి వేదవిజ్ఞానపీఠంలో గణేశ నవాహ్నిక ఉత్సవాల్లో టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరితో కలసి ఎల్‌వి సుబ్రమణ్యం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వందలాదిమంది విద్యార్థులకు వేదవిజ్ఞానాన్ని ప్రసాదిస్తున్న ధర్మగిరి విజ్ఞానపీఠం దేశంలోనే పురాతన విద్యాసంస్థల్లో ఒకటన్నారు. విద్యార్థులు తమవిద్యాసంస్థ గొప్ప చరిత్ర గురించి ముందుగా తెలుసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.టిటిడి అదనపు ఇఒ వెంకయ్యచౌదరి మాట్లాడుతూ విద్యార్థులకు వేదవిద్యనందించడమే కాకుండా వారి శారీరక, మానసిక ధృఢత్వాన్ని పెంపొందించడంపై దృష్టి సారిస్తున్నామన్నారు. తిరుమలలో విద్యార్థులకు యోగా, ధ్యానంతోబాటు క్రీడా సముదాయాన్ని కూడా ఏర్పాటుచేయనున్నట్లు వెంకయ్యచౌదరి తెలిపారు. వేదవిద్యార్థులకు వివిధ అంశాలపై అవగాహన కల్పించేందుకు,వారి భవిష్యత్‌ను నిర్మించుకోవడానికి ,వారి వ్యక్తిత్వ వికాసానికి ఉపయోగపడేలా వివిధరంగాల ప్రముఖులతో తరచూ ఉపన్యాసాలు ఏర్పాటుచేస్తున్నామన్నారు. అంతకుముందు విజ్ఞానపీఠం ప్రాంగణంలో వీరగణపతి ఉత్సవ పూజల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ధర్మగిరి ప్రిన్సిపాల్ కెఎస్ఎస్ అవధాని, విఎస్ఒ అల్లం సురేంద్ర, సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి, వేద అధ్యాపకులు , విద్యార్థులు పాల్గోన్నారు.

## విజయవాడలో విధి నిర్వహణలో ఉన్న ఎఆర్ కానిస్టేబుల్ ఆకస్మిక మృతి

**విజయవాడ సెప్టెంబరు 13 ప్రభాతవార్త ప్రతినిధి:** విజయవాడలో విధి నిర్వహణలో చంద్రనాయక్ అనే ఎఆర్ కానిస్టేబుల్ ఆకస్మికంగా మృతి చెందారు.స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో విధినిర్వహణలో ఉండగా గుండెపోటు చంద్రనాయక్ ఛాతిలో నొప్పితో కుప్పకూలారు.ఆయనను సహచర ఉద్యోగులు తక్షణమే స్పందించి ఆంధ్ర హాస్పిటల్‌కు తరలించారు.అయితే అప్పటికే ఆయన మృతి చెందినట్లుగా ఆంధ్రహాస్పిటల్ వైద్యులు ధ్రువీకరించారు. సీఎం కాన్వాయ్ ఎస్కార్ట్ వాహనంలో డ్యూటీ నిమిత్తం వచ్చినట్లుగా సమాచారం. తమ సహచరుడు మృతి చెందడం బాధాకరని నాయక్ సహా ఉద్యోగులు వ్యాఖ్యానించారు. సిఎం చంద్రబాబు తీవ్ర విచారం వ్యక్తం చేశారు.

# పలువురు ఎపిపిల నియామకాలను రద్దు చేస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు

**విజయవాడ క్రైం,సెప్టెంబరు 13,ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా పలు విభాగాల కేసులకు సంబంధించి నియామకమైన స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌ల నియామకాలను రద్దు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు రాష్ట్ర హోం డిపార్ట్‌మెంటు తరపున ఈ ఉత్తర్వులు జారీ అయ్యాయి. నిత్యావసర వస్తువుల చట్టం ప్రకారం నమోదైన కేసులకు సంబంధించి జాయింట్ కలెక్టర్‌ల వద్ద ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్‌లుగా నియామకం కాబడ్డ పలువురు ఎపిపిల నియామకాన్ని జాయింట్ కలెక్టర్ల వద్ద కేసులు లేని కారణంగా ఆయా ప్రాంతాలలో నియామకం అయిన స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ల నియామకాన్ని రద్దు చేయమని కోరుతూ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్స్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయడంతో ఆ మేరకు వీరి నియామకాలను ప్రభుత్వం తరపున హోం శాఖ కార్యదర్శి కుమార్ విశ్వజిత్ ఈ నియామకాలను రద్దు చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఒంగోలులో ఎసెన్షియల్ కమోడిటీస్ చట్టం కేసులను వాదించేందుకు ప్రభుత్వం తరపున స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా నియమింపబడ్డ పివిఆర్ రాఘవరావు, అనంతపురంలో నియామకమైన కె.నర్సింహారెడ్డి, నెల్లూరు జిల్లాకు సంబంధించి నియామకమైన కురిచేటి లక్ష్మీనారాయణల నియామకాలను రద్దు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. సిఐడి కేసులు చేసేందుకు నియామకమైన ఎపిపిలకు కూడ ఉద్వాసన రాష్ట్ర వ్యాప్తంగా సిఐడి పోలీసులు నమోదు చేసిన కేసులలో ప్రభుత్వం తరపున వాదించేందుకు గాను రాష్ట్ర వ్యాప్తంగా స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌లుగా నియామకం కాబడ్డ 13 మంది నియామకాలను కూడ రద్దు చేయమని,సిఐడి అడిషనల్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ పంపిన వినతి మేరకు ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంతా నియామకమైన 13 మంది స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌ల నియామకాలను రద్దు చేసింది. విజయనగరం జిల్లాకు సంబంధించి సిఐడికి సంబంధించిన కేసులు చేయడానికి గాను నియామకం కాబడ్డ నండూరి వెంకట సత్య లింగేశ్వర్,విశాఖపట్నం-ఎ.శేషుబాబు,కాకినాడ-పిల్లి శ్రీనివాస్,ఏలూరు-మంద్రా రాజేంద్ర, మచిలీపట్నం- కె.మెహర్‌ప్రసాద్, విజయవాడ-బి.సత్యన్నారాయణ,గుంటూరు-జి.శివప్రసాదరెడ్డి ,ఒంగోలు-కె.నాగేశ్వరరావు,నెల్లూరు-నన్నం కనకాద్రి చెన్నయ్య,చిత్తూరు-పి.విజయకృష్ణారెడ్డి,అనంతపూర్-పి.రాజశేఖర్,కర్నూలు-వి.నాగ లక్ష్మి,కడప-జి.వెంకటేశ్వరరెడ్డిల నియామకాలను రద్దు చేస్తూ హోం శాఖ ఉత్తర్వులు జారీ చేసింది.



నీరు చెట్టుపై మంత్రివర్గ ఉపసంఘం బేటీ దృశ్యం

# 'నీరు చెట్టు' పథకం కింద రూ.256 కోట్లు నిధులు విడుదల

**విజయవాడ సెప్టెంబరు 13 ప్రభాతవార్త ప్రతినిధి:** నీరు చెట్టు పథకం బిల్లులు విడుదల చేసేందుకు మంత్రివర్గ ఉపసంఘం నిర్ణయం తీసుకుంది. మొదటి విడతగా రెండు రోజుల్లో 256 కోట్లు విడుదల చేసేలా బిల్స్ అప్లోడ్ చేయాలని ఈ సమావేశంలో కీలకంగా నిశ్చయించారు. ఈ నిధుల విడుదల జాప్యం జరుకుండా అధికారులంతా సమన్వయంతో వ్యవహరించి, నిర్ణయం తీసు కోవాలన్నారు. గత ప్రభుత్వంలో నీరు చెట్టు పథకం పెండింగ్ బిల్లులు విడుదలకు సంబంధించి ఇరిగేషన్ శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ తో సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఇరిగేషన్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ జి.సాయిప్రసాద్ ఈ ఎన్సీ ఎం వెంకటేశ్వరరావు మైనర్ ఇరిగేషన్ సిఈ వై శ్రీనివాస్. మొదటి విడతగా రెండు రోజుల్లో 256 కోట్లు విడుదల చేసేలా బిల్స్ అప్లోడ్ చేయాలని నిర్ణయం. మిగిలిన బిల్లులుపై కూడా దృష్టి పెట్టి త్వరలోనే పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలను మంత్రివర్గం ఉపసంఘం నిర్ణయిం చారు. గత ప్రభుత్వం ఈ పథకం నిధుల చెల్లింపులో చేసిన జాప్యం,అక్రమాలపై విచారణ జరపాలని మంత్రి వర్గ ఉపసంఘం తీర్మానం చేసింది, పథకాన్ని ప్రయోజనకరంగా నిర్వహించాలన్నారు.

# ఎం.ఎస్.ఎం.ఇ.లను ప్రోత్సహించేలా త్వరలో నూతన విధానం

## క్రెడిట్ గ్యారెంటీ ఫండ్ ట్రస్టు ద్వారా రూ.5వేల కోట్లు రుణ సౌకర్యం



### ఎమ్.ఎస్.ఎం.ఇ సెర్ప్ శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్

**విజయవాడ సెప్టెంబరు 13 ప్రభాతవార్త ప్రతినిధి:** సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలను పెద్ద ఎత్తున ప్రోత్సహించేలా త్వరలో నూతన ఎం.ఎస్.ఎం ఈ విధానాన్ని రాష్ట్రంలో అమల్లోకి తీసుకువస్తున్నట్లు రాష్ట్ర ఎమ్.ఎస్.ఎం. ఈ సెర్ప్, ఎన్ఆర్ఐ ఎంపవర్మెంట్ శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు. గురువారం రాష్ట్ర సచివాలయం పబ్లిసిటీ సెల్లో ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ రాష్ట్రంలో సూక్ష్మ చిన్న మధ్యతరహా పరిశ్రమలను మరింత బలోపేతం చేసే దిశగా పలు నిర్ణయాలు తీసుకుంటూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో సచివాలయంలో సమీక్ష జరిగినట్లు ఆయన తెలిపారు. 2014-19మధ్య కాలంలో ఎమ్.ఎస్.ఎం.ఈ లను ప్రోత్సహిస్తూ పలు విధానాలు అమలు చేయడంతో పాటు 2018 లోనే ఎం.ఎస్.ఎం.ఈ డవలెప్మెంట్ కార్పొరేషన్ ను ఏర్పాటు చేసి కేంద్ర నిధులను పెద్ద ఎత్తున వినియోగించుకోవడం జరిగిందన్నారు. అయితే గత ప్రభుత్వ హయాంలో ఆ విధానాలు అన్నీ పూర్తిగా నీరుగారిపోయాయని ఎమ్.ఎస్.ఎంఈ లు పలు ఇబ్బందులను ఎదుర్కోవడం జరిగిందన్నారు. దాదాపు రూ.1500 కోట్ల మేర ప్రోత్సహకాలను ఎమ్.ఎస్.ఎం.ఈ చెల్లింపు చేయకుండా నిలుపుదల చేసిందన్నారు. అటువంటి ఇబ్బందికర పరిస్థితులను అన్నింటినీ అధిగమిస్తూ ఎమ్.ఎస్ఎం ఈ లో నూతనోత్సహాన్ని తీసుకువచ్చే విధంగా తగు చర్యలు తీసుకోనున్నట్లు ఆయన తెలిపారు. ఎటువంటి కొలేటరల్ గ్యారెంటీ లేకుండా ఎమ్ఎస్ఎంఈలకు దాదాపు రూ.5వేల కోట్ల మేర ఋణ సౌకర్యం కల్పించే విధంగా కేంద్ర ప్రభుత్వం అమలు పర్చేన క్రెడిట్ గ్యారెంటీ ఫండ్ ట్రస్టుకు రూ.100 కోట్ల గ్రాంట్ ను ముఖ్యంమత్రి ప్రకటించడం జరిగిందన్నారు. ర్యాంప్ కార్యక్రమం క్రింద రాష్ట్రానికి రూ.100 కోట్ల మేర నిధులను కేంద్ర మంజూరు చేయడం జరిగిందని ఈ కార్యక్రమంద్వారా రాష్ట్రంలోని టీ,కిరణా షాపులు మొదలుకొని అన్ని ఎం.ఎస్.ఎంఈలను రిజిష్టరు చేసి వాటి అభివృద్ధికి అవసరమైన ఆర్థిక సహాయాన్ని అందించడంతో పాటు మార్కెటింగ్ సౌకర్యాన్ని పెంపొందిస్తూ, వృత్తి నైపుణ్య శిక్షణా కార్యక్రమాలను కూడా నిర్వహించడం జరుగుతుందని మంత్రి తెలిపారు. కామన్ ఫెసిలిటీస్ కేంద్రాలను ఏర్పాటు చేసి అన్ని రకాల ఎం.ఎస్.ఎంఈ లను పూర్తి స్థాయిలో బలోపేతం చేసేందుకు వాటికి అవసరమైన మార్కెటింగ్ సౌకర్యాన్ని కల్పించేందుకు తగు చర్యలుతీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించినట్లు ఆయన తెలిపారు. జిల్లాల విభజనకు ముందు 13 ఉమ్మడిజిల్లాల్లోనే జిల్లా పరిశ్రమలు కేంద్రాల ఉన్నాయని అవి కూడా అంతంత మాత్రంగానే పనిచేస్తున్నాయన్నారు. వాటితో పాటు నూతన జిల్లాల్లో కూడా జిల్లా పరిశ్రమలు కేంద్రాలను ఏర్పాటు చేసి అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో ఆయా కేంద్రాలను అనుసందానం చేసి ఎంఎస్ఎంఈలకు అవసరమైన అత్యుతత్తమైన సమాచారాన్ని అందుబాటులో ఉంచేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు.

# విజయవాడ వరద బాధితులకు ప్రకృతి విపత్తుల నియంత్రణ, అగ్నిమాపక దళ సిబ్బంది సేవలు అపూర్వం:ప్రజాప్రతినిధులు

**విజయవాడ,సెప్టెంబరు 13,ప్రభాతవార్త ప్రతినిధి:** విజయవాడ నగరంలో సంభవించిన అకాల వర్షాల, బుడమేరు వరదల వలనప్రమాదానికి గురయిన ప్రాంతాలు సింగ్‌నగర్,పాయకాపురం,ప్రకాష్‌నగర్,క ండ్రిక,వాంబే కాలనీ,వైఎస్ఆర్ కాలని,జక్కంపూడి,కొత్తపేట,భవానీపురం మొదలైన ప్రాంతాలలవరదలలో చిక్కుకు్న ప్రజలను రక్షించడం కోసం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తుల అగ్నిమాపక సేవల శాఖ అధ్వర్యంలో రాష్ట్ర విపత్తుల స్పందన,అగ్నిమాపక సేవల శాఖ అధ్వర్యంలో రాష్ట్ర విపత్తుల స్పందన,అగ్నిమాపక సేవల శాఖ 13 ఇన్ ప్లేటబుల్ రెస్క్యూ బోట్స్ మరియు 136 మంది సిబ్బందితో సహాయచర్యలు మొదలు పెట్టారు. ఈ సహాయక చర్యలోల 6432 మంది ప్రజల ప్రాణాలను కాపాడటం మరియు 13,424 మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించడమైనది. ఆ తర్వాత గౌరవనీయులైన ముఖ్యమంత్రి ఆదేశానుసారం 111 శకటాలను 1,301 మంది సిబ్బందితో ఇల్లు మరియు రోడ్లను వరదల కారణంగా ఏర్పడిన మట్టిని శుభ్రపర్చడానికి రాష్ట్ర నలుమూలల నుండి అగ్నిమాపక శకటాలను తరలించారు. ఈ వరదల వల్ల ఇబ్బంది పడ్డ 75,700 ఇళ్ళు 354 కి.మీల రోడ్లను శుభ్రపర్చారు. వరదల్లో చిక్కుఉన్న నివాస గృహాలకు పాలు,ఆహారం,మంచినీళ్ళు,మందులను రెస్క్యూ బోట్స్ ద్వారా ప్రజలకు చేరవేయడమైనది. అగ్నిమాపక సిబ్బంది వరదలలో చేసిన సేవలకు విజయవాడ ప్రజానీకం జేజేలతో అభినందిస్తూ అగ్నిమాపక సేవల శాఖ మహా సంచాలకులు వారిని సత్కరించడమైనది. ఈ కార్యక్రమానికి మహా సంచాలకులు మాదిరెడ్డి ప్రతాప్,రాష్ట్ర విపత్తు స్పందన మరియు అగ్నిమాపక సేవల శాఖ,పి.వెంకటరమణ,సంచాలకులు డి.మురళీమోహన్,సంచాలకులు టి.ఉదయకుమార్,జి.శ్రీనివాసులు ఆర్ జ్ఞాన సుందరం,అదనపు సంచాలకులు, ఇ.స్వామి,ప్రాంతీయ అగ్నిమాపక అధికారి, రాజమహేంద్రవరం, ఎవి శంకర్రావు,అగ్నిమాపక అధికారి,ఎన్టీఆర్ జిల్లా మరియు ఇతర అగ్నిమాపక అధికారులు సిబ్బంది,ప్రజాప్రతినిధులు పాల్గొనడమైనది.గౌరవ హోం మరియు విపత్తు నిర్వహన శాఖ మంత్రి వంగలపూడి అనిత,అగ్నిమాపక సిబ్బందిని కలిసి అభినందించడమైనది మరియు ప్రభుత్వం అగ్నిమాపక శాఖ బలోపేతం కోసం ప్రణాళికలను సిద్ధం చేస్తున్నామని తెలియపర్చారు. చివరగా అగ్నిమాపక శకటాలు ప్రదర్శనగా స్వాతి జంక్షన్ భవానీపురం నుండి బస్టాండ్ వరకు వెళ్ళడమైనది.ఈ విధమైనరాష్ట్ర విపత్తుల స్పందన మరియు అగ్నిమాపక సేవల శాఖ ఎళ్ళవేలలా ప్రజల,ప్రాణాలను కాపాడటంలో,ఆస్థుల నష్టాలను అరికట్టడంలో ముందుంటుందని హృదయపూర్వకంగా తెలియచేస్తున్నారు.



# కేదార్ నాథ్‌లో చిక్కుకున్న తెలుగు యాత్రికులను సురక్షితంగా రాష్ట్రానికి రప్పిస్తాం - మంత్రి లోకేష్

**విజయవాడ సెప్టెంబరు 13 ప్రభాతవార్త ప్రతినిధి:** కేదార్ నాథ్‌లో చిక్కుకున్న తెలుగు యాత్రీకులను సురక్షితంగా ఏపీకి రప్పిసామని మంత్రి నారా లోకేష్‌కేదార్‌నాథ్‌త్‌లో 18 మంది తెలుగు యాత్రికులు చిక్కుకున్న ఘటనపై ఏపీ మంత్రి నారా లోకేశ్ తాజాగా స్పందించారు. శుక్రవారం మంత్రినారా లోకేష్ మీడియాతో మాట్లాడుతూ కేదార్‌నాథ్‌లో చిక్కుకున్న వారిని స్వస్థలాలకు రప్పించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నాం. దీని కోసం ప్రత్యేకంగా టీమ్‌లను ఏర్పాటు చేశాం. కేంద్ర ప్రభుత్వంతో చర్చలు జరుపుతున్నాం. ఈలోగా వారికి ఎలాంటి అనారోగ్య సమస్యలు తలెత్తకుండా ఉత్తరాఖండ్ ప్రభుత్వ సహకారాన్ని కోరాం అని అన్నారు.

# ప్రకాశం బ్యారేజీ వద్ద తొలగింపులో కొంత ఆలస్యమవుతుంది: మంత్రి నిమ్మల

**విజయవాడ సెప్టెంబరు 13,.ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రకాశం బ్యారేజీ వద్ద అడ్డుపడిన బోట్లను వెలికితీసే పనుల ముమ్మరంగా సాగుతున్నాయని మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. పడవల తొలిగింపు ఏక్షణంలోనైనా పూర్తి కావొచ్చునన్నారు. ఈ బోట్లు తొలిగింపులో ఇబ్బందులున్నా, అధిగమిస్తామన్నారు. అవసరమైతే కచ్చులూరులో గోదాట్లో మునిగిన బోటును తొలగించిన అబ్బులను రప్పిస్తున్నామన్నారు. కాసేపట్లో అబ్బులు టీమ్ వచ్చి బోట్లను బయటకు తీసే పని ప్రారంభిస్తుందని నిమ్మల రామానాయుడు చెప్పారు. పడవ తొలగింపు పనులను ఆయప శుక్రవారం పరిశీలించారు. పడవ భారీ బరువుతో ఉన్నాయన్నారు. వీటిని తొలిగించడంలో కొంత జాప్యం జరుగుతుందన్నారు. డైవింగ్ టీమ్ నది లోపలకెళ్లి నిరంతరం బోటును కోస్తున్నారని చెప్పారు. పడవ దృఢంగా ఉండటం వల్ల కోత ఆలస్యమవుతోందని తెలిపారు.

ఇప్పటివరకు ఒక బోటును 70 శాతం మేర కోశారని పేర్కొన్నారు. మరో 10 మీటర్ల వరకు కోయల్సి ఉందని చెప్పారు. అది రెండు బాగాలయ్యాక బయటకు తరలించే పనులు ప్రారంభిస్తామని వివరించారు.

# మాజీ మంత్రి జోగి రమేష్, దేవినేని అవినాష్, లేళ్ల ,తలశిలలకు సుప్రీం కోర్టులో ఊరట - అరెస్ట్‌పై మధ్యంతర ఉత్తర్వులు

**విజయవాడ,సెప్టెంబరు13,ప్రభాతవార్తప్రతినిధి:** మాజీ మంత్రి జోగి రమేష్,ఎంఎల్‌సీలు లేళ్ళ అప్పిరెడ్డి,తలశిల రఘురామ్‌లకు వైకాంగ్రెస్‌పార్టీ నాయకుడు దేవినేని అవినాష్‌కు సుప్రీం కోర్టులో టీడీపీ కేంద్ర కార్యాలయంపై దాడి కేసులో ఊరట లభించింది. వారిని తదుపరి ఉత్తర్వులు వరకు అరెస్ట్ చేయవద్దని మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చింది. ఈ కేసులో నిందితులుగా ఉన్న వీరిద్దరితో పాటు పలువురికి ముందస్తు బెయిల్ ఇవ్వడానికి ఏపీ హైకోర్టు నిరాకరించింది. ఈ క్రమంలో పలువురు నేతలను పోలీసులు అరెస్ట్ చేసారు. ఈ క్రమంలో జోగి రమేష్, దేవినేని అవినాష్,ఎంఎల్‌సీలు తలశిలరఘురామ్,లేళ్ళ అప్పిరెడ్డిసుప్రీంకోర్టును ఆశ్రయించారు. వీరి పిటిషన్‌ను విచారించిన సుప్రీం కోర్టు ఈ నలుగురుకి మధ్యంతర రక్షణ కల్పించాలని పోలీసులను ఆదేశించింది. ఈ కేసును నవంబర్ 4 వరకు ఆదేశించింది. అప్పటి వరకు వారిని అరెస్ట్ చేయవద్దని ఆదేశించింది.

అయితే జోగి రమేష్, దేవినేని అవినాష్,ఎంఎల్‌సీలు తలశిలరఘురామ్,లేళ్ళ అప్పిరెడ్డిలు ఈ కేసులో పోలీసులకు సహకరించాలని సుప్రీం కోర్టు ఆదేశించింది. 48గంటలలోపు వారు తమ పాస్‌పోర్టులను పోలీసులకు స్వాధీనం చేయాలని ఆదేశించింది

# సిపిజిఇటి-2024లో చేరడానికి 20 వరకు అవకాశం

**21,505 మందికి మొదటి విడతలో సీట్ల కేటాయింపు**

**21 నుంచి సెకండ్ ఫేజ్ రిజిస్ట్రేషన్లు**

**13 వరకు కాలేజీల్లో చేరాలి, ఇన్‌ఛార్జి కన్వీనర్ జలపతి**

**హైదరాబాద్, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు పీజీ కాలేజ్‌ల్లో పీజీ ప్రవేశాల కోసం నిర్వహించిన కామన్ పీజీ ఎంట్రన్స్ టెస్ట్(సిపీజీఈటీ)-2024లో మొదటి విడతలో సీట్లు పొందిన వారు ఆయా కాలేజీల్లో చేరడానికి గడువును పొడిగించారు. సీటు పొందిన వారు కాలేజీల్లో చేరడానికి ఈ నెల 13 వరకు ఉన్న గడువును కాస్త ఈ నెల 20 వరకు పొడిగించినట్టు సీపీజీఈటీ-2024 ఇన్‌ఛార్జ్ కన్వీనర్ ప్రొఫెసర్ పి జలపతి తెలిపారు. మొదటి విడత సీట్ల కేటాయింపులో 21,505 మందికి సీట్లను కేటాయించారు. మొదటి విడత సీట్ల కేటాయింపును ఆదివారం చేశారు. రాష్ట్రంలోని ఉస్మానియా, కాకతీయ, శాతవాహన, పాలమూరు, తెలంగాణ, మహాత్మాగాంధీ యూనివర్సిటీలతోపాటు తెలంగాణ మహిళా విశ్వ విద్యాలయం, జేఎన్‌టీయూలో పీజీతోపాటు డిప్లమా కోర్సుల్లో ప్రవేశాల కోసం సీపీజీఈటీ- 2024ను నిర్వహించిన సంగతి తెలిసిందే. దానికి సంబంధించిన మొదటి విడత సీట్ల కేటాయింపు చేశారు. ఎంఏ, ఎంకామ్, ఎమ్మెస్సీ, ఎంఎల్‌ఐఎస్సీ, పీజీ డిప్లమా, 5 సంవత్సరాల ఇంటిగ్రేటెడ్ ప్రోగ్రామ్స్‌లో సీట్లను భర్తీ చేయనున్నారు. మొత్తం 28,323 మంది వెబ్ ఆప్షన్లను ఇవ్వగా.. వారిలో 21,505 మందికి సీట్లను కేటాయించారు. సీటు పొందిన వారు ఈ నెల 20 వరకు కాలేజీల్లో చేరాల్సి ఉంటుంది. ఈ నెల 21 నుంచి రెండో విడత రిజిస్ట్రేషన్ల ప్రక్రియ ప్రారంభం కానుందని ఇన్‌ఛార్జ్ కన్వీనర్ జలపతి తెలిపారు.

# 17, 18 తేదీల్లో వైన్స్ షాపులు బంద్

**హైదరాబాద్, సెప్టెంబరు 13, ప్రభాతవార్త :** గణేశ నిమజ్జనం సందర్భంగా రెండు రోజులపాటు వైన్స్ షాపులు మూతపడనున్నాయి. ఈనెల 17, 18 తేదీల్లో రెండు రోజుల పాటు మద్యం దుకాణాలను మూసివేయనున్నారు. 17న ఉదయం 6 గంటల నుంచి 18వ తేదీ సాయంత్రం 6 గంటల వరకు మద్యం దుకాణాలను బంద్ చేయాలని ఆదేశాలు జారీ చేశారు. అయితే, స్టార్ హోటళ్లు, రిజిస్టర్డ్ క్లబ్‌లకు ఈ బంద్ నుంచి మినహాయింపు ఇచ్చారు. ఈ రెండు రోజులు వైన్స్ షాపులతో పాటు కల్లు దుకాణాలు, బార్లు, రెస్టారెంట్లు మూసివేయాలని హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సివి ఆనంద్ ఆదేశాలు జారీ చేశారు. నిమజ్జనం సమయంలో మద్యం తాగి రావొద్దని కూడా పోలీసు అధికారులు తెలిపారు. సెప్టెంబర్ 17, 18 తేదీలలో హైదరాబాద్ నగరంలో భారీ ఎత్తున వినాయక విగ్రహాల నిమజ్జనం జరుగుతుంది. ముందుజాగ్రత్త చర్యగా ఎలాంటి అసాంఘికఘటనలు జరుగకుండా చర్యలు చేపట్టారు.

# జగన్‌కు భద్రత పిటిషన్‌పై విచారణ హైకోర్టులో వాయిదా

**విజయవాడ సెప్టెంబరు 13 ప్రభాతవార్త ప్రతినిధి:** తాను సీఎంగా ఉన్న నాటి భద్రత కల్పించాలని మాజీ సీఎం వైఎస్సార్సీపీ అదినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వేసిన పిటిషన్‌పై శుక్రవారం హైకోర్టులో విచారణ జరిగింది. దీనికి సంబంధించి ప్రభుత్వం ఇప్పటికే కౌంటర్ దాఖలు చేసింది. అయితే ప్రభుత్వం వేసిన కౌంటర్‌పై రిప్లై వేసేందుకు తనకు సమయం కావాలని జగన్ తరపు న్యాయవాది కోరారు. దీంతో తదుపరి విచారణను హైకోర్టు ఈ నెల 25కు వాయిదా వేసింది.

# నిమజ్జనం రోజు ర్యాలీలకు అనుమతి లేదు

### శాంతిభద్రతలు కాపాడటంలో కఠినంగా వ్యవహరిస్తాం: మంత్రి పొన్నం

**హైదరాబాద్, సెప్టెంబరు 13,ప్రభాతవార్త:** జంట నగరాల్లో జరిగే గణేశ ఉత్సావాలు శాంతియుత వాతావరణంలో జరిగేలా ప్రజలందరూ సహకరించాలని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిహెచ్ఎంసి మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సిపి ఆనంద్‌లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈ నెల 17న అంగరంగ వైభవంగా చేపట్టే నిమజ్జన వేడుకలకు రాజకీయాలకు అతీతంగా ప్రశాంత వాతావరణంలో జరిగేలా ప్రభుత్వం పటిష్ట ఏర్పాట్లు చేపట్టిందన్నారు. ఆ రోజు పార్టీల ర్యాలీలకు ఎలాంటి అనుమతులు లేవన్నారు. నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఇప్పటికే రాష్ట్ర ముఖ్యమంత్రి సూచనల మేరకు ఉన్నతాధికారులు, ఉత్సవ కమిటీ సభ్యులతో జిల్లా కలెక్టర్లు, పోలీస్ ఉన్నతాధికారులు జిల్లా స్థాయిలల్లో సమావేశాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. జంట నగరాల్లో ఎక్కడ కూడా ట్రాఫిక్‌కి ఇబ్బంది కలగకుండా పోలీస్ యంత్రాంగం చర్యలు తీసుకోవడం జరుగుతుందని వేడుకల్లో ఎక్కడైనా సమస్యలు, ఇబ్బందులు ఉంటే పోలీస్, రెవెన్యూశాఖలకు సత్వరమే తెలపాలని అన్నారు. శాంతిభద్రతల విషయంలో పటిష్టచర్యలు తీసుకోవడం జరగుతుందని ప్రజలు, ప్రజా ప్రతినిధులు పూర్తి సహకారం అందించాలని అన్నారు. ఈనెల 16న నిర్వహించే మిలాదున్ నబీ పండుగను ముస్లింమతపెద్దలు 19న జరుపుకునేలా అంగికరించినట్లు మంత్రి పేర్కొన్నారు. హైదరాబాద్ ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందని, ఎక్కడైనా పండగ నేపథ్యంలో అలజడులు సృష్టిస్తే కఠినంగా వ్యవహరిస్తామని స్పష్టం చేశారు. స్వేచ్ఛగా మంచి వాతావరణంలో జరిగేలా ప్రజంలరూ సహకరించి ఉత్స వాలను విజయవంతం చేయాలన్నారు. సోషల్ మీడియా ద్వారా రెచ్చగొట్టే, అపోహాలు సృష్టించే వారిని ఉక్కుపాదంతో అణిచివేస్తామని అన్నారు.

హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సివి ఆనంద్ మాట్లాడుతూ నిమజ్జనం సందర్భంగా శాంతి భద్రతల నిర్వాహణలో పోలీస్ యంత్రాంగాన్ని అప్రమత్తం చేయడం జరిగిందని నిమజ్జన వేడుకల్లో మొత్తం 25వేలమంది బందోబస్తు నిర్వహిస్తున్నారని తెలిపారు. నిమజ్జన వేడుకల్లో ప్రజలు ట్రాఫిక్ ఇబ్బందులు పడకుండా మల్లింపు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ప్రజలు ఉత్సవ కమిటీ సభ్యులు సహకరించాలని అన్నారు. కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ హైదరాబాద్ జిల్లాలో నిమజ్జన వేడుకలు శాంతియుత వాతావరణంలో నిర్వహిస్తామని అన్ని సెక్టర్లు,సర్కిళ్లు, జోనల్స్ కార్యాలయాల్లో ఎక్కడా ఇబ్బంది లేకుండా అధికార యంత్రాంగానికి దిశా నిర్దేశం చేయడం జరిగిందని అన్నారు. బాలపూర్, ఖైరతాబాద్‌లలో గల విగ్రహాలు పెద్దగా ఉన్నందున పటిష్టమైన చర్యలు తీసుకోవడం జరుగు తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి మేయర్ గద్వాల్ విజయలక్ష్మీ, అదనపు కలెక్టర్ రెవెన్యూ వెంకటాచారి, పోలీస్, జిహెచ్ఎంసి అధికారులు పాల్గొన్నారు.



శుక్రవారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి పొన్నం. చిత్రంలో మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సిపి ఆనంద్ తదితరులు

# ఇసుక అక్రమ మైనింగ్ వ్యవహారంలో గత ప్రభుత్వం పై సుప్రీంకోర్టు ఆగ్రహం

**విజయవాడ సెప్టెంబరు 13 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో ఇసుక అక్రమ మైనింగ్ వ్యవహారంలో గత ప్రభుత్వం పై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇసుక అక్రమ మైనింగ్ వ్యవహారంపై హరిత ట్రెబ్యునల్ తీర్పును సవాలు చేస్తూ జేపీ పవర్ వెంచర్స్ దాఖలు చేసిన పిటిషన్‌పై మరోసారి జస్టిస్ అభయ్ ఎస్ ఓఖా, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మైష్ ధర్మాసనం విచారణ జరిపింది. ఈ సందర్భంగా పలు అంశాలను లేవనెత్తింది. షోకాజ్ నోటీసులు , ఎఫ్ఐఆర్‌లు అన్నీ ఈ ఏడాది జులై, ఆగస్టులోనే ఎందుకు ఉన్నాయని ప్రశ్నించింది. ఎక్కువ షోకాజ్ నోటీసులు ఒకే తరహాలో ఉండటంపై అసంతృప్తి వ్యక్తం చేసింది. తాము ఆదేశాలు జారీ చేసిన తర్వాత కూడా జులై ఆగస్టు వరకు నోటీసులు జారీ చేయడం, కేసులు నమోదు చేయడంలో ఎందుకు తాత్సారం చేశారని అడిగింది. రాష్ట్రంలో ప్రభుత్వం మారిన తర్వాతే కేసులు నమోదు చేసి తదుపరి చర్యలు మొదలుపెట్టినట్లు కోర్టుకు రాష్ట్ర ప్రభుత్వ తరపు న్యాయవాది తెలిపారు. ఇప్పటి వరకు 9 మంది కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని అక్రమ మైనింగ్‌ను దాదాపు అరికట్టినట్లు పేర్కొన్నారు. ఈ వ్యవహారంలో తమపై ఎక్కడా కేసు నమోదు చేయలేదని, తమపై అక్రమ మైనింగ్ ఆరోపణలో లేవని జేపీ వెంచర్స్ తరపు న్యాయవాది తెలిపారు. మైనింగ్ జరిపినప్పుడు తప్పక సమాదానం చెప్పాల్సిందే అని ధార్మసనం స్పష్టం చేసింది. తాము ఇప్పటికే నోటీసులు జారీ చేసినట్లు ప్రభత్వ న్యాయవాది చెప్పారు.

# ఐసెట్-2024లో 30,300 మందికి సీట్ల కేటాయింపు

**91 కాలేజీల్లో 100 శాతం సీట్లు, ఇడబ్ల్యుఎస్‌లో 1,130 సీట్లు**

**17లోగా సెల్ఫ్‌రిపోర్టింగ్ చేయాలి, 25 నుంచి 28లోపు కాలేజీల్లో చేరాలి**

**హైదరాబాద్, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఎంబీఏ, ఎంసీఏ కాలేజీల్లో సీట్ల భర్తీకి కోసం నిర్వహించిన ఐ సెట్-2024 కౌన్సెలింగ్‌లో భాగంగా మొదటి విడతలో 30,300 మందికి సీట్ల కేటాయింపు చేశారు. మరో 4448 సీట్లు ఖాళీగా ఉన్నాయి. రాష్ట్రంలోని 91 కాలేజీల్లో 100 శాతం సీట్లను కేటాయించినట్టు సాంకేతిక విద్యా శాఖ కమిషనర్ శ్రీదేవసేన తెలిపారు. ఈడబ్ల్యూఎస్ కోటాలో 1,130 సీట్లను కేటాయించారు.

ఐసెట్- 2024లో 71,647 మంది క్వాలిఫై అయ్యారు. వారిలో 35,033 మంది సర్టిఫికెట్ వెరిఫికేషన్ పూర్తయింది. అందులో 34,069 మంది వెబ్‌ఆప్షన్లను ఇచ్చారు. ఆప్షన్లు ఇచ్చిన వారిలో 30,300 మందికి సీట్లు కేటాయించారు. రాష్ట్రంలో మొత్తం 285 కాలేజీల్లో ఎంబీఏ, ఎంసీఏలో 34,748 సీట్లు కన్వీనర్ కోటాలో అందుబాటులో ఉన్నాయి. కన్వీనర్ కోటాలో ఎంబీఏలో 27,951 సీట్లు అందుబాటులో ఉండగా.. వాటిలో 24,457 సీట్లను కేటాయించారు. ఎంసీఏలో 6797 సీట్లు అందుబాటులో ఉండగా.. వాటిలో 5843 సీట్లను కేటాయించారు. ఖాళీగా ఉన్న 4448 సీట్లలో 3494 ఎంబీఏ సీట్లు.. 954 ఎంసీఏ సీట్లున్నాయి. ఎంబీఏలో 21 ప్రభుత్వ కాలేజీల్లో 1615 సీట్లు ఉండగా.. వాటిలో 1534 సీట్లు కేటాయించారు. రెండు ప్రైవేటు యూనివర్సిటీల్లో 182 సీట్లు ఉండగా.. 177 సీట్లను కేటాయించారు. 243 ప్రైవేటు కాలేజీల్లో 26,154 సీట్లు ఉండగా.. 22,746 సీట్లు కేటాయించారు. మొత్తం 266 కాలేజీల్లో 27,951 సీట్లు అందుబాటులో ఉన్నాయి. ఎంసీఏలో 15 ప్రభుత్వ కాలేజీల్లో 978 సీట్లు అందుబాటులో ఉండగా. వాటిలో 958 సీట్లను కేటాయించారు. 74 ప్రైవేటు కాలేజీల్లో 5819 సీట్లు అందుబాటులో ఉండగా.. వాటిలో 4885 సీట్లు కేటాయించారు. మొత్తంగా 89 కాలేజీల్లో 6797 సీట్లు అందుబాటులో ఉండగా.. 5843 సీట్లను కేటాయించారు. ఎంబీఏలో 87.5 శాతం సీట్లను కేటాయించగా..

ఎంసీఏలో 86 శాతం సీట్లను కేటాయించారు. సీటు పొందిన విద్యార్థులు ఈ నెల 17లోగా ఫీజు చెల్లించి సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాల్సి ఉంటుంది.

# స్కూల్ బస్సు ఢీకొని బాలిక మృతి

**హైదరాబాద్ (దుండిగల్), సెప్టెంబరు 13, ప్రభాతవార్త:** ఆడుతూపాడుతూ రోజు బస్సులో స్కూల్ వెళ్తుంది. అదే బస్సు ఓ బాలిక పాలిట మృత్యువుగా మారింది. పాఠశాల వద్ద దిగి లోనికి వెళ్తుండగా ఢీకొట్టడంతో తీవ్ర గాయాల పాలైన బాలిక మృతిచెందింది. హృదయవిధారకమైన ఈసంఘటన శుక్ర వారం దుండిగల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...దుండిగల్ మున్సిపాలిటీ పరిధి మల్లంపేటలోని డ్రీమ్స్‌వ్యాలీ కాలనీలో నివాసం ఉంటున్న రాజు కూతురు మన్విత(5) అదే ప్రాంతంలోని ఒక్లీ లీఫ్ మోడల్ హైస్కూల్లో ఎల్‌కేజీ చదువుతోంది. రోజు మాదిరిగానే శుక్రవారం ఉదయం మన్విత స్కూల్ బస్సు ఎక్కి పాఠశాలకు వెళ్లింది. అక్కడి చేరుకొగానే బస్సు దిగి పాఠశాలలోకి వెళ్తుండగా అదే బస్సు డ్రైవర్ నిర్లక్ష్యంగా మలపడంతో మన్వితను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన చిన్నారిని సమీపంలోని మమత వైద్య శాలకు తరలించారు. చికిత్స ప్రారంభించిన కాసేపటికే మృతి చెందింది. తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# ఆమె తెగువకు సలామ్ !




**ఉద్ధృతంగా ప్రవహిస్తోన్న వరద.. అది దాటి వెళ్లాక అక్కడి పరిస్థితులు ఎలా ఉంటాయో తెలియదు. కానీ అటువంటి సమయంలోనూ ధైర్యంగా ముందడుగు వేశారు** తమిళనాడులోని నీలగిరి జిల్లా కదలూరుకు చెందిన నర్సు సబీనా. వయనాడ్‌లో వరదలో చిక్కుకున్న 35 మందికి తక్షణ వైద్యం అందించి ప్రాణాలు కాపాడారామె. అందుకే స్వాతంత్ర్య దినోత్సవం రోజు తమిళనాడు ప్రభుత్వం ఈమెను కల్పనాచావ్లా అవార్డుతో సత్కరించింది.

చూరల్‌మల ప్రాంతంలో వరద ఉద్ధృతంగా ప్రవహిస్తోంది. దీంతో సమీప నది ఒడ్డున 35 మంది గ్రామస్థులు చిక్కుకుపోయారు. జాతీయ విపత్తు నిర్వహణ బృందం అవతలివైపునకు వెళ్లి వారిని రక్షించాలనుకుంది. అందుకోసం జిప్‌లైన్లనూ ఏర్పాటుచేసింది. కానీ అక్కడ ఉన్నవారు తీవ్ర గాయాలతో ఉండడంతో వారికి తక్షణ వైద్యం అవసరమైంది. దాంతో నర్సులు.. అందులోనూ మగవారు కావాలని బృందం భావించింది. కానీ ఆసమయానికి అక్కడ ఎవరూ అందుబాటులో లేరు. దాంతో కడటూరుకు చెందిన నర్సు సబీనా 'ఆ బాధ్యత నాకు అప్పగించండి' అని ముందుకొచ్చారు. అందుకు రెస్క్యూ బృందం మొదట సంకోచించినా, సబీనా ధైర్యం వాళ్లలో నమ్మకాన్ని పెంచింది. జోరు వర్షంలో రెయిన్‌కోట్ వేసుకుని చేతిలో వైద్యపరికరాలు ఉన్న పెట్టెను పట్టుకుని బయదేరారు. ఆమె. కాళ్ల కింద ఉప్పొంగుతున్న వరదకు భయపడకుండా జిప్‌లైన్లో బాధితులను చేరుకుని వైద్యం అందించారు సబీనా, ఓ స్వచ్ఛంద సంస్థలో క్యాన్సర్ రోగులకూ చికిత్స అందిస్తున్నారీమె. ప్రస్తుతం సబీనా చేసిన సాహసం.. సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది. దగ్గరి నుంచి చూశాక వారి పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థమైంది. వారిలో చాలామంది నొప్పి కూడా తెలియనంత షాక్‌లో ఉండిపోయారు. వరదకో, పరిస్థితులకో నేను భయపడలేదు. వరద నీటిలో ఎక్కడ మెడికల్ బాక్స్ కింద పడిపోతుందేమోనని భయం వేసింది. వారిని రక్షించడమే ప్రధానం అనుకున్నా. అందుకే మొదట జిప్‌లైన్ల నేను వెళ్లాను. ఆ తర్వాత మా సర్, మరో ఇద్దరు వైద్యసిబ్బంది వచ్చారు వారికి అవసరమైన చికిత్స అందించా అంటున్నారు సబీనా. ఈ కృషికి గుర్తింపుగానే తాజాగా తమిళనాడు ప్రభుత్వం ఈమెను కల్పనాచావ్లా అవార్డుతో సత్కరించింది. □

# పుస్తకం జీవితాన్ని మారుస్తుంది..

**ఆమె రోజూ తిరువనంతపురంలోని రాజ్ భవన్ రోడ్డుకి వెళుతుంది. గేటు బయట పెట్టిన చెత్తను తీసుకెళలు తుంటుంది. అలా ఆ భవనం మీదా ఇష్టాన్ని పెంచుకుంది. ఒక్కసారైనా లోపలికి వెళ్లాలి అనుకునేది. కానీ సాధ్యం కాదని సరిపెట్టుకునేది. అయతే ఓ రోజు.. ఆ భనం నుంచి పిలుపు రావడమే కాదు, పురస్కారాన్నీ అందుకుంది అంతేనా.. ఆమె జీవితం యూనివర్సిటీల్లో పాఠ్యాంశమైంది ఎవరామె. అదెలానో తెలుసుకుందాం..**

పుస్తకం.. జీవితాన్ని మారుస్తుంది అనడానికి నేనే ఉదాహరణ. నా పేరు ఎస్.ధనుజా కుమారి. అలాగని నేనేమీ పెద్ద చదువులు చదువుకోలేదు. కేరళ, తిరువనంతపురంలోని చెంగల్‌చూల అనే మురికివాడలో పుట్టాను. నిరుపేద కుటుంబం. అందరి పిల్లల్లానే బాగా చదువుకోవాలని ఉండేది. కానీ అది కలగానే మిగిలింది. నాన్న రోజూ తాగి రావడంతో ఇంట్లో గొడవలు.. దాంతో బడికి వెళ్లడం గగనమయ్యేది. అప్పుడు కొల్లాంలోని సిఎస్ఐ బాలికా మందిరంలో చేర్చారు. నాలుగు నుంచి ఆరోతరగతి వరకు అక్కడే చదువుకున్నా. అయితే అక్కడ ప్రతిరోజూ మా దినచర్య గురించి రాయమనేవారు టీచర్లు. అలా డైరీ రాయడం అలవాటైంది. పాఠశాల మారినా రాయడం మానలేదు. మొత్తమ్మీద రెండుమూడు బడులు మారి తొమ్మిది వరకూ చదుకోగలిగా. తరవాత బడి మాన్పించారు. ఒక పూట అయినా కడుపు నిండుతుందని చెత్త ఏరేదాన్ని. మెల్లగా అదే ఉపాధిగా మారింది. అలా కొన్నాళ్లకు పారిశుద్ధ్య కార్మికురాలిగా హరిత కర్మసేనలో వాలంటీర్‌నయ్యా. ఇంటింటికీ తిరిగి చెత్తను సేకరిస్తున్నా.

**ఆ అలవాటే...** నా దినచర్యను రాసే అలవాటు మాత్రం నాతోపాటే పెరిగి పెద్దదైంది. మనసుకు బాధ కలిగినా, సంతోషం అనిపించినా చేతికి దొరికిన చిత్తు కాగితంపైన అయినా రాసేదాన్ని. అలా నా భావోద్వేగాలన్నీ అక్షరరూపంలో బయటికి వచ్చిన తర్వాత మనసంతా ప్రశాంతంగా ఉండేది. వేరొకరితో పంచుకోవడంకన్నా ఇలా రాయడం నచ్చేది.నక్రమంగా రాతమీద ప్రేమ పెరిగింది. 2013లో 'ఇడం' అనే సాంస్కృతిక సంఘం కొందరు రచయితలతో కలిసి మా కాలనీ సందర్శించింది. వారిలో పిపి సత్యన్ అనే రచయిత నా అలవాటు చూసి.. ప్రోత్సహించారు. నా అనుభవాలు, మా కాలనీ ప్రజల జీవితాలు, సామాజికంగా మేం ఎదుర్కొంటున్న సమస్యల గురించి రాస్తే అందరికీ తెలుస్తుంది అని చెప్పారు. అంతేకాదు, నన్ను విజిలా చిరప్పాడ్ అనే రచయిత్రికి పరిచయం చేశారాయన. ఆమె సహకంతోనే చెంగల్ చూలై ఎంద జీవితం (చెంకల్‌చూలైలో నా జీవితం) పుస్తకం రాయగలిగా. ప్రపంచవ్యాప్తంగా ఉన్న అట్టడుగుస్థాయి ప్రజలు.. ముఖ్యంగా మురికివాడల్లో నివసించే మాలాంటి వాళ్ల కోసమే ఈ రచన చేశా. ఇక్కడివారి జీవితాలు, పోరాటాలు, అనుభవాలకు ప్రతిబింబంగా రాసిన ఈ రచనకు విజిలా చేయూతనందించింది. అలా చింతా పబ్లిషర్స్ దీన్ని పదేళ్ల క్రితం పుస్తకంగా ప్రచురించారు. ఆన్‌లైన్‌లో ఈ పుస్తకం విక్రయాలు ఇప్పుడు పెరిగాయి. దీన్ని కేరళ ప్రభుత్వం తాజాగా కాలికట్,కన్నూర్ విశ్వవిద్యాలయాల్లో డిగ్రీ పిజి విద్యార్థులకు పాఠ్యాంశంగా చేసింది.





**మర్చిపోలేను...** అది జరిగిన కొన్నాళ్లకు.. నాకో లెటర్ వచ్చింది. అది రాజ్‌భవన్ నుంచి ఆహ్వానం.. ఆగస్టు 15న వచ్చి గవర్నర్ చేతులమీదుగా పురస్కారం అందుకోవాలన్నది సారాంశం. నన్ను నేను నమ్మలేకపోయాను. ఆ భవనంలో అడుగుపెడతానని కలలో కూడా ఊహించలేదు. అలాంటిది శక్తిమంతమైన మహిళ అంటూ గవర్నర్ ఆరిఫ్ మొహమ్మద్‌ఖాన్ నన్ను ప్రశంసిస్తుంటే కన్నీళ్లు ఆగలేదు. ఇదంతా ఆ పుస్తకం గొప్పతనమే. ఓసారి నా వృత్తిలో భాగంగా.. ప్రముఖ రచయిత జిఆర్ ఇందుగోపాలన్ ఇంటికి చెత్త సేకరించడానికి వెళ్లినప్పుడు.. మీరు రచయిత్రి ధనుజా కుమారి కదా అని ఆయన అడగడం గర్వంగా అనిపించింది. ఆయన నా పుస్తకం చదివారట. అలాగే ఓ చలనచిత్రానికి స్క్రీన్‌ప్లే రాసేటప్పుడు మురికివాడల జీవితానికి సంబంధించిన వివరాల కోసం నా పుస్తకాన్ని రిఫరెన్స్‌గా తీసుకున్నారు. భవిష్యత్తులో మరొక పుస్తకం రాయడానికి సిద్ధపడుతున్నా. చెంగల్‌చూలై ప్రాంతం చరిత్రను డాక్యుమెంటరీ తీయాలనుకుంటున్నా. ఇదండీ 48 ఏళ్ల ధనుజాకుమారి..ఓ పారిశుద్ధ్య కార్మికురాలి కథ. □

# పరికిణీకి పూల ఓణీ..



అప్పుడే కాలేజీలో అడుగుపెట్టన అమ్మాయైనా.. ఇద్దరు పిల్లల తల్లయినా.. మనవళ్లు, మనవరాళ్లని చూసుకుని మురిసిపోయే బామ్మయినా.. మనసు పారేసుకునే దుస్తులేవంటే లంగాఓణీ పేరు చెప్పాల్సిందే! దాని అందమే వేరు. అందుకే తరాలెన్ని మారినా ఫ్యాషన్ ప్రపంచంలో రారాణిలా వెలుగుతోందీ వస్త్ర శ్రేణి. అమ్మాయిలే లక్ష్మీదేవిలా నట్టింట తిరిగితే చక్కని అనందం. చట్టుకున్న కట్టేసుకోవాలన్నా.. బుట్టబొమ్మలా కనిపించాలన్నా లంగాఓణీ కాకుండా మరొకటి ఉంటుందా? అలాగని ఎప్పుడూ పట్టేనా? మరీ మెదరన్‌గా కనిపించినా బాగోదు. కాబట్ట, కత్తగా కోరుకునేఆరు మనసు పారేసుకుంటోందీ ఈ పూల ఓణీలపైనే! పరికిణీ పట్టుదైనా, కాటన్, రేయాన్, నెట్ వంటి ఆధునిక రకానిదైనా వీటిని జతచేసి మరిసిపోతున్నారు మెతనతని సిల్క్ ఓణీ.. దానిపై ఆకర్షించే కలంకారీ, పిచ్‌వాయీ, మధుబనీ.. వంటి ఏళ్లనాటి కళలతోపాటు మోడరన్ ఆర్ట్‌నీ అద్దుకున్న పూలు.. చూడచక్కగా లేవూ? పూల సుకుమారం ఉన్న అమ్మాయిలు వాటినే చుట్టుకుని మరింత మెరవడం ఖాయమనిపించట్లేదు? సందర్భమూదైనా చక్కగా ఇమిడిపోవాలి అనుకునే అమ్మాయిలకు ఈ మినిమల్ ఫ్యాషన్ మరింత నప్పడం ఖాయం. పైగా సందర్భాన్ని బట్టి.. దీన్నే లెహెంగా స్టైల్లోనూ వేసుకోవచ్చు. కాబట్టే.. ఈ తరహా లంగాఓణీలకే అమ్మాయిల ఓటిప్పుడు. మీదీ ఈ తరహా ఆలోచనేనా? అయితే.. డిజైన్ చేయించుకోండి మరి. □









# సంతాన సమస్యలకు ధనురాసనం!



ధనురాసనం! హార్మోనుల్లో అసమతుల్యత, నెలసరి సమస్యలు.. అమ్మతనాన్ని అడ్డుకునే కారణాలెన్నో! ధనురాసనం ప్రయత్నించండి.. ఈ సమస్యలను దూరం చేస్తుంది. ధనుస్సు అంటే విల్లు.. ఈ ఆసనంలో శరీరం విల్లులా కనపిస్తుంది. కాబట్టే, ధనురాసనమని పేరు. దీన్ని వేయడానికి ముందు బోర్లా పడుకోవాలి. నెమనమదిగా మెకాళ్లను మడిచి, రెండు చేతులతో కాళ్ల చీలమండలను పట్టుకోవాలి. నెమ్మదిగా శ్వాస తీసుకుంటూ ఛాతీని నేల నుంచి పైకి లేపాలి. ఇదే క్రమంలో కాళ్లనూ తొడభాగం వరకు పైకి లేపాలి. శరీరం మొత్తం పొట్టపైనే ఆధారపడి ఉంటుంది. శరీరాన్ని బిగదీసినట్లుగా కాకుండా వీలైనంత ప్రశాంతంగా ఉంచాలి. దీర్ఘశ్వాస తీసుకుని వదులుతూ 15 సెకన్లపాటు ఉండి, నెమ్మదిగా ఛాతీనీ, కాళ్లను కిందకి దింపాలి. ఆపై శవాసనంలో విశ్రాంతి తీసుకోవాలి. ఈ ఆసనం వెన్నెముకను దృఢపరుస్తుంది. హార్మోన్ల అసమతుల్యతను తగ్గించి, నెలసరిని క్రమం చేస్తుంది. ప్రత్యుత్పత్తి అవయవాలు, మూత్రపిండాలకూ మేలు చేస్తుంది. దీంతోపాటు శరీరానికి తగినంతగా ప్రొటీన్, ఐరన్ అందేలా చేసుకోండి. జంక్‌ఫుడ్‌కి దూరంగా ఉంటూ బీట్‌రూట్, నట్స్, బెల్లం, అవిసెలు వంటివాటికి ప్రాధాన్యం ఇవ్వండి. □

# గట్ హెల్త్-2

ఆరోగ్య భాగ్యం



**డాక్టర్ కె.ఉమాదేవి**
**తిరుపతి**

**జగ్రత్తలు -చికిత్స:** తల్లిపాలు చంటి పిల్లలకి త్రాగించడం అన్ని విధాలా మంచిది. గట్‌ఫ్లోరా డెవలప్ కావడానికి 2-3 సంవత్సరాలు పడుతుంది కాబట్టి పిల్లలకి తగిన పోషకాహారాన్ని సమపాళ్లల్లో అందివ్వాల్సి ఉంటుంది. గట్‌హెల్త్‌ని ఇంప్రూవ్ చేయడానికి వత్తిడిని తగ్గించుకోవాలి. మెడిటేషన్, వాకింగ్, మసాజ్, ఫ్యామిలీ ఫ్రెండ్స్‌తో మాట్లాడడం, నవ్వడం, యోగా, పెంపుడు జంతువులతో ఆడుకోవడం మ్యూజిక్ వినడం, ఎక్సర్‌సైజ్ చేయడం, ఆటలాడడం, వంటి రిలాక్సేషనన టెక్నిక్స్‌ని అలవాటు చేసుకోవాలి. సరైన నిద్ర 6-8 గంటలు అవసరం రాత్రిళ్ళు ఎక్కువగా మేల్కొనరాదు. చిరుతిండ్లు తినరాదు. గట్‌హెల్త్ బాగుందనటానికి గుర్తు నార్మల్ బవల్ మూవ్‌మెంట్స్ రెగ్యులర్‌గా, సాఫీగా ఏ ఇబ్బంది లేకుండా ఉండడమే. నాచురల్ గట్‌క్లీనింగ్‌కి గోరువెచ్చని నీరు లెమన్, అల్లం మంచిది. నీళ్లు, మజ్జిగ, వెజిటబుల్ సూప్స్, గంజి వంటి ద్రవాహారం పుచ్చకాయ, కీర, టమోటా, బ్రకోలీ, పాలకూర తీసుకోవాలి. గట్‌రీసెట్ కావడానికి మూడు రోజులు పడుతుంది. కాబట్టి మితాహారం, ఎక్సర్‌సైజ్,తృణధాన్యాలు, పులియ బెట్టిన ఆహారాలు, పెరుగు, పండ్లు తీసుకోవాలి. గట్ హెల్త్ గట్ బ్యాక్టీరియా పెంపొందించడానికి పీచు పదార్థాలు, ప్రీ బయాటిక్స్, ప్రొబయాటిక్స్, పాలీఫెనాల్స్, ఒమెగా 3 ఫ్యాటీ ఆసిడ్స్ ఉన్న ఆహార పదార్థాల్ని తీసుకోవాలి. ప్రాసెస్డ్ ఫూడ్, జంక్‌ఫుడ్, షుగర్స్, ఫ్యాట్స్ ఉన్న ఆహారాన్ని తీసుకోరాదు. పీచు అధికంగా ఉన్న ఆకుకూరలు, పండ్లు, ఆపిల్, నారింజ, నిమ్మ కూరగాయలు తీసుకోవాలి. ప్రీబయాటిక్స్ ఉన్న అరటి, ఉల్లి, వెల్లుల్లి, మాపుల్‌సిరప్ తీసుకోవాలి. పెరుగు, ఊరగాయలు,కిమ్చి, సార్‌క్రాట్, కొంబుచా, కెఫిర్ వంటి ప్రోబయాటిక్స్ తీసుకోవాలి. అన్ని రకాల సీజనల్ పండ్లు,డార్క్ చాక్‌లెట్స్, పీనట్స్, గ్రీన్ టీకాఫీ, రెడ్‌వైన్, పసుపు, అల్లం, మిరియాలు, టమోటా, కాలిఫ్లవర్, బ్రకోలీ, క్యాబేజీ, మొలకెత్తిన గింజలు, లెగ్యూమ్స్ ఉన్న పాలీఫెనాల్స్ ఎక్కువగా తీసుకోవాలి. అవిసె, బియాసీడ్స్, సోయాబీన్స్, కనోలా ఆయిల్, ఆలివ్ ఆయిల్, ట్యూనా, సాల్మన్ చేపలున్న ఓమెగా 3 ఫ్యాటీ ఆసిడ్స్ ఉన్న ఆహారాన్ని తీసుకోవాలి. కొలాజెన్ ఎక్కువగా ఉండి ఎముకల గట్టిదనానికి ఉపయోగ పడే సిట్రస్ పండ్లు, బ్రకోలీ, మాంసం, గ్రుడ్లు, నట్స్,రాస్‌బెర్రీస్, పుచ్చ కాయ, ద్రాక్ష, దానిమ్మ, డ్రైఫ్రూట్స్,కివి, ఖర్జురాలు, గుమ్మడి అవకాడో, చిలగడ దుంపలు, బఠానీ, ఆపిల్, సోయామిల్క్, జీడిపప్పు, క్యారట్స్, బీట్‌రూట్, ఆలోవెరా, మొక్క జొన్న, తృణధాన్యాలు, పీచెస్, బ్రౌన్‌రైస్, పిస్తా, బాదం, గోంగూర ఉన్న ఆహార పదార్థాల్ని తగుపాళ్లలో తీసుకోవడం మంచిది. టైం ప్రకారం ఆహారాన్ని నమిలి తినాలి. పెరుగు, మజ్జిగలో కొత్తిమీర, పుదీనా కరివేపాకు, అల్లం వేసుకొని తినాలి ఉప్పునీటితో నోరు పుక్కిలించాలి.

**మానివేయాల్సినవి :** రెడ్‌మీట్, క్రొవ్వు, పాలుత్పత్తులు, వేపుళ్లు, బేకరీఫుడ్, బ్రెడ్, పాస్తా, శాక్రిన్ షుగర్స్ వంటి కృత్రిమ చక్కెరాలు, రసాయనాలు, రంగులు వేసినవి, కూల్‌డ్రింక్స్, కోర్, ఐస్‌క్రీమ్స్, ఆల్కహాల్, స్మోరింగ్, ఇష్టానుసారం మందులు వాడకుండా ఉంటే గట్‌హెల్త్ బాగుంటుంది.

**హోమియో చికిత్స: నక్స్ వామికా:** ఆల్కహాల్, డ్రగ్స్, ఆంటి బయాటిక్స్ మందులు ఎక్కువగా వాడేవారిలో,రాత్రిళ్ల ఎక్కువసేపు మేల్కొని, పార్టీలతో ఎంజాయ్ చేసేవారిలో,కాఫీ, టీలు ఎక్కువగా త్రాగేవారిలో, వత్తిడితో చిరాకు,కోపం, ఉద్రేకం చెందే వారిలో గట్‌హెల్త్‌కి మంచి మందు.

**కార్బోవెట్:** గ్యాస్ ట్రబుల్, పొట్ట ఉబ్బరం, కడుపులో బరువుగా ఉండడం, వ్యాయామం లేకపోవడం, కడుపునొప్పి, క్రొవ్వు పదార్థాలు ఎక్కువగా తినేవారిలో గట్‌హెల్త్ సమస్యల కిది మంచి మందు.

**బ్రయోనియా:** గట్‌హెల్త్‌లో మంచి బ్యాక్టీరియా తగ్గి నోరు, ప్రేవులు రెక్టమ్ పొడారి ఉండడం వల్ల మలబద్ధకం, ఆకలి లేక పోవడం, కడుపు నొప్పి, దాహం ఎక్కువగా ఉండే వారికిది మంచి మందు.

**లైకోపోడియం:** అజీర్ణం, గ్యాస్ ట్రబుల్, నడుం చుట్టు పొట్ట ఉబ్బరంతో బట్టలు వదులు చేసుకోవడం, క్రింది పొత్తి కడుపులో నొప్పి మలబద్ధకం, శుషినకంచిపోయి బరువు తగ్గేవారికిది మంచిమందు

**ఆల్స్ ఆల్బ్:** ఆహారం వాసన, చూసిన, కడుపులో మంట నొప్పి, వికారం, వాంతులు, విరేచనాలు, భయం, ఆందోళన, అశాంతి, వత్తిడితో దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడే వారిలో గట్‌హెల్త్ సరిగా లేక జీర్ణకోశ సమస్యలతో బాధపడే వారికిది మంచిమందు.

**నేట్రంకార్బ్ :** అజీర్ణం, గుండెలో మంట, కడుపులో అల్సర్స్, గ్యాస్‌ట్రబుల్, నురుగు బంకతో కూడిన విరేచనాలకి, గట్‌హెల్త్‌కిది మేలైన మందు. పాలు, డైరీ ఉత్పత్తులు పడవు. ఇవేగాక ఆలోస్, కోలోసింధ్, చైనా, గ్రాఫైటిస్, రూస్టాక్స్, బెల్ కాలీఫాస్, మెర్క్‌సాల్ మందుల్ని గట్‌హెల్త్ లక్షణాల్ని బట్టి వాడుకోవచ్చు. □

# మెరిసే మోముకు బొప్పాయి గింజలు

**ఎక్కడ చూడూ జ్వరాలే! రోగనిరోధకశక్తి పెరుగుతుందనో, ప్లేట్‌లెట్స్ సంఖ్య పెరగాలనో బొప్పాయి తినేవారి సంఖ్యా ఎక్కువే కదూ! మరి వాటి గింజలనేం చేస్తున్నారు? పడేస్తున్నారా! వద్దండీ బాబూ.. వాటితో అందాన్ని పెంచుకోవచ్చు. ఎలాగంటే..**

✦.బొప్పాయి గింజ లను మెత్తగా మిక్సీ పట్టాలి. దానికి కాస్త తేనె చేర్చి, కడిగిన ముఖానికి పట్టించి అయిదు నిమిషాలు వదిలేయాలి. ఆపై చేతిని తడి చేసుకుంటూ మరో అయిదు నిమిషాలు మృదువుగా రుద్ది, గోరువెచ్చని నీటితో కడిగేయాలి.



ఇది మంచి స్క్రబ్‌లా పనిచేస్తుంది.

✦ బొప్పాయి గిజంల్ని బాగా ఎండబెట్టాలి. తరవాత మెత్తగా చేసుకుని పొడిగా, శుభ్రంగా ఉండే సీసాలో భద్రపరచుకోవాలి. అవసరమైనప్పుడు స్పూను పొడికి తగినంత తేనె, పాలు కలిపి పేష్‌ప్యాక్‌లా చేసుకుంటే సరి మెరిసే మోము మీ సొంతం.

✦ స్పూను బొప్పాయి గింజల పొడికి అరచెంచా చొప్పున బొప్పాయి గుజ్జు, పెరుగు, తగినన్ని నీళ్లు కలిపి, ముఖానికి పట్టించండి. ఈ ప్యాక్ ముడతలను దరిచేరనీయదు.

✦ ఈ గింజల్లో యాంటీ ఆక్సిడెంట్లు, ఎ,సి,ఇ విటమిన్లు వృద్ధాప్య ఛాయల్ని దరిచేరనీయవు. ఆల్ఫా హైడ్రాక్సీ యాసిడ్స్ చర్మకణాల ఆరోగ్యాన్ని కాపాడతాయి. దీనిలోని పపైన్ అనే ఎంజైమ్, మినరల్స్ ఇన్‌ఫ్లమేషన్‌ని తగించడమే కాదు. ఆక్సిడేటివ్ స్ట్రెస్ నుంచీ చర్మాన్ని కాపాడతాయి. అయితే ఎంత సహజసిద్ధమైనవైనా ప్యాచ్ టెస్ట్ చేసుకోవడం మాత్రం తప్పనిసరి. □

# గణపతి పూజలో పుస్తకాలు !



వినాయక శబ్దం లోని 'వి' అనేది విశ్వం, విశిష్టత, విశాలతలకు ప్రతీక. వినాయకుడు నాయకులలో విశిష్టుడు, విశ్వ పూజనీయుడు, 'శుక్లాంబరధరం విష్ణుం' అంటూ గణేశుని విష్ణువుగా భావించి పూజిస్తాం. విష్ణుమూర్తి వలె గణేశుడు వ్యాపన శక్తి కలిగినవాడు. ప్రసన్నత ప్రతిఫలించే గజముఖుణ్ణి 'ప్రసన్న వదన ధ్యాయేత్' అంటూ అర్చిస్తాం. వ్యాసుడు మహాభారతాన్ని వినాయకుడి చేత రాయించదలచుకున్నాడు. అలా చెప్పినప్పుడు 'ఆపకుండా చెబితే రాస్తాను' అంటూ గణేశుడు షరతు పెట్టాడు. బదులుగా వ్యాసమహర్షి అర్థం చేసుకుని రాయాలింటూ ప్రతి షరతు విధించాడు. ఏదైనా వేగంగా సాగాలి అన్నది గణపతి సందేశం. ఏ విషయాన్నైనా అర్థం చేసుకున్న తర్వాతే లిఖించాలి అన్నది మహర్షి ప్రబోధ వినాయకుడు లిఖించిన భారతం పంచమ వేదమైంది. తొలి లేఖకుడైన గణపతి పూజలో పుస్తకాలు,కలము ఉంచడం సంప్రదాయమైంది. □



ఆధ్యాత్మికం

# అందం, ఆరోగ్యం కుంకుమపువ్వు

**కొన్ని మిఠాయిల్లో కుంకుమపువ్వు వేస్తుంటాం కదా! అది రుచి కోసమా, ఆరోగ్యం కోసమా అనే సందేహం వస్తుంటుంది కొందరికి. చాలా ఖరీదైంది కనుక వేయకపోతేనేం అనిపించడమూ సహజమే. ఇంతకీ దీని వల్ల లాభాలేంటో చూద్దాం.**

కుంకుమపువ్వు పూలవాసన, కస్తూరి పరిమళంతో కొంచెం తియ్యగా, కొంచెం ఘాటుగా ఉంటుంది. తెలిసీ తెలియ నట్టుగా కాస్తంత చేదు కూడా ఉంటుంది. దీనిలో కెలొరీలు విస్తారంగా ఉండటమే కాదు, పీచు, ప్రొటీన్లు, సి-విటమిన్, మాంగనీస్, యాంటీ ఆక్సిడెంట్లు ఉన్నాయి. కుంకుమపువ్వు కంటిచూపును మెరుగుపరుస్తుంది. రక్త పోటును, రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రిస్తుంది. బరువు తగ్గేందుకు దోహదం చేస్తుంది. ఆకలి మంట, తాపం వంటి ఇబ్బందులను నివారిస్తుంది. ఉబ్బసం, హైపర్‌టెన్షన్, మానసిక ఆందోళనల నుంచి ఉపశమనం కలిగిస్తుంది. విసుగుదలను తగ్గించి ఉల్లాసం కలిగిస్తుంది. జ్ఞాపకశక్తిని పెంచుతుంది. ఇది రోగనిరోధకశకినతని పెంచి, ఫ్లూ, హెపటైటిస్ వంటి వైరస్‌ల నుంచి కాపాడుతుంది. నిద్రలేమిని, మానసిక సమస్యలను నివారిస్తుంది. కొన్ని రకాల క్యాన్సర్లను సైతం నిరోధిస్తుంది. కుంకుమపువ్వు వల్ల ఇన్ని ప్రయోజనాలు ఉన్నప్పటికీ దీన్ని అతి కొద్ది మొత్తంలో మాత్రమే ఉపయోగించాలి. □



# ఈ ప్లేయర్ల స్టయిలే వేరు



## • ఒకే ఫ్రాంచైజీకి కమిట్మెంట్ • వేలంలో ఎక్కువ ధర పెట్టినా ఇతరులకు నో • ఐపిఎల్ హిస్టరీలో ఈ ఆటగాళ్లు రికార్డు

**న్యూఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపిఎల్) ప్రపంచంలోని అత్యంత విజయవంతమైన టి20 లీగ్‌లో ఒకటిగా పరిగణిస్తున్నారు. అంతే కాకుండా వరల్డ్‌లోనే అత్యంత ఖరీదైన లీగ్ హోదానుకూడా కలిగి ఉంది. ప్రతీ దేశంలోని యువ, వెటరన్ ఆటగాళ్లు ఇందులో ఆడేందుకు ఆసక్తి చూపుతారు. అయితే వీరిలో ఎంపిక చేసిన కొంత మంది ఆటగాళ్లకు మాత్రమే అవకాశం వస్తుంది. ఇప్పటి వరకూ ఐపిఎల్ 17 సీజన్లలో వివిధ ఫ్రాంచైజీలకు ప్రాతినిధ్యం వహించిన చాలా మంది ఆటగాళ్లు ఉన్నారు. అయితే కొంత మంది భారత్ ఆటగాళ్లు మాత్రం ఎప్పుడూ ఒకే జట్టు కోసం ఆడుతుండటం ఐపిఎల్ చరిత్రలోనే ఒక రికార్డు. మెగా వేలంలో ఇతర ఫ్రాంచైజీలు ఎక్కువ ధర పెట్టినా తన జట్టును విడిచిపెట్టే ఆలోచన చేయలేదు. వాటికి వెళ్లకుండా ఒకే జట్టులో కొనసాగుతున్న ఐదుగురు టీమిండియా ప్లేయర్లు ఉన్నారు.

ఐపిఎల్ ప్రారంభం నుండి విరాట్ కోహ్లీ రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు ఫ్రాంఛైజీలో భాగమైపోయాడు. ఐపిఎల్‌లో రాయల్ ఛాలెంజర్స్ ఫ్రాంచైజీ తప్ప మరే ఇతర ఫ్రాంచైజీల తరపున ఆడకుండా ఒకే టీమ్‌లో కొనసాగుతున్నాడు. ఐపిఎల్‌లో అత్యధిక పరుగులు చేసిన రికార్డు కూడా కోహ్లీ పేరిట నమోదైంది. అలాగే భారత్ జట్టు ప్రముఖ ఫాస్ట్ బౌలర్ జస్ప్రిత్ బుమ్రా స్టైల్ వేరు. మెగా వేలంలో బుమ్రా వేలంలోకి వస్తే పెద్ద ఎత్తున రేటు పెట్టి సొంతం చేసుకోవాలని పలు ఫ్రాంచైజీలు ఎదురు చూస్తున్నా వారికి అటువంటి అవకాశం ఇవ్వడం లేదు. కానీ ఇతనిని ముంబై ఇండియన్స్ ఫ్రాంచైజీ ఇప్పటికీ అట్టిపెట్టుకుంది. ఆ జట్టును తప్ప వేరే వాటికి వెళ్లే ఆలోచనే చేయకుండా కొనసాగుతున్నాడు. ఈ రైట్ ఆర్మ్ ఫాస్ట్ బౌలర్ తన ఐపిఎల్ కెరీర్‌ను 2013లో ముంబై ఇండియన్స్ కోసం ఆడటం ప్రారంభించాడు. ఇదే ఒరవడిలో ఇప్పటికీ కొనసాగుతూ జట్టులో భాగమయ్యాడు.

ఇక గాడ్ ఆఫ్ క్రికెట్‌గా గుర్తింపు పొందిన సచిన్ టెండూల్కర్ తన ఐపిఎల్ కెరీర్‌లో ముంబై ఇండియన్స్ తరపున మాత్రమే ఆడాడు. అతని ఐపిఎల్ కెరీర్ 6 సంవత్సరాలు కొనసాగింది. టెండూల్కర్ 78 మ్యాచ్‌లు ఆడి 34.84 సగటుతో 2334 పరుగులు చేశారు. అలాగే భారత్ జట్టు వికెట్ కీపర్ కం బ్యాట్స్‌మెన్ రిషబ్ పంత్ కూడా చాలా కాలంగా ఢిల్లీ క్యాపిటల్స్ ఫ్రాంచైజీలో భాగంగా ఉన్నాడు. ప్రస్తుతం అతను ఆ జట్టు కెప్టెన్‌గా కూడా ఉన్నాడు. ఢిల్లీ క్యాపిటల్ ఫ్రాంచైజీ 2016లో రిషబ్ పంత్ పంత్‌ను తమ జట్టులో చేర్చుకుంది. ఇప్పటి వరకూ ఈ ఫ్రాంచైజీని విడిచి పెట్టి వెళ్ల లేదు.. ఇప్పటి వరకూ 111 మ్యాచ్‌లు ఆడిన పంత్ 3284 పరుగులు చేశాడు. మరో యువ బ్యాట్స్‌మెన్ పృధ్వీ షా సారధ్యంలో 2018లో అండర్-19 ప్రపంచ కప్‌ను భారత్‌కు అందించాడు. ఆ సంవత్సరం జరిగిన ఐపిఎల్ వేలంలో ఢిల్లీ క్యాపిటల్స్ దక్కించుకుంది. అతను ఇప్పటికీ ఢిల్లీ క్యాపిటల్స్‌లో భాగమై కీలంగా మారాడు. అతని కెరీర్‌లో 79 మ్యాచ్‌లు ఆడి 23.95 సగటుతో 1892 పరుగులు చేశాడు.



## న్యూజిలాండ్-అఫ్ఘాన్ టెస్ట్ రద్దు

### రెండు టెస్టుల సిరీస్ కోసం శ్రీలంకకు పయనం

**న్యూఢిల్లీ:** భారత్‌లోని నోయిడా వేదికగా ఆఫ్ఘనిస్థాన్, న్యూజిలాండ్ మధ్య జరగాల్సిన ఏకైక టెస్టు మ్యాచ్ రద్దయింది. ఈ నెల 9న ప్రారంభమై 13వ తేదీ వరకూ మ్యాచ్‌లు జరగాల్సి ఉండగా, వర్షం, నోయిడా స్పోర్ట్స్ కాంప్లెక్స్ మైదానంలో కనీస సౌకర్యాలు లేకపోవడంతో ఐదవ రోజు శుక్రవారం ఆట కూడా రద్దుయింది. దీంతో 5 రోజుల పాటు జరగాల్సిన ఈ చారిత్రాత్మక టెస్టు మ్యాచ్ కనీసం టాస్ కూడా పడకుండానే తుడిచిపెట్టుకుపోయింది. ఈ నేపథ్యంలో న్యూజిలాండ్ క్రికెట్ బోర్డు స్పందిస్తూ నోయిడాలో భారీ వర్షాలు కురుస్తుండడంతో ఆఫ్గనిస్థాన్‌తో జరగాల్సిన ఏకైక టెస్టు మ్యాచ్ రద్దు చేయబడిందని ప్రకటించింది. ఐదవ రోజు ప్రారంభంలోనే అంపైర్లు ఈ నిర్ణయాన్ని తీసుకున్నారని తెలిపింది. ఈ నెల 18న ప్రారంభమయ్యే రెండు టెస్టుల సిరీస్ కోసం బ్లాక్ క్యాప్స్ శ్రీలంకకు పయనం కానున్నారని న్యూజిలాండ్ క్రికెట్ బోర్డు వెల్లడించింది. మరోపక్క నోయిడా మైదానంలోని సౌకర్యాలపై ఇప్పటికే ఆఫ్గనిస్థాన్ క్రికెట్ బోర్డు, ప్లేయర్లు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.

ఇక నోయిడాకు ఎన్నడూ వచ్చేది లేదని స్పష్టం చేసింది. కాగా ఈ సిరీస్ వాస్తవానికి ఈ నెల 9న ప్రారంభం కావాల్సి ఉంది. కానీ కుండపోత వర్షం వల్ల మైదానం ఔట్ ఫీల్డ్ చిత్తడిగా మారింది. అయితే తొలి రెండు రోజులు పగలు సమయంలో పెద్దగా వర్షం కురవనప్పటికీ మైదానాన్ని గ్రౌండ్ స్టాఫ్ సిద్ధం చేయలేకపోయారు. గ్రేటర్ నోయిడా స్పోర్ట్స్ కాంప్లెక్స్ గ్రౌండ్‌లో సరైన మౌలిక సదుపాయాలు లేకపోవడమే అందుకు కారణం. గ్రౌండ్‌లో కురిసిన నీరు బయటకు వెళ్లేందుకు అసలు డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో పాటు, మైదానాన్ని సన్నద్ధం చేసే పరికరాలు అందుబాటులో లేవు. ఆ తర్వాత మరింత వర్షాలు కురియడంతో గ్రౌండ్ మొత్తం చిన్న పాటి చెరువులా తయారైంది. ఆఖరి మూడు రోజులు కనీసం ఆటగాళ్లు ఎవరూ హోటల్ నుండి స్టేడియంకు కూడా రాలేదు. అంటే నోయిడా మైదానంలో పరిస్థితి ఏ విధంగా ఉందో అర్థమవుతోంది. చివరకు 5 రోజులూ జరగాల్సిన ఐదు మ్యాచ్‌లు ఒక్క బాల్ కూడా పడకుండానే ముగిసిపోయాయి. ఈ టెస్ట్ క్రికెట్‌లో తమ ఉనికి చాటుకుందామని భావించిన రెండు జట్లకు నిరాశే ఎదురైంది. దీంతో న్యూజిలాండ్, ఆఫ్గనిస్థాన్ జట్లు నోయిడా మైదానంలో సౌకర్యాలు లేకపోవడం పట్ల అభ్యంతరాలు వ్యక్తం చేశాయి.

## కరేబియన్ లీగ్‌లో లూసియా కింగ్స్ హ్యాట్రిక్

### సెయింట్ కిట్స్‌పై 5 వికెట్ల తేడాతో గెలుపు



**న్యూఢిల్లీ:** కరేబియన్ ప్రీమియర్ లీగ్-2024లో సెయింట్‌లూసియా కింగ్స్ హ్యాట్రిక్ దిశగా ముందుకు సాగుతోంది. ఇందులో భాగంగా లూసియా కింగ్ తమ మూడో విజయాన్ని నమోదు చేసింది. గ్రాస్ ఐలెట్ వేదికగా శుక్రవారం జరిగిన సెయింట్ కిట్స్ అండ్ నెవిస్ పేట్రియాట్స్ జరిగిన మ్యాచ్‌లో 5 వికెట్ల తేడాతో గెలుపొందింది. తొలుత బ్యాటింగ్ చేసిన సెయింట్ కిట్స్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 173 పరుగులు చేసింది. సెయింట్ కిట్స్ బ్యాటర్లలో ఆండ్రీ ఫ్లెచర్ 62 పరుగులు, రూసోలు హాఫ్ సెంచరీలతో మెరిశారు. సెయింట్ లూసియా బౌలర్లలో అల్జారీ జోషఫ్ 2 వికెట్లు పడగొట్టగా, ఛేజ్, వీస్, సద్రక్ తలా ఒక వికెట్ సాధించారు. అనంతరం 174 పరుగుల లక్ష్యాన్ని సెయింట్ లూసియా కింగ్స్ 16.3 ఓవర్లలో కేవలం 5 వికెట్లు మాత్రమే కోల్పోయి ఊదిపడేసింది. లక్ష్య ఛేదనలో ఓపెనర్లు ఫాప్ డుప్లెసిస్, జాన్సెన్ చార్లెస్ విధ్వంసం సృష్టించారు. ప్రత్యర్థి బౌలర్లను ఉతికి ఆరేశారు. చార్లెస్ 42 బంతుల్లో 4 ఫోర్లు, 7 సిక్స్‌లతో 74 పరుగులు చేయగా, డుప్లెసిస్ 31 బంతుల్లో 5 ఫోర్లు, 5 సిక్స్‌లతో 62 పరుగులు చేసి ఔటయ్యారు. ప్రత్యర్థి జట్టు బౌలర్లలో హసరంగా, క్లార్క్‌సన్ తలా 2 వికెట్లు సాధించారు.



## హాంకాంగ్ ఓపెన్‌లో.. భారత్ మహిళా షట్లర్లకు షాక్

**న్యూఢిల్లీ:** హాంకాంగ్ ఓపెన్‌లో భారత్ మహిళా షట్లర్లకు ఊహించని షాక్ తగిలింది. త్రిసా జాలీ, గాయత్రీ గోపీచంద్ ద్వయం ప్రీ క్వార్టర్ ఫైనల్లోనే వెనుదిరిగింది. ఈ మ్యాచ్‌లో రెండో సీడ్ చైనా జంట చేతిలో త్రీసా, గాయత్రీజోడీ ఓటమి పాలైంది. లీ షెంగ్, టాన్‌నింగ్‌ల ధాటికి తొలి సెట్ కోల్పోయిన భారత్ అమ్మాయిలు రెండో సెట్‌లో పుంజుకున్నారు. ప్రత్యర్థికి గట్టి పోటీ ఇచ్చారు. కానీ చివరకు 11-21, 20-22తో భారత్ జోడీ పరాజయంపాలైంది. కాగా ఇప్పటికే పురుషుల సింగిల్స్‌లో భారత్ యువకెరటం చిరాగ్ సేన్ క్వాలిఫయింగ్ రౌండ్‌లోనే ఇంటిదారి పట్టాడు. ఇక మహిళల విభాగంలో పాండా సిస్టర్స్ రుతుపర్ణ, శ్వేతపర్ణ జోడీ చైనీస్ తైపీ ద్వయం చేతిలో కంగు తింది.

# హైదరాబాద్ క్రికెట్ జట్టుకు 25 లక్షల నజరానా

### -హెచ్‌సిఏ ప్రెసిడెంట్ జగన్మోహన్‌రావు



విజేత జట్టుతో హెచ్‌సిఏ కార్యవర్గం

**హైదరాబాద్, సెప్టెంబరు 13,ప్రభాతవార్త:** హైదరాబాద్ క్రికెట్ జట్టుకు హెచ్‌సిఏ అధ్యక్షులు అర్శినపల్లి జగన్మోహన్ భారీ నగదు బహుమతిని ప్రకటించారు. ఇటీవల తమిళనాడులో జరిగిన ఆల్‌ఇండియా బుచ్చిబాబు ఇన్విటేషన్ టోర్నమెంట్‌లో హైదరాబాద్ ఛాంపియన్‌గా అవతరించింది. గత రంజీ సీజన్‌లో ప్లేట్ డివిజన్‌లో అజేయ విజేతగా నిలిచిన హైదరాబాద్ ...బుచ్చిబాబు టోర్నమెంట్‌లోనూ మేటి జట్లను చిత్తు చేసింది. గత సీజన్ నుంచి ఇప్పటి వరకు అజేయ రికార్డును కొనసాగించింది. దీంతో సీనియర్ మెన్స్ జట్టుకు రూ. 25లక్షల బహుమతి అందజేస్తున్నట్లు హెచ్‌సిఏ అధ్యక్షులు జగన్మోహన్‌రావు ప్రకటించారు. ఈమేరకు శుక్రవారం ఉప్పల్ స్టేడియంలో జరిగిన కార్యక్రమంలో హైదరాబాద్ ప్లేయర్లను ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా జగన్మోహన్‌రావు మాట్లాడుతూ సుదీర్ఘ విరామం తర్వాత హైదరాబాద్ విజేతగా నిలవడం సంతోషంగా ఉందన్నారు. మాజీ క్రికెటర్ వెంకటేష్ ప్రసాద్ మాట్లాడుతూ హైదరాబాద్ ఈ సీజన్‌లో గెలవడం అలవాటుగా మార్చుకుంది. సొంతగడ్డకు అవల సాధించిన విజయం ఎప్పుడు ప్రత్యేకమే. బుచ్చిబాబు ట్రోఫీసైతం ఈకోవలోకే వస్తుంది. రానున్న రంజీ సీజన్‌కు హైదరాబాద్ సిద్ధం కావాలని అన్నారు. ఈకార్యక్రమంలో కార్యదర్శి దేవరాజ్, ఉపాధ్యక్షులు దల్జీత్‌సింగ్, జాయింట్ సెక్రటరీ బసవరాజు, ట్రెజరర్ సీజే శ్రీనివాస్, హెచ్‌సిఏ సీనియర్ సభ్యులు ఆగమ్‌రావు,సిఈవో సునీల్ తదతరులు పాల్గొన్నారు.

## వడ్డీరేట్ల కోతపై ఆర్‌బిఐ గవర్నర్ సమాధానం..

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 13:** ద్రవ్యోల్బణం తగ్గుముఖం పడుతుండడంతో యూరోపియన్ సెంట్రల్ బ్యాంకు కీలక వడ్డీరేట్లను 25 బేసిస్ పాయింట్లు తగ్గించింది. అమెరికా ఫెడరల్ రిజర్వ్ కూడా వడ్డీరేట్ల కోత ప్రారంభిస్తుందనే అంచనాలు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా కూడా వడ్డీరేట్లలో మార్పులు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా కూడా వడ్డీరేట్లలో మార్పులు చేయొచ్చని మార్కెట్ వర్గాలు భావిస్తున్నాయి. ఈ విషయంపై ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంత దాస్ మాట్లాడారు. సింగపూర్‌లో నిర్వహించిన ఫ్యూచర్ ఆఫ్ ఫైనాన్స్ ఫోరం 2024లో పాల్గొన్న ఆయన రేట్ల కోతతో పాటు వివిధ అంశాల గురించి ప్రస్తావించారు. ద్రవ్యోల్బణం 2-6 శాతం మధ్య ఉంచాలన్న లక్ష్యాన్ని చేరుకోగలిగామని ఈ సందర్భంగా శక్తికాంత దాస్ పేర్కొన్నారు. అయితే తమ లక్ష్యం 4శాతమని చెప్పారు. పరపతి విధాన సమీక్ష నిర్ణయాల్లోనూ దీనిపై చర్చించామని తెలిపారు. ద్రవ్యోల్బణం తగ్గుముఖం పట్టినంతమాత్రాన, వడ్డీరేట్ల కోత వైపు తొందరపడి నిర్ణయం తీసుకోబోమని చెప్పారు. ఇతర కేంద్ర బ్యాంకు విధానకర్తలూ అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. అలాగే దేశీయ వృద్ధిలో ప్రైవేటు వినియోగం, పెట్టుబడులది కీలకపాత్ర అని శక్తికాంత దాస్ పేర్కొన్నారు. కొవిడ్ మహమ్మారి తర్వాత భారత ఆర్థిక వ్యవస్థ తీవ్ర సంక్షోభం నుంచి బయట పడి వేగంగా పుంజుకుందన్నారు.



2021-24 మధ్య సగటున 8శాతం కంటే ఎక్కువ వాస్తవ జిడిపి వృద్ధిని నమోదు చేసిందన్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో 7.2 జిడిపి వృద్ధి నమోదు కావొచ్చని అంచనా వేస్తున్నామన్నారు. అతిపెద్ద వాణిజ్య రియల్ ఎస్టేట్ సంస్థలకు రుణాలు అందిస్తున్న బ్యాంకులకు షార్ట్‌సెల్లర్ సంస్థల నుంచి ముప్పు పొంచి ఉందని, ఆయా సంస్థలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రపంచ రుణాలు పెరగడంపై శక్తికాంత దాస్ ఆందోళన వ్యక్తం చేశారు. అసాధారణ రీతిలో పెరిగిపోతున్న ఈ రుణాలు అభివృద్ధి చెందిన, అతి తక్కువ, మధ్యాదాయ ఆర్థిక వ్యవస్థలకు ముప్పు పొంచి ఉందని పేర్కొన్నారు.


## స్వల్ప నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, సెప్టెంబర్ 13:** అంతర్జాతీయ మార్కెట్లోని మిశ్రమ సంకేతాల మధ్య శుక్రవారం ఫ్లాట్‌గా ప్రారంభమైన సూచీలు రోజంతా దాదాపు అదే బాటలోనే పయనించాయి. చివరకు స్వల్ప నష్టాలతో ముగిసాయి. గరిష్టాల వద్ద లాభాల స్వీకరణ ఇందుకు కారణం. అయితే ప్రభుత్వ రంగ బ్యాంకులు మాత్రం రాణించాయి. సెన్సెక్స్ ఉదయం 83,091.55 పాయింట్ల వద్ద ఫ్లాట్‌గా ప్రారంభమైంది. ఇంట్రాడేలో 82,653.22 పాయింట్ల వద్ద కనిష్టానికి చేరింది. చివరకు 71.77 పాయింట్ల నష్టంతో 82,890 పాయింట్ల వద్ద ముగిసింది. నిఫ్టీ 32.40 పాయింట్లు నష్టపోయి 25,356 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.90 డాలర్లుగా ఉంది. అదానీ పోర్ట్స్, ఐటిసి, భారతీఎయిర్ టెల్, ఎన్‌టిపిసి, మారుతి సుజుకి, ఏసియన్ పెయింట్స్, సన్‌ఫార్మా, పవర్ గ్రిడ్ కార్పొరేషన్, హిందుస్థాన్‌యూనిలీవర్, ఎల్‌అండ్‌టి, ఇన్ఫోసిస్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. బజాజ్ ఫిన్‌సర్వ్, బజాజ్ ఫైనాన్స్, ఇండస్ ఇండ్ బ్యాంకు, టాటా స్టీల్, యాక్సిస్ బ్యాంకు, టెక్ మహీంద్రా, టాటా మోటార్స్, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 72.62 డాలర్ల వద్ద ట్రేడయింది. బంగారం ఔన్సు 2,595.90 డాలర్ల వద్ద కొనసాగుతోంది.




## 'అవన్నీ తప్పుడు ఆరోపణలు': సెబీ చీఫ్

**ముంబై, సెప్టెంబరు 13:** తనపై వచ్చిన ఆరోపణలపై సెబి చీఫ్‌మాధవీ పురీ బచ్ తొలిసారి స్పందించారు. సెబి చీఫ్‌గా ఉంటూ పరస్పర విరుద్ధ ప్రయోజనాలు పొందారంటూ తనపై వచ్చిన ఆరోపణలను తిప్పికొట్టారు. ఆ ఆరోపణలు తప్పని, దురుద్దేశాలతో కూడినవని పేర్కొన్నారు. సెబి నిబంధనలు, మార్గదర్శకాలకు కట్టుబడి ఉన్నానంటూ పేర్కొన్నారు. ఈ మేరకు వ్యక్తిగతంగా శుక్రవారం ఓ ప్రకటన జారీ చేశారు. అదానీ గ్రూప్‌తో పాటు మరికొన్ని కార్పొరేట్ సంస్థల వ్యవహారంలో సెబి చీఫ్‌పై ఇటీవల ఆరోపణలు వచ్చిన విషయం విదితమే. అదానీ గ్రూప్ కంపెనీలపై కావాలనే ఆమె నెమ్మదిగా దర్యాప్తు చేస్తున్నారని, ఇందుకు కారణం బచ్ గతంలో ఆ గ్రూప్‌లో పెట్టిన పెట్టుబడులు, ఒప్పందాలే కారణమని హిండెన్‌బర్గ్ ఆరోపించిన విషయం విదితమే. ఆ పై కాంగ్రెస్ కూడా ఆమెపై విర్భలు ఎక్కుపెట్టింది. ఐసిఐసిఐ బ్యాంకు నుంచి వేతనం అందుకుంటున్నారని, అలాగే మాధవి దర్యాప్తు చేస్తున్న కంపెనీల నుంచి ఆమె భర్త ధావల్ బచ్‌కు చెందిన కన్సల్టెన్సీ సంస్థ ఆదాయాలను ఆర్జిస్తోందన్నది ఆరోపణలు చేసింది. ఈ ఆరోపణలపై ఇంకా బచ్ స్పందించలేదంటూ హిండెన్‌బర్గ్ ఆరోపించిన వేళ ఆమె ప్రకటన విడుదల చేయడం విశేషం.




## హిండెన్ బర్గ్ ఆరోపణలను ఖండించిన అదానీ గ్రూప్

**వాణిజ్యం**

**ముంబై, సెప్టెంబర్ 13:** అదానీ గ్రూప్‌పై అమెరికా షార్ట్‌సెల్లర్ హిండెన్ బర్గ్ మరోసారి తీవ్ర ఆరోపణలు చేసింది. అదానీ గ్రూప్‌తో సంబంధం ఉన్న 310 మిలియన్ డాలర్ల స్విస్ ఖాతాలను అక్కడి ప్రభుత్వం ఫ్రీజ్ చేసిందని ఆరోపించింది. కుట్రపూరితంగానే ఇలాంటి ప్రచారాలు చేస్తున్నారని తెలిపింది. ఆ నిరాధార ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నాం. తిరస్కరిస్తున్నాం. అదానీ గ్రూప్ ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా ఎలాంటి స్విస్ కోర్టు విచారణను ఎదుర్కోవడం లేదు. మా కంపెనీ ఖాతాలపై ఏ అధికారులు కూడా న్యాయపరమైన చర్యలు తీసుకోవట్లేదు. గోథమ్ సిటీ స్టోరీలో పేర్కొన్న ఉత్తర్వుల్లోనూ మా గ్రూప్ కంపెనీల గురించి స్విస్ కోర్టు ప్రస్తావించలేదు. అంతేకాకుండా అకౌంట్లకు సంబంధించిన వివరణ ఇవ్వాలంటూ మాకు ఎలాంటి నోటీసులు రాలేదు. మా విదేశీ ఖాతాలు పారదర్శకంగా చట్టాలకు అనుగుణంగా మేం వాటిని నిర్వహిస్తున్నాం అని అదానీ గ్రూప్ స్పష్టం చేసింది. హిండెన్‌బర్గ్ చేసిన ఆరోపణలు అసంబద్ధం, అహేతుకమైనవి అని అదానీ గ్రూపన తమ ప్రకటనలో పేర్కొంది. తమ కంపెనీ ప్రతిష్ట మార్కెట్ విలువపై కోలుకోలేని నష్టాన్ని కలిగించేందుకే కావాలని కుట్రపూరితంగా ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారని మండిపడింది. అదానీగ్రూప్‌తో సంబంధముందని చెబుతున్నకంపెనీలపై చేపట్టిన మనీలాండరింగ్ దర్యాప్తులో భాగంగా ఆరు స్విస్ ఖాతాల్లోని 310 మిలియన్ డాలర్లకుపైగా నిధులను ఫ్రీజ్ చేసినట్లు స్విస్ సంస్థ గోథమ్ సిటీ ఓ కథనాన్ని ప్రచురించింది. ఆ స్టోరీ లింక్‌ని హిండెన్‌బర్గ్ ఎక్స్‌లో పోస్ట్ చేసింది. ఫెడరల్ క్రిమినల్ కోర్ట్ (ఎఫ్‌సిసి) నుంచి వచ్చిన ఉత్తర్వు ప్రకారం అదానీ గ్రూప్‌పై వచ్చిన ఆరోపణలపై జెనీవా పబ్లిక్ ప్రాసిక్యూటర్ కార్యాలయం దర్యాప్తు చేస్తోందని తెలిపింది. బ్రిటిష్ వర్జిన్ ఐలాండ్స్, మారిషస్, బెర్ముడా వంటి పన్ను తక్కువగా ఉండే దేశాల్లోని ఆఫ్‌షోర్ ఫండ్‌లలో పలు ఆర్థిక అవకతవకలు జరిగాయని వెల్లడించింది. ఈ సంస్థలే 2021లో అదానీ షేర్లలో పెట్టుబడులు పెట్టాయని దర్యాప్తులో తేలిందని హిండెన్‌బర్గ్ రాసుకొచ్చింది. ఆయా దేశాల్లోని ఫండ్‌లలో అదానీ గ్రూప్ ప్రతినిధి ఒకరు ఎలా పెట్టుబడులు పెట్టారన్నదీ, ఇటీవల విడుదలైన స్విస్ క్రిమినల్ కోర్టు రికార్డుల్లో ఉందని ఆరోపించింది. దీంతో హిండెన్‌బర్గ్ ఆరోపణలపై అదానీ గ్రూప్ విరుచుకుపడింది.




## టిసిఎస్ ఉద్యోగులకు ఐటి శాఖ పన్ను నోటీసులు

**ముంబై, సెప్టెంబర్ 13:** ప్రముఖ ఐటి సేవల సంస్థ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్‌లో పనిచేస్తున్న ఉద్యోగులకు ఆదాయపు పన్ను శాఖ పన్ను డిమాండ్ నోటీసులు పంపింది. సుమారు 30 నుంచి 40వేల మందికి ఈ నోటీసులు అందినట్లుతెలిసింది. మూలం వద్ద పన్ను కోత విషయంలో వ్యత్యాసాలు ఉండడమే దీనికి కారణమని భావిస్తున్నారు. రూ.50వేల నుంచి రూ.లక్ష వరకు పన్ను చెల్లించాలని ఆదాయపు పన్నుశాఖ ఆయా నోటీసుల్లో పేర్కొన్నట్లు ఓ కథనంలోపేర్కొంది. సాఫ్ట్‌వేర్‌లో పొరపాటు వల్ల టిడిఎస్‌కు సంబందించి వివరాలు ఆదాయపు పన్నుశాఖ పోర్టల్‌లో సరిగా అప్‌డేట్ కాకపోవడమే ఈ పరిస్థితికి కారణమని తెలుస్తోంది. 2023-24 ఆర్థిక సంవత్సరానికి పన్ను చెల్లింపుదారులు చెల్లించిన టిడిఎస్‌కు ఎలాంటి రికార్డులూ లేకపోవడంతో ఐటి చట్టం సెక్షన్ 143కి లోబడి సెప్టెంబరు 9న ఐటి శాఖ ఈ నోటీసులు జారీచేసింది. దీంతో ఉద్యోగులకు రావాల్సిన రిఫండ్లు కూడా నిలిపివేసినట్లు తెలిసింది. ఐటి శాఖ నోటీసులపై స్పందించిన టిసిఎస్, అంతర్గతంగా ఉద్యోగులకు సమాచారం చేరవేసింది. ఈ నోటీసులకు స్పందించి ఎలాంటి చెల్లింపులూ చేయొద్దని సూచించింది. సంస్థ నుంచి తదుపరి సూచనలు వచ్చేంతవరకు ముందుకెళ్లొద్దని పేర్కొంది. ఆదాయపు పన్ను శాఖ అధికారులతో చర్చిస్తున్నామని, త్వరలోనే సమస్యకు పరిష్కారం లభిస్తుందని అంతర్గతంగా సమాచారం చేరవేసినట్లు తెలిసింది.




## దేశీయంగా మళ్లీ ఫోర్డ్ వాహన తయారీ

**వాషింగ్టన్, సెప్టెంబర్ 13:** అమెరికాకు చెందిన ఆటోమొబైల్ కంపెనీ ఫోర్డ్ దేశీయ మార్కెట్లోకి మరోసారి ఎంట్రీ ఇవ్వనుంది. తమిళనాడులోని చెన్నై ప్లాంట్‌లో వాహన తయారీ చేపట్టనుంది. ఇక్కడ తయారైన వాహనాలను విదేశాలకు ఎగుమతి చేయాలని నిర్ణయించింది. చెన్నైలో తయారీ చేపట్టనున్న విషయాన్ని తమిళనాడు ప్రభుత్వానికి తాజాగా తెలియచేసింది. ఫోర్డ్ సంస్థ 2021లోనే దేశీయంగా తయారీ నిలిపివేసింది. కంపెనీ పునర్‌వ్యవస్థీకరణ ప్రణాళికలో భాగంగా దిగుమతి చేసుకున్న వాహనాలు మాత్రమే విక్రయించాలని నిర్ణయించింది. గుజరాత్‌లోనిసనంద్ ప్లాంట్‌ను టాటా మోటార్స్‌కు విక్రయించేసింది. చెన్నైలోని ప్లాంట్‌ను కూడా విక్రయించాలని నిర్ణయించినప్పటికీ, ఆ ప్రయత్నాలు ఫలించలేదు. ఈ నేపథ్యంలో ఇటీవల తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ అమెరికాలో పర్యటించారు. ఈ పర్యటనలో స్టాలిన్‌తో ఫోర్డ్ యాజమాన్యం చర్చలు జరిపింది. ఈక్రమంలోనే తాజా ప్రకటన వెలువడింది. కంపెనీ ఫోర్డ్ ప్లస్ గ్రోత్ ప్లాన్‌లో భాగంగా చెన్నైలోని తయారీ కేంద్రాన్ని వినియోగించుకోవాలని కంపెనీ భావిస్తోంది. అయితే ఏ తరహా వాహనా తయారీ చేపట్టనున్నారనేది త్వరలో వెల్లడి కానుంది. ప్రస్తుతం గ్లోబల్ బిజినెస్ ఆపరేషన్స్‌లో భాగంగా తమిళనాడులో 12వేల మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు. ఫోర్డ్ తాజా నిర్ణయంతో రాబోయే మూడేళ్లలో 2,500 నుంచి 3వేల మేర పెరిగే అవకాశం ఉంది.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.